12-7Pg1exHMNWJQEf.qxd:12-7Pg1exHMNWJQEf.qxd 01/01/01 7:30 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 163 పేజీలు: 12 వెల: 6.50

నీట్‌పై 'సుప్రీం' విచారణ 18కి వాయిదా

ప్రతి లక్షమందిలో 12 మంది ఆత్మహత్యలు

9లో

## పోలవరంతో ఉత్తరాంధ్ర సస్యశ్యామలమే

### ఈ ప్రాజెక్టు నా జీవిత లక్ష్యం

### దార్లపూడి సమీపంలో నిలిచిపోయిన పోలవరం కాలువ పనులు పరిశీలించిన సిఎం చంద్రబాబు

### రెడ్ కార్పెట్లు పరవొద్దని అధికారులకు సూచన



గురువారం దార్లపూడి సమీపంలో పోలవరం కాలువ పనులు పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో హోంమంత్రి వంగలపూడి అనిత, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు

**నక్కపల్లి/యస్ రాయవరం, జులై 11, ప్రభాతవార్త:** రాజులు ఇక్కడకు రాలేదని ప్రజలు ఆశీర్వదించిన ప్రజా పాలకులం వచ్చామని మాకు రెడ్ కార్పెట్లు గ్రీన్ కార్పెట్లు అవసరం లేదని భవిష్యత్తులో పర్యటన సందర్భంలో ఇటువంటి రెడ్ కార్పెట్లు గ్రీన్ కార్పెట్లు ఉంటే చర్యలు తప్పవని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఎస్ రాయవరం మండలం దార్లపూడి సమీపంలో ఉన్న నిలిచిపోయిన పోలవరం కాలువ పనులను పరిశీలించేందుకు ఇక్కడకు గురువారం ఉదయం 12గంలకు చేరుకున్నారు. ముందుగా పోలవరం కెనాల్ పనులకు సంబందించిన ఫోటో ఎగ్జిబిషన్లో ఆయన రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామా నాయుడు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్‌లతో కలిసి క్షుణంగా పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు పనులు ఆగిపోయిన విషయాన్ని పనులు ప్రారంభిస్తే ఎంత వేగంగా పూర్తి అవుతాయి అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం కెనాల్ పైకిఎక్కి పూర్తిస్థాయిలో వీక్షించారు. అనంతరం టాప్‌లేని వేదికపై నుంచి సిఎం చంద్రబాబు మాట్లాడుతూ >>2



గురువారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్షిస్తున్న డి.సిఎం పవన్ కల్యాణ్

## రాష్ట్రంలో 7213 కి.మీ రోడ్ల నిర్మాణం

### రూ.4976 కోట్లు కేటాయింపు

### చురుకుగా గ్రామీణ రోడ్ల అనుసంధానం: డి.సిఎం పవన్

**విజయవాడ, జులై 11,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తేనే ప్రగతి సాధ్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ప్రవన్ కల్యాణ్ తెలిపారు. రూ.4976 కోట్లు నిధులతో 7213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలకు చురుగ్గా కార్యరూపం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఇంజీనీరింగ్ విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో రహదారుల >>2



గురువారం విశాఖ స్టీల్‌ప్లాంటును సందర్శిస్తున్న కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డి కుమార స్వామి

## విశాఖ ఉక్కుకు భయంలేదు..

### ముందుముందు మరింతగా అభివృద్ధి

### మూడు నెలల్లో తీపి కబురు

### కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి

**గాజువాక, జులై 11, ప్రభాతవార్త:** స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఏపీలో తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అంగీకరించిందంటూ జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో గురువారం కేం ద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు. గత ఎన్డీయే ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తెరతీసిన నేపథ్యంలో తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ప్రస్తుతం కేంద్రం మల్లగుల్లాలు పడుతున్న తరుణంలో వాస్తవ పరిస్థి >>2

## రేషన్ 'స్కాం'లో ఐపిఎస్‌లు!

### ఐదుగురి పాత్ర ఉందన్న మంత్రి నాదెండ్ల

### బియ్యం అక్రమ తరలింపులో బయటికొస్తున్న వాస్తవాలు

### రాయితీ బియ్యం, కందిపప్పు పంపిణీ కేంద్ర ప్రారంభించిన మంత్రి

**విజయవాడ, జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** రేషన్ బియ్యం అక్రమ తరలింపు వ్యవహారంలో తవ్వేకొద్ది అనేక నిజాలు బయటపడుతున్నాయని ఎపి పౌరసరఫరాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ స్కామ్‌లో ఐదుగురు ఐపిఎస్‌ల పాత్ర ఉందన్నారు. విజయవాడ ఎపిఐఐసి కాలనీ(గురునానక్‌నగర్)లోని రైతు బజారులో ప్రజలకు రాయితీపై నాణ్యమైనబియ్యం, కందిపప్పు పంపిణీ కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ధరలు స్థిరీకరణపై రిటైల్ వర్తకులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మీడియాతోమాట్లాడుతూ సంచలన విషయాలను వెలుగులోకి తీసుకుని వచ్చారు. కాకినాడలో 43,249 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేసామన్నారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదోవ పట్టించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ఇవాల్సిన రూ.600కోట్లు త్వరలో చెల్లిస్తామన్నారు. నిత్యావసర సరుకులను రాయితీపై అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలకు రైతు బజారులన్నింటిలోను బియ్యం, కందిపప్పు పంపిణీ ప్రారంభించిందన్నారు. సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో సామాన్యులకు నిత్యావసర సరకులను రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా ప్రజలు కష్టాలు తీర్చేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. హోల్‌సెల్ దుకాణదారులు, రిటైల్ వర్తకులు సైతం రూ.160కే నాణ్యమైన కిలో కందిపప్పు, తక్కువ ధరకే బియ్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కిలో బియ్యం స్టిమ్డ్ బిపిటీ రూ.49కి, అదే బిపిటీ రా రైస్ అయితే కిలో రూ.48కి అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో పంచదార సహా పలు చిరుధాన్యాలను రైతు బజార్ల ద్వారా రాయితీపై పంపిణీ చేస్తామని తెలిపారు. ఒక్కొక్కరికి కిలో కందిపప్పు, 5 కిలోల బియ్యం చొప్పున అందిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. రైతులనుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లించాల్సిన బకాయిలను ఇచ్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుందని ఎపి పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు. గత అయిదేళ్ల పాలనలో రైతులు ఎంతో ఆవేదనకు గురయ్యారన్నారు. ఆర్థిక ఇబ్బందులను చవి చూసారన్నారు. గురువారం మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల దగ్గర కొనుగోలు చేసిన ఆహర ధాన్యాలకు కుడా బకాయిలు పెట్టేసారన్నారు. రూ.36,300కోట్లు అప్పులు పాలు చేసారన్నారు. రూ.1659కోట్లు రైతులకు బకాయిలు పడ్డారన్నారు. ఈ బకాయిల విషయంలో కంగారు పడవద్దు, రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యానికి బాధ్యత మాదన్నారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు రైతుల >>2



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## ఆర్థిక శాఖపై 18న శ్వేతపత్రం

### రాష్ట్రానికి రూ. 14 లక్షల కోట్ల రుణభారం

**విజయవాడ. జులై11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుత ఫైనాన్షియల్ స్టేటస్‌పై ఈ నెల 18న ఆర్థికశాఖ శ్వేత పత్రం విడుదల చేయనునది. ఇందుకు సంబంధించి సిఎం చంద్రబాబునాయుడు కీలక సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రానికి వస్తున్న రాబడులు కన్నా అధికంగా రుణాలు ఉండటం, దాదాపు అన్ని ప్రభుత్వరంగాలు ఆర్థికలోటు ఉండటాన్ని అధికారులు ఈ సమావేశాల్లో సిఎం చంద్రబాబుకు వివరిస్తున్నారు. నిన్న నిర్వహించిన సమావేశంలో రాష్ట్రం రూ.14లక్షల కోట్లు రుణభారంతో ఉన్నట్లు గుర్తించారు. శ్వేత పత్రం విడుదలకు ఈ రుణాలు ఏయే రంగాల్లో చేసారు. సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో ఆర్థికంగా ఎంత వినియోగించారు. ఎంత దుర్వినియోగం చేసారనే అంశంపై అధికారుల నుంచి సిఎం చంద్రబాబు వివరాలు తీసుకున్నారు. ఇదే సందర్భంలో ఎలా రుణాల సమస్యను పరిష్కరించుకోవాలనే అంశంపై చంద్రబాబు అధికారులను ఆరా తీసారు. అయితే శ్వేత పత్రం విడుదల రూపకల్పనకు లభించిన సమాచారం, ఇతర వివరాల్లో మరింత స్పష్టత కోసం మరో పర్యాయం ఆర్థిక శాఖతో సమీక్షను నిర్వహించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఇదే క్రమంలో ఈ నెల 18న సచివాలయంలో ఆర్థిక శాఖపై శ్వేతపత్రం మధ్యాహ్నం విడుదల చేయాలని నిర్ణయించారు.

## రెండేళ్లలో 'భోగాపురం' రెడీ

### ఎయిర్‌పోర్టుకు సత్వర అనుమతులు: సిఎం చంద్రబాబు

### పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించిన ముఖ్యమంత్రి

**విజయనగరం,జులై 11, ప్రభాతవార్త ప్రతినిధి :** భోగాపురం ఎయిర్‌పోర్టుకు అవసరమైన అనుమతులను, కనెక్టివిటీ పనులను వేగవంతం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పనుల పరిశీలనకువచ్చిన ఆయన గురువారం ఎయిర్‌పోర్టులో జిఎంఆర్ సంస్థ ఏర్పాటుచేసిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించారు. జిఎంఆర్ సంస్థ బిజినెస్ చైర్మన్ జిబిఎస్ రాజు, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఐపి రావు పవర్ పాయింట్ ద్వారా ఎయిర్‌పోర్టుకు సంబంధించిన అంశాలను వివరించారు. ఎయిర్‌పోర్టుకు సంబంధించి 97 శాతం ఎర్త్‌వర్క్, 32 శాతం రన్‌వే పనులు, టాక్సీవే పనులు 16 శాతం వరకు పూర్తయినట్లు పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు కనెక్టివిటీకి సంబంధించి విశాఖ నుంచి భోగాపురం మధ్య 12 క్రిటికల్ జంక్షన్‌లు ఉన్నా యని, వాటిపై ఫ్లైఓవర్‌లు, బ్రిడ్జిలు వేయాల్సిన అవసరం ఉందని , ఇప్పటికే నేషనల్ హైవేస్ అధ్యయనం చేయడం జరిగిందని వివరించారు భోగాపురం నుంచి శ్రీకాకుళం వరకు ఉన్న స్టేట్ హేవేను 2 లైన్‌ల నుంచి 4 లైన్‌లకు మార్చా లని, విశాఖపట్నం బీచ్ నుంచి భోగాపురం వరకు 6 లైన్‌ల రహదారి వేయాలని డెడికేటెడ్ ఎక్స్ ప్రెస్ వేను వేయడం ద్వారా టూరిజం కారిడార్‌ను కూడా అభివృద్ధి చేసినట్లు అవుతుందని చంద్రబాబు నాయుడు >>2

## ఫిన్‌టెక్ హబ్‌గా విశాఖ

### • పేదరికం లేని సమాజం లక్ష్యం • ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపగలిగే సంస్థ సిఐఐ • సంస్థ ప్రతినిధులతో వర్చువల్‌గా సమావేశమైన సిఎం చంద్రబాబు




**విశాఖపట్నం, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విశాఖ పట్నంలో సిఐఐ ప్రతినిధులతో గురువారం వర్చువల్‌గా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వనరులు, అవకాశాల గురించి వివరిస్తూ సిఐఐ ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అందుకు ప్రభుత్వం తరుపున అవసరమైన సాయం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే క్రమంలో పరిశ్రమలకు మెరుగైన రాయితీలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పేదరికం లేని సమాజ స్థాపనకు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. సంస్కరణలు రాజకీయంగా నష్టం చేకూర్చినా ప్రజలకు మంచి చేస్తాయని కొన్ని ఘటనలను కూలంకషంగా సిఐఐ ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా సిఐఐ ప్రతినిధులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏమన్నారంటే..

మిమ్మల్ని ఇలా కలుసుకోవడం సంతోషంగా ఉందని, నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నాను. 1995లో తొలిసారిగా నును ముఖ్యమంత్రి అయినప్పుడు సిఐఐ చిన్న సంస్థగా ఉండేదని, ఇప్పుడు అదే సిఐఐ పెద్దసంస్థ. ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపగలిగేసంస్థ అని కొనియాడారు. అప్పట్లో ప్రతి ఏడాది సిఐఐ కాన్ఫరెన్స్ నిర్వహించేవాళ్లం. అప్పుడుకనీస మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితిలో షెడ్డుల్లో, హోటల్‌లో కాన్ఫరెన్స్ నిర్వహించుకునే దుస్థితి. ప్రస్తుత పరిస్థితి చూస్తే సేవారంగం, పబ్లిక్ గవర్నెన్స్, ప్రైవేట్ గవర్నెన్స్, కార్పొరేట్ గవర్నెన్స్‌తో సహా ప్రతి రంగంలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులు రాణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఒక్కరు భారతీయులను నమ్ముతారు. ఇదొక శుభ పరిణామం. మన భారతీయులుసైతం ఏ ప్రాంతం వారితోనైనా, ఏ ప్రాంతంతో అయినా ఇమడగలరు. ప్రపంచంలో ఇండియా నెంబర్1 లేదా నెంబర్ 2 స్థానంలో ఉండనుంది.

**విద్యుత్ సంస్కరణలకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్**

1998లోనే తొలిసారి విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చింది ఆ oధ్రప్రదేశ్ ప్రధానంగా ట్రాన్స్‌మిషన్, జనరేషన్, సంస్థలకు పంపిణీ, దేశంలోనే తొలిసారిగా రెగు ్యలేటరీ కమిషన్ తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఒపెన్‌స్పెపాలసీ ద్వారా హైదరాబాద్ నుంచి దుబాయ్‌కి ఫస్ట్ ఎమిరేట్ ఫ్లైట్ తీసుకొచ్చాం. అదే సమయంలో తొలిసారి హైదారాబాద్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి నాందిపలికాం. ఆ తర్వాతే బెంగుళూరు, ముంబాయి మొదలైనవి చేపట్టాయి. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ప్రైవేట్ సంస్థల రూపంలో జివికె సంస్థ వచ్చింది. ఆ సమయంలో టెలికమ్యూనికేషన్ రంగంలో కేవలం విఎస్ >>2

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది: సిఎం

11

## 19 మంది ఐఎఎస్‌లు, ఇద్దరు ఐపిఎస్‌ల బదలీ

### విజిలెన్స్‌ఎన్‌పోర్సుమెంటు డిజిగా హరీశ్‌కుమార్ గుప్తా, హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా కుమార్ విశ్వజిత్

**విజయవాడ,జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఐఎఎస్ అధికారులను భారీగా బదలీ అయ్యారు. 19మంది ఐఎఎస్‌లను బదలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేసారు. వీరితో పాటు ఇద్దరు ఐపిఎస్ అధికారులను కుడా బదలీ చేసారు. విజిలెన్స్, ఎన్‌పోర్సుమెంట్ డిజిగా హరీశ్ కుమార్ గుప్తా, హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా కుమార్ విశ్వజిత్ నియమితులయ్యారు. జి.అనంతరాములను అటవీపర్యావరణ శాస్త్ర సాంకేతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, ఆర్‌పి సిసోడియాను స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యదర్శిగా(పోస్టింగ్), జి.జయలక్ష్మిని సిసిఎల్‌ఎ చీఫ్ కమీషనర్‌గాను, కాంతిలాల్ దండేను ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శిగాను, సురేశ్‌కుమార్‌ను పెట్టు బడులు మౌలికసదుపాయాల కార్య >>2

## 'ఆధార్' లేకున్నా 'అమ్మకు వందనం' వర్తింపు

**విజయవాడ,జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధార్ కార్డు లేనప్పటికి కొన్ని కీలక మార్గదర్శకాలను "అమ్మకు వందనం" వర్తించేవిధంగా ప్రభుత్వం తాజాగానిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులు అమ్మకు వందనం, స్టూడెంట్ కిట్ ప్రయోజనాలు పొందడానికి ఆధార్ కలిగి ఉండా లని, ఒకవేళ లేకపోతే నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వంసూచించింది. ఆధార్‌వచ్చేవరకు 10రకాల పత్రాలను పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీచేశారు. అమ్మకు వందనం పథకంకింద దారిద్ర్యరేఖకు దిగువన ఉండి, పాఠశాలలకు పిల్లల్నిపంపించే తల్లులు లేదా సంరక్షకులకు ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సాయం చేయనున్నారు. విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. స్టూడెంట్ కిట్‌కింద ప్రభుత్వ, ఎయిడెడ్ బడుల్లో చదివే విద్యార్థులకు బ్యాగ్, మూడుజతల ఏకరూప దుస్తులు, బెల్టు, జతబూట్లు, రెండుజతల సాక్సులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్‌లు, ఆంగ్ల నిఘంటువు ఇస్తున్నారు. ఈ రెండు పథకాల కింద ప్రయోజనం పొందేందుకు ఆధార్‌నుకలిగి ఉండాలి. ఒకవేళ ఎవరికైనా లేకపోయినా విద్యాశాఖద్వారా ఆధార్, నమోదు సదుపాయాన్ని కల్పించాలనిసూచించారు. ఆధార్ వచ్చే వరకు ఓటరు గుర్తింపుకార్డు, ఉపాధి పథకం కార్డు, కిసాన్ పాస్‌బుక్, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు, బ్యాంకు లేదా తపాలా పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు, వ్యక్తిని ధ్రువీకరిస్తూ గెజిటెడ్‌అధికారి సంతకంచేసినపత్రం, తహసీల్దారు ఇచ్చేపత్రం, విభాగంసూచించే ఏ పత్రాన్నైనా అనుమతిస్తారని వెల్లడించారు.

12-7pg2exHMNWJQE.qxd:12-7pg2exHMNWJQE.qxd 01/01/01 7:25 AM Page 1





పోలవరం పనులను గురించి సిఎం చంద్రబాబుకు వివరిస్తున్న ఇరిగేషన్ అధికారులు

# సస్యశ్యామలమే

>> పోలవరం పూర్తయితే ఉత్తరాంధ్ర సస్యశ్యామలమవుతుందని ఇది నా జీవిత కోరికని అన్నారు. దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెలికాఫ్టర్ దిగిన ముఖ్య మంత్రి చంద్రబాబుకు శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు హోంమంత్రి వంగల పూడి అనిత, ఎంపీ సిఎం రమేష్‌లతో పాటు జిల్లా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ బండారు సత్యనారాయణమూర్తి సుందరపు విజయ్‌కుమార్ కేఎస్ రాజు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, దాడి రత్నాకర్, పీలా గోవింద సత్యనారాయణలు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా రాష్ట్రంలోని అత్యధికంగా ఐదు లక్షల ఓట్లు మెజారిటీ వచ్చిన ప్రాంతం అనకాపల్లి జిల్లా అని అందులో పాయకరావు పేట నియోజకవర్గం మంచి మెజారిటీ వచ్చిందని అందుకే ముందుగా మీ రుణం తీర్చుకునేందుకు ఉత్తరాంధ్ర పర్యటన వెళ్లే ముందు పాయకరావుపేట నియోజకవర్గంలో పర్యటించాలని ఇక్కడకు వచ్చానని అన్నారు. ఉత్త రాంధ్ర సుజల స్రవంతి ద్వారా రెండు లక్షల 80వేలఎకరాలకు త్రాగుసాగునీరు అందించే అవకా శాలు ఉన్నాయని అటువంటి అవకాశాలను విడిచి పెట్టి ఐదు సంవత్సరాల క్రితం ఎక్కడ పనులు ఉండిపోయాయో అక్కడే ఉండిపోయాయని ఎద్దేవా చేశారు. పోలవరంను 72శాతంపూర్తిచేస్తే అధికారం లోకి వచ్చిన ఐదేళ్లు ఏ పని చేయకపోవడంతో కాపర్ డ్యాం గోదావరిలో కలిసిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. పోలవరంపూర్తియితే సాగునీరు త్రాగునీరు పుష్కలంగా వస్తాయని దాంతో కరువు ఉండదన్నారు. తక్షణమే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేదిశగా ఇంజనీర్లుకు సూచనలు ఇచ్చామన్నారు. ఫేజ్ 1లో రెండు లక్షల ఇరవై వేల ఎకరాలకు సాగానీరు అందించేదుకు ప్రణాళికలు సిద్ధం చేశామనానరు. వంశధార, గోదవరి, కృష్ణ నదుల అనుసంధానం ద్వారా రైతులకు మేలు చేకూర్చే దిశగా యన్డీయే కూటమి పనిచేస్తుంద న్నారు. జిల్లాలోని మూడు షుగర్ ఫ్యాక్టరీలలో ఇథనాల్ తయారి యూనిట్లు నెలకొల్పి రైతులకు కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా 800కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని 98కిలోమీ టర్లు వరకు పని పూర్తి చేసి లక్ష ఎకరాలకు నీరు అందించే కార్యక్రమం చేపడతామని వీలైనంత మేరకు పూర్తి చేసి మీరు రుణం తీర్చుకుంటారని ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు కొనసాగుతామని చంద్రబాబు నాయుడు అన్నారు. నిరుద్యోగ యువత కసం మెగా డిఎస్సీ, ప్రజలు భూములు రక్షణకై ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు ఆగస్టు 15నుంచి పేద ప్రజల ఆకలి తీర్చే దిశగా రాష్ట్రంలో 183అన్న క్యాంటిన్లు ప్రారంభిస్తామన్నారు. ఉచిత ఇసుక విధానం తీసుకువచ్చి ఎన్నికల హామీలను నిలబెట్టుకున్నామన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ప్రతిపైసా పొదుపు చేసి ప్రజల కోసం ఖర్చు పెడతామన్నారు. ఎన్డీఏ విజయం ఈ దేశంలోనే రాష్ట్రంలోనే ఒక చరిత్రని అన్నారు.

# ఫిన్‌టెక్ హబ్‌గా విశాఖ

>> ఎస్ఎల్, బిఎస్ఎన్ఎల్ ఉండేవని, నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్‌తో మాట్లాడి వాటి సేవలను రాష్ట్రానికి తీసుకొచ్చానని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

**పేదరిక నిర్మూలనకు కృషిచేద్దాం:**

పబ్లిక్ పాలసీలను నేను బలంగా విశ్వసిస్తాను, ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వచ్చింది. సంక్షేమం అనేది పేదరికాన్ని పారద్రోలే విధంగా ఉండాలి. ఆ దిశగా మనం ప్రయత్నంచేయాలి. పేదరికం పోగొట్టేందుకు మనం ఏదైనా చేద్దాం. ఆర్థిక సంస్కరణల తర్వాత ఈ రోజు మీ సమక్షంలో పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్ (పి4) పాలసీని ప్రవేశపెట్టబోతున్నాను. అందరూ బాగా పనిచేస్తున్నారు. పీపుల్ అంటే కేపిటల్ అని, ఇతర అంశాలన్నీ కేపిటల్‌కు అదనం అని వివరించారు.

షార్ట్ మీడియం, లాంగ్ టర్మ్ ప్రణాళికలున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తే బాగుం టుందో మీరుచెప్పాలని, మీరు మాకు మార్గదర్శకత్వం అందించండి, అవకాశాలు సృష్టించుకుని ముందుకెళ్దాం. పేదరికం లేని దేశాన్ని ఎలా నిర్మించాలనే దాని గురించి ఆలోచిద్దాం. అధునాతన సాంకేతికతను వినియోగించుకుని క్షేత్రస్థాయి నుంచే ప్రణాళికను రచించి ముందుకు పోదాం. దేశానికి లేని ఆధార్ అనే వ్యవస్థ మనకు ఉంది.

**సిఐఐ సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిచ్చిన సిఎంచంద్రబాబు:**

వ్యవసాయ రంగం అనేది చాలా ముఖ్యమైన అంశం. అధిక శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. అధునాతన వ్యవసాయ పద్ధతులను, డ్రోన్ సాంకేతికతను వినియోగించు కుని పూర్తిస్థాయిలో ప్రగతిని సాధించలేకపోతు న్నారు. ఈ అంశంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆక్వాకల్చర్, హార్టికల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌కి మంచి పేరుంది. ఫార్మా ప్రొడక్షన్, ఫుడ్‌ప్రోసెసింగ్‌రంగాలతో వీటిని అనుసంధానం చేయాలి. సులభతర వ్యవసాయం అనేది నా విధానం. ఇతర పరిశ్రమలు, రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటుంది. నా దృష్టంతా వ్యవసాయ రంగం అభివృద్ధిపైనే. మీకు ఆసక్తి ఉంటే కలిసి పనిచేద్దాం. ప్రగతి సాధిద్దాం. మేం స్కిల్ గణన, ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలపై దృష్టిపెట్టాం. రాష్ట్ర యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేం దుకు సిద్దంగా ఉన్నాం. తద్వారా వారు ఆర్థికంగా స్థిరపడి అవకాశాలను కల్పిస్తాం. అందుకోసం రాష్ట్రంలో స్కిల్ గణన చేపట్టామన్నారు. రాష్ట్రంలో విశాలమైన సముద్రతీరం ఉంది. సమర్థవంతమైన మౌళికసదుపాయాలు, అవసరమైన మానవ వనరులన్నాయి. మా రాష్ట్రంలో ఆటోమొబైల్, హార్డ్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా, అగ్రో ప్రొసెసింగ్, తిరుపతిలోని ఎలక్ట్రానిక్స్ సిటిలో మంచి అవకాశాలున్నాయి. రాష్ట్రానికి దగ్గర్లో బెంగుళూరు ఎయిర్‌పోర్ట్ ఉంది. గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ అమలు చేసి ఆలోచన ఉంది. రాబోయే 4,5 నెలల్లో సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జ అమలు చేసే తొలికార్యక్రమం చేపట్టబోతున్నాం. మా రాష్ట్ర సామర్థ్యాలు పరిశీలించి పారిశ్రామికవేత్తలు మంచి ఆలోచనలతో వస్తేకలిసి పనిచేద్దాం. మీరు ఆలోచనలతో వస్తే మేం అమలుచేసే తొలి కార్యక్రమం చేపట్టబోతున్నా మన్నారు. గతంలో మేం విశాఖపట్నాన్ని ఫిన్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దామని, లండన్, సింగపూర్‌ను మోడల్‌గా తీసకుని విశాఖను ఫిన్ టెక్ హబ్‌గా మరింత అద్భుతంగా తీర్చిదిద్దుదాం. మీకెలాంటి రాయితీలు ఇవ్వాలన్న అంశంపై ఆలోచిస్తాం. కొత్త ఆలోచ నలతో రాష్ట్రానికి వస్తే కలిసి పనిచేద్దాం అని పిలుపునిచ్చారు.

మళ్లీ మనమంతా ఈ సంవత్సరంలోనే కలుద్దాం. వాయిదా వేయం. తర్వాత మీటింగ్ ఈ ఏడాది డైనమిక్ సిటీ అయిన విశాఖపట్నంలోనే ఉంటుం దన్నారు. ఈ సందర్భంగా నేను ప్రతి ఒక్క నేషనల్ కౌన్సిల్ మెంబర్‌ను ఆహ్వానిస్తున్నాను. మీరు కూడా మా అమరావతి పెట్టుబడులతోరండి. మీ సంస్థలప్రధానకార్యాలయాలుఇక్కడ నెలకొల్పండడి. మీకు భూములిచ్చే బాధ్యత మాప్రభుత్వం తీసుకుంటుంది. నేను ఏ విషయాన్నైనా ముందు గానే అంచనా వేసే అమలు చేస్తాను. మనం పటుదలతో కష్టపడి పనిచేస్తే మంచి ఫలితం ఎప్పటికైనా వస్తుందని నమ్మేవ్యక్తిని నేను అని వివరించారు. 4వ సారి నేను ముఖ్యమంత్రిగా అయిన సందర్భ చారిత్రాత్మక విజయంతో కూడు కున్నది . మనం చేసిన మంచి పనులకు ఫలితాలు సత్వరం రానప్పటికి తప్పకుండా ఏదో ఒకరోజు వస్తాయనడానికి ఈ చారిత్రాత్మక విజయమే నిదర్శనం. పి4 మోడల్‌లో మీరంతా మాకు సహాయం చేయాలనికోరుతున్నాను. అమరావతిలో నిర్మించాల్సిన సిఐఐ యూనివర్శిటి గత విధానాల కారణంగా ముంబాయికి తరలిందని, యూనివర్సిటీ సెంటర్‌ని అమరావతిలో నిర్మించేందుకు తోడ్పాటు అందించాలన్న సిఐఐ ప్రతినిధుల ప్రతిపాదన మేరకు సిఎం స్పందించారు. మీరు సిఐఐ 2వయూనివర్సిటీని అమరావతిలో ప్రారంభించండి. మంచి ఆలోచనతో రండి అమలు చేసేందుకు మేం సంసిద్దంగా ఉన్నాం అని, అమరావతినిఅద్భుతమైన నగరంగా నిర్మించేందుకు అందరి తోడ్పాటు అవసరం అని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విజ్ఞప్తి చేసారు.



గురువారం జింబాబ్వే రాయబారి స్టెల్లాకోమా ఆధార పత్రాలను ఆమోదిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# 7213 కి.మీ రోడ్ల నిర్మాణం

>> నిర్మాణం వల్ల పేదరికం నిర్మూలనతోపాటు సామాజిక ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయనే విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారులు మరింత కోరదామని చెప్పారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఎఐఐబి అధికారులు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్డు ప్రాజెక్టు గురించి పవన్ కల్యాణ్‌కి వివరించారు. వారితో గ్రామాలకు రహదారుల అనుసంధానం ముఖ్యమన్నారు. ఆ కోణంలో దృష్టిపెట్టాలన్నారు. 250కి మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రహదారి అనుసంధానం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర సమకూర్చాల్సిన మ్యాచింగ్‌గ్రాంటును 30శాతం నుంచి 10శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడాతామన్నారు.

గ్రామాల్లో రహదారుల నిర్మాణం వలన పేదరిక నిర్మూలనతో పాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తామన్నారు.

# నిరంతరాయ విద్యుత్ కు ప్రత్యేక కార్యాచరణ

**విశాఖపట్నం, జులై 11, ప్రభాతవార్త :** వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని ఏపీఈపీడీసీఎల్ సిఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒకప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశాల కనుగుణంగా సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం ఏలూరు సర్కిళ్ల పర్యవేక్షక ఇంజనీర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వరకు టెలి కాన్ఫరెన్స్‌లు నిర్వహించడం ద్వారా అంతరాయాలను నివారేంచేందుకు పలు సూచనల నిచ్చామన్నారు. జిల్లాలవారీగా తరచూ ఏర్పడుతున్న అంతరాయాలను గుర్తించేందుకు 33కెవి ఫీడర్స్ 11కెవి ఫీడర్స్ ని ఎంపిక చేసుకొని వాటిని సర్వే చేసి లోపాలను పిఎంఐ సర్వేమొబైల్ యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు.

ఇందులో భాగంగా గాలి వేసేటప్పుడు చెట్ల కొమ్మలు తగలడం ఒరిగిన స్తంభాలు తుప్పుపట్టిన స్తంభాలు పొట్టి స్తంభాలు స్తంభాలు మధ్య దూరం ఎక్కువగా ఉండి వేలాడుతున్న వైర్లు ఇన్సులేటర్ పగుళ్ల సపోర్ట్ సపోర్ట్ స్తంభాలు లేకపోవడం మొదలగు విషయాలిను నమోదు చేసి వాటిని త్వరితగతిన సరిచేసి అంతరాయాలను పూర్తిగా నాణ్యమైన విద్యుత్ సరఫరాలను అందించేందుకు ఆదేశాలిచ్చామన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:11/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- ND 061517
2nd Prize Rs.1000000/- 728441
3rd Prize Rs.7000/- 25236
4th Prize Rs.3500/-
11940 33295 38685 59204 63558
63697 74009 74672 90913 94478
5th Prize Rs.200/-
0435 2314 3001 6533 6692
6895 8488 8726 9130 9458
6th Prize Rs.100/-
0379 1270 3156 4017 4122
4304 6614 7220 7281 9656
7th Prize Rs.50/-
082 103 229 387 475
523 699 774 872 981
8st Prize Rs.100000/- 061517
9st Prize Rs. 50000/- 61517
10st Prize Rs. 30000/- 1517
11st Prize Rs. 1000/- 517
12st Prize Rs. 100/- 17
13st Prize Rs. 10/- 7

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SJ 409588
2nd Prize Rs.1000000/- 219638
3rd Prize Rs.7000/- 51895
4th Prize Rs.3500/-
13613 32215 33101 44895 50929
55105 71639 81738 82640 97423
5th Prize Rs.200/-
2195 3063 3642 3971 4739
5888 5938 6687 7289 8869
6th Prize Rs.100/-
2504 3691 4601 4606 5006
5779 5895 5920 8855 9057
7th Prize Rs.50/-
082 143 245 366 463
591 628 758 886 981
8st Prize Rs.100000/- 409588
9st Prize Rs. 50000/- 09588
10st Prize Rs. 30000/- 9588
11st Prize Rs. 1000/- 588
12st Prize Rs. 100/- 88
13st Prize Rs. 10/- 8

DrawDate on:11/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KG 773887
2nd Prize Rs.1000000/- 175522
3rd Prize Rs.7000/- 03662
4th Prize Rs.3500/-
20034 30524 35052 35380 40003
56883 66003 68388 87254 91904
5th Prize Rs.200/-
0178 2114 2633 2659 3462
4180 4559 5483 6524 9733
6th Prize Rs.100/-
1581 2829 6670 6707 7976
8404 9218 9879 9883 9963
7th Prize Rs.50/-
026 135 214 349 458
520 666 759 874 972
8st Prize Rs.100000/- 773887
9st Prize Rs. 50000/- 73887
10st Prize Rs. 30000/- 3887
11st Prize Rs. 1000/- 887
12st Prize Rs. 100/- 87
13st Prize Rs. 10/- 7

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- SD 059084
2nd Prize Rs.1000000/- 528873
3rd Prize Rs.7000/- 98678
4th Prize Rs.3500/-
08305 11422 11660 22159 29126
54649 64807 72811 81451 83528
5th Prize Rs.200/-
3177 4581 5364 6068 6165
6466 6826 9491 9560 9776
6th Prize Rs.100/-
0180 1641 5291 5311 6526
7220 7400 7728 8630 9877
7th Prize Rs.50/-
047 110 264 313 427
512 661 739 803 906
8st Prize Rs.100000/- 059084
9st Prize Rs. 50000/- 59084
10st Prize Rs. 30000/- 9084
11st Prize Rs. 1000/- 084
12st Prize Rs. 100/- 84
13st Prize Rs. 10/- 4

DrawDate on:11/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- DJ 682981
2nd Prize Rs.1000000/- 981377
3rd Prize Rs.7000/- 68648
4th Prize Rs.3500/-
04741 16160 45462 54170 79054
82870 85116 85690 87442 92235
5th Prize Rs.200/-
0473 0826 2727 3643 4394
6743 7416 7557 8267 8790
6th Prize Rs.100/-
1266 2580 2940 4465 5356
5448 7051 7237 9093 9929
7th Prize Rs.50/-
061 151 277 326 468
514 613 742 816 993
8st Prize Rs.100000/- 682981
9st Prize Rs. 50000/- 82981
10st Prize Rs. 30000/- 2981
11st Prize Rs. 1000/- 981
12st Prize Rs. 100/- 81
13st Prize Rs. 10/- 1

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- LB 499196
2nd Prize Rs.1000000/- 366184
3rd Prize Rs.7000/- 38891
4th Prize Rs.3500/-
09699 23310 23961 31948 55666
62974 64511 94068 95896 97060
5th Prize Rs.200/-
1508 2575 2939 5018 5340
5758 5817 6201 7836 9674
6th Prize Rs.100/-
0436 0699 1214 2064 2388
2463 2534 3244 4573 8178
7th Prize Rs.50/-
090 194 298 365 449
510 660 795 866 960
8st Prize Rs.100000/- 499196
9st Prize Rs. 50000/- 99196
10st Prize Rs. 30000/- 9196
11st Prize Rs. 1000/- 196
12st Prize Rs. 100/- 96
13st Prize Rs. 10/- 6

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:11/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 698542
2nd Prize Rs.7000/- 62310
3rd Prize Rs.3500/-
13049 34842 45829 47234 49053
67292 77995 77999 81886 84580
4th Prize Rs.200/-
1510 2377 3603 4875 5266
5441 6391 7770 7818 7881
5th Prize Rs.100/-
4205 5521 6312 6564 6603
7188 7511 8768 9476 9842
6th Prize Rs.50/-
091 127 200 336 459
581 643 780 879 983

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 563715
2nd Prize Rs.7000/- 41816
3rd Prize Rs.3500/-
05566 13635 25018 38751 39919
47557 53808 63318 65306 70466
4th Prize Rs.200/-
4050 4445 4657 5045 6177
6416 6972 7754 8859 9302
5th Prize Rs.100/-
1463 1802 2042 2209 2260
5565 6949 6961 7207 9887
6th Prize Rs.50/-
007 180 274 314 471
597 628 725 833 966

DrawDate on:11/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 728473
2nd Prize Rs.7000/- 55451
3rd Prize Rs.3500/-
24021 35509 40196 42761 42946
46210 54886 58831 88373 95853
4th Prize Rs.200/-
0187 1324 1580 3123 3485
6590 7738 8008 9206 9821
5th Prize Rs.100/-
0707 2130 3050 5733 6671
7181 7215 7260 7916 9233
6th Prize Rs.50/-
024 104 236 319 421
587 697 708 800 911

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 847949
2nd Prize Rs.7000/- 62582
3rd Prize Rs.3500/-
03821 25829 35918 57475 60291
64571 71004 77479 79924 92902
4th Prize Rs.200/-
0642 3383 4870 5590 6022
7857 8929 9345 9882 9988
5th Prize Rs.100/-
0265 0895 1076 1483 3382
3551 3678 5685 7933 8668
6th Prize Rs.50/-
005 162 287 337 474
500 624 752 856 998

DrawDate on:11/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 638954
2nd Prize Rs.7000/- 73220
3rd Prize Rs.3500/-
16889 27179 27795 38105 49567
51644 62693 73297 84648 95564
4th Prize Rs.200/-
0616 0626 1839 1970 5511
7274 7414 7723 9199 9628
5th Prize Rs.100/-
0121 1639 2117 3573 4209
5107 5856 6160 6524 7145
6th Prize Rs.50/-
091 106 277 393 485
578 651 771 874 979

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 672600
2nd Prize Rs.7000/- 48149
3rd Prize Rs.3500/-
15361 26131 26680 37558 48258
59329 59930 61516 83332 94164
4th Prize Rs.200/-
1447 2358 3513 4368 5642
5818 6672 7561 9384 9800
5th Prize Rs.100/-
0151 0269 0602 1901 3530
3652 6660 6825 8029 8912
6th Prize Rs.50/-
064 102 223 319 413
597 698 799 843 950

# ఉక్కుకు భయంలేదు..

>> తులు తెలుసుకునేందుకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మతో కలిసి ప్లాంట్‌ను ఆద్యంతం పరిశీలించారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌పై ప్రైవేటీకరణ పేరెత్తకుకండానే కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారంపై ఆందోళన అవసరం లేదని, దీనిపై అనేక మంది ఆధారపడి ఉన్నారని కాబట్టి దీని రక్షించడం తమ బాధ్యతని కుమారస్వామి అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆశీస్సులతో ఈ ప్లాంట్ వంద శాతం సామర్థ్యంతో తిరిగి ఉత్పత్తి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ప్లాంట్ సందర్శన అనంతరం కుమార స్వామి అక్కడి విజిటర్స్ డైరీలో తన అభిప్రాయం పంచుకున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ సందర్శించిన తరువాత నాకు ఈ ప్లాంట్ దేశ ఆర్థిక అభివృద్ధికి సహాయపడుతుంది అని అర్థమైంది. అనేక కుంటుంబాలు వారి రోజువారి అవసరాలు, జీవనోపాధికోసం ఈ ప్లాంట్ మూతపడుతుంది అని మీరు ఎవ్వరూ కూడా ఆందోళన చెందవద్దు ప్రధానమంత్రి ఆశీస్సులు, సహాయంతో ఈ ప్లాంట్ వంద శాతం సామర్థ్యంతో ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఇప్పట్లో ముందుకెళ్లడం లేదని మరో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఇప్పుడు కుమారస్వామి కూడా ఆందోళన అవసరం లేదని చెప్పడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర తగు సమయంలో నిర్ణయాలు తీసుకుంటుందని ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ కూడా ఇప్పటికే స్పష్టం చేయడం తాజాగా చోటు చేసుకుంటున్నా పరిణామాలు కార్మికులు ఉద్యోగుల్లో భరోసా నింపేలా ఉన్నాయని కార్మిక వర్గాల అభిప్రాయం పడుతున్నారు. సందర్శించిన వారిలో ఎంపిలు శ్రీభరత్ కెవిఎల్ స్థానిక ఎమ్మెల్యే పలా శ్రీనివాసరావు బీజేపీ నాయకులు యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఐఎఎస్‌లు!

>>బకాయిల చెల్లింపు విషయంలో సానుకూల రీతిలో స్పందించారన్నారు. రైతుల బకాయిలు తీర్చడానికి రూ.1000కోట్లు మంజూరు చేసారని వెల్లడించారు. ఆహర భద్రత కుడా తమ బాధ్యత అన్నారు. బియ్యం, నిత్యావసర సరుకులు తూకంలో తేడా వచ్చినా, పక్కదారి పట్టించినా ఉపేక్షించేది లేదన్నారు. మాజీ ఎంఎల్ఏ ద్వారంపూడి కుటుంబం చేసిన అవినీతి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింద న్నారు. ద్వారంపూడి కుటుంబంపై చర్యలుంటాయ న్నారు. రైతుల పొట్టకొట్టినవారిపైన చర్యలు ఉంటా యన్నారు. బియ్యం అక్రమ రవాణాతో ప్రమేయం ఉన్న ఐపిఎస్ అధికారులను వదిలిపెట్టేది లేదన్నారు, స్థానిక ఎంఎల్ఏ గద్దె రామ్మోహనరావు, జిల్లా కలెక్టర్ జి.సృజన, పౌరసంబంధాల శాఖాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-07-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పంచమి ఉ.10.04
పుబ్బ మ1.03
వర్జ్యం రా.9.11-10.59
దు.ఉ.10.10-11.02, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.7.45-8.15,
సా.4.45-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కర్కాటకం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన విరోదాలు పరిష్కారమవుతాయి. ఆదాయం తగ్గుతుంది.

**తుల :** చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విరోదాలు తొలుగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుం విలువైన సమాచారం అందుకొంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులకు హోదాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇద్దరు ఐపిఎస్‌ల బదలీ

>>దర్శిగాను, అదనపు బాధ్యతలతో గ్రామ, వార్డు సచివాలయం కార్యదర్శిగాను నియమించారు. జిఎడి కార్యదర్శిగాను సురేశ్‌కే అదనపు బాధ్యతలను అప్పగించారు. సౌరబ్‌గౌర్‌ను ఐటిశాఖ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు, యువరాజ్‌ను పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శిగాను, హర్షవర్ధన్‌ను మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగాను అదనపు బాధ్యతలపై నియమించారు. పి భాస్కర్‌ను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శిగాను, ఈడబ్ల్యుఎస్ జిఎడి సర్వీసెస్ అదనపు బాధ్యతలపై నియమించారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా కె.కన్నబాబును నియమించడంతో పాటుగా గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ కమీషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. వినయ్‌చంద్‌కు పర్యాటక శాఖ కార్యదర్శిగాను, వివేక్ యాదవ్‌ను యువజన సర్వీసులు, క్రీడల శాఖ కార్యదర్శిగాను, సూర్యకుమారిని మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శిగా బదిలీపై నియమించారు. ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా సి.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

జె.నివాస్‌ను ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా విజయరామరాజుకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. హిమంశు శుక్లాకు, సమాచార పౌరసంబంధాలశాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా ఢిల్లీరావుకు పోస్టింగ్ ఇచ్చారు, వ్యవసాయశాఖ నుంచి హరికిరణ్‌ను బదిలీ చేసారు. గిరిజా శంకర్‌ను ఆర్థిక శాఖ నుంచి రిలీవ్ చేసారు.

# రెండేళ్లలో 'భోగాపురం' రెడీ

>> తెలిపారు. తారక రామ తీర్థ సాగర్ పూర్తి చేయడం ద్వారా ఎయిర్‌పోర్టుకు నీటి సమస్య లేకుండా చూడాలని వివరించారు. పైప్ లైన్‌ను 12 కిలో మీటర్ల వరకు వేయడం జరిగిందని అప్రోచ్ రోడ్ పంప్ హౌస్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. స్టాఫ్ క్వార్టర్లుకోసం 24 ఎకరాల భూమి కేటాయంచారని, ఇందులో 21 ఎకరాలను ఇప్పటికే అప్పగించారని, 3 ఎకరాల వరకు కోర్ట్ స్టేలో ఉందని, స్టే ఆర్డర్‌ను ఎత్తివేసేలా చూడాలని సిఎంను కోరారు. 132 కెవి సబ్ స్టేషన్ కోసం 5.47 ఎకరాలను కేటాయించారని, గత రెండు నెలలుగా బిల్లులు చెల్లించలేదని, నిధులు కేటాయిస్తే ఆ పనులు కూడా పూర్తి చేస్తామని చెప్పామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందిస్తూ అన్ని రకాల అనుమతులును, నిధులను కనెక్టివిటీ వ్యవహారాలను అత్యంత ప్రాధాన్యతనిచ్చి చేస్తామని పనులు వేగంగా జరిగి 6 నెలల ముందే ఆపరేషన్‌లోకి వచ్చేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్త్రీ శిశు శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, జిల్లాకు చెందిన ఎంఎల్ఎలు లోకం నాగమాధవి, అదితి విజయలక్ష్మి గజపతిరాజు బేబీనాయన, కోళ్ల లలిత కుమారి, కర్రోతు బంగార్రాజు, జిఎంఆర్ బిసిఎం బివిఎన్ రావు, కేంద్ర పౌర విమాన యాన శాఖ కార్యదర్శి ,ఎయిర్‌పోర్టు అధారిటీ చైరమన్ , జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్, ఆర్‌డిఓ సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

12-7Pg3exHMNWJQEC11111GNT.qxd:12-7Pg3exHMNWJQEC.qxd 01/01/01 6:37 AM Page 1



# పాత పెన్షన్‌పథకాన్ని పునరుద్ధరించండి

## - ఎంప్లాయిస్ సంఘ్ డియస్ ప్రభాకర్


పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్న నిర్వహిస్తున్న ఎంప్లాయిస్ సంఘ్

**గుంతకల్లు రైలే, జులై 11 ప్రభాతవార్త** నూతన పెన్షన్ విధానాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి కె.ప్రభాకర్ డిమాండ్ చేశారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ జాతీయ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య ఇచ్చిన పిలుపు మేరకు గురువారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్న నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ ప్రభుత్వమైనా సిబ్బందికి మంచి చేసే విధానాలు, నిర్ణయాలు తీసుకోవాలని, అలా కాకుండా సిబ్బందికి, కార్మికులకు, అన్యాయం చేసే నిర్ణయాలు తీసుకోవడం గర్హనీయం అన్నారు. కొత్త పెన్షన్, పాత పెన్షన్‌లలోని వ్యత్యాసాన్ని ఆయన వివరించారు. కావున కొత్త పెన్షన్ విధానాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డివిజనల్ కార్యదర్శి మల్లిఖార్జున, కుళ్లాయప్ప, ఆర్‌కె జోసేఫ్, సుభానుల్లా, ప్రకాష్ బాబు, కె.లక్ష్మినారాయణ, డి.మల్లికార్జున, లింగన్న, అప్పారావు, శ్రీరాంకుమార్ ఆయా బ్రాంచిల నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసు.. 16 వరకు తొందరపాటు చర్యలొద్దు: హైకోర్టు

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఏపీ హైకోర్టులో విచారణ సాగింది. వైకాంగ్రెస్ పార్టీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, తలశిల రఘురామ్, దేవినేని అవినాష్, ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై వాదనలు కొనసాగాయి. విచారణను హైకోర్టు ఈ నెల 16కు వాయిదా వేసింది. అప్పటివరకు వరకు తొదరపాటు చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. 2021 అక్టోబరు 19న తెలుగుదేం కేంద్ర కార్యాలయంపై రాడ్లు, కర్రలు, రాళ్లతో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేసినట్లు ఆ పార్టీ నాయకులు ఆరోపణ చేసారు. ఈ కేసులో ఇప్పుడు పోలీసులు అరెస్ట్‌లకు ఉపక్రమిస్తున్నారు. ఈ క్రమంలో వైకాంగ్రెస్ పార్టీ నేతలు తమను అక్రమంగా అరెస్ట్ చేయనున్నారంటూ ముందస్తు బెయిల్‌కు హైకోర్టును ఆశ్రయించారు. కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా లేదా అనే విషయాన్ని తేలుస్తామని, ఈ వ్యవహారంపై లోతైన విచారణ చేస్తామని హైకోర్టు పేర్కొంది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని, ఇతర ప్రతివాదులను ఆదేశించింది. సినిమా టికెట్ ధరల విషయంలో గతంలో దాఖలైన వ్యాజ్యంతో ప్రస్తుత పిల్‌ను జత చేయాలని రిజిస్ట్రీకి స్పష్టం చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఎన్.జయసూర్యతో కూడి ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. కల్కి సినిమా టికెట్ల ధరలను 14 రోజులపాటు పెంచుకునేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ పి.రాకేశ్‌రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో పిల్ వేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు మరికొంత సమయం కావాలని కోరారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఫర్నిచర్ కొనుగోలుపై నిషేధం

**విజయవాడ.జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం తాజా మరో కీలక నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ కార్యాలయాల్లో ఫర్నిచర్ కొనుగోలుపై నిషేదం విధిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.గత అయిదేళ్ళ కాలంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో తరచుగా ఫర్నీచర్ కొనుగులు పేరిట భారీగా బిల్లులు పెట్టిన విషయాన్ని గమనించిన క్రమంలో స్టేట్ గవర్నమెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఫర్నిచర్ కొనుగోలు అంశాలు వివాదస్పదం అవుతున్నాయి.ఇటీవల గత సీఎం కాలంలో సీఎంవోలో భారీ స్దాయిలో ఫర్నిచర్ కొనుగోలు చేసినట్లు అభియోగాలు వచ్చాయి.వాటిని తిప్పి పంపించాలంటూ కూటమి నాయకులు ప్రకటనలు చేసారు,.

పలు మంత్రుల పేషీల్లో పెద్ద ఎత్తున వ్యయం చేసిన కొనుగోలు చేసిన ఫర్నిచర్ కన్పించలేదనే విమర్శలు ఉన్నాయి.ఏపీ ప్రభుత్వ సాధారణ పరిపాలనా విభాగం ఎన్నికల ఫలితాలకు ముందుగా కీలకాదేశాలు జారీ చేసిన,పలు శాఖల్లో ఫర్నిచర్ గల్లంత యిందంటున్నారు. ప్రభుత్వ ఆర్దిక స్దితిగతుల రీత్యా ఇకపై ఫర్నీచర్‌కు ఎక్కువ వ్యయం చేయకూడదని గవర్నమెంట్ భావి స్తోంది. ఇప్పుడున్న ఫర్నీఛర్‌ను వినియోగించుకోవాలని ప్రభుత్వ శాఖలను ఆదేశించిందంటున్నారు. నూతనం ఫర్నీచర్ కొనుగోలును నిషేదించింది. గతంలో కొనుగోలు చేసిన ఫర్నిచర్ ఎంత, ఏ స్దితిలో ఉంది. గమనించి వినియోగించాలని ఆదేశించింది.

# తిరుమల సమాచారం

## మనోభావాలు దెబ్బతీసేలా తప్పుడు విడియోలు ఇది హేయమైన చర్య: టిటిడి



**తిరుమల,జులై 11ప్రభాతవార్త ప్రతినిధి:** ఎంతో పవిత్రమైన తిరుమల క్షేత్రంలోకొందరు తమిళ యూట్యూబర్లు భక్తుల మనో భావాలు దెబ్బతీసేలా తీసిన ప్రాంక్‌వీడియో హేయమైన చర్య అని టిటిడి తీవ్రంగా ఖండించింది. నారాయణగిరి షెడ్లలోని క్యూలైన్లో వెళ్తూ మరో కంపార్టు మెంట్‌తాళాలుతీసే ఉద్యోగిలా కొందరు యూట్యూబర్లు ఒక ఫ్రాంక్ వీడియోని రూపొందించగా, కంపార్టుమెంట్లలో నిరీక్షిస్తున్న భక్తులు ఆ తాళాలు తీసే వ్యక్తిని టిటిడి ఉద్యోగిగా భావించి ఒక్కసారిగా పైకిలేవగానే వెంటనే కంపార్టుమెంట్ నుండి వెకిలిగా నవ్వుతూ పరుగులు పెట్టే యూట్యూబర్ వీడియో సామాజిక మాధ్యమాల్లో తమిళనాట వైరల్‌గా మారింది. అయితే ఇదీ ప్రాంక్ వీడియోగా టిటిడి తేల్చింది. సాధారణంగా తిరుమలకు వచ్చిన భక్తులు రద్దీని బట్టి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో షెడ్లు నిండితే ఆ తరువాత ఆలయం వెలుపల అదనపు క్యూలైన్లలోనికి ప్రవేశిస్తారు. అయితే నారాయణగిరి షెడ్లు దాటి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ ప్రవేశించక ముందే భక్తులను నిశితంగా తనిఖీ చేసి,వారి నుండి మొబైల్స్ డిపాజిట్ చేయడం జరుగుతుంది. ప్రతిరోజూ భక్తుల గోవిందనామాలతో మారుమోగే తిరుమల కంపార్టుమెంట్లలలో వారి మధ్యనే ఉండి ఒకరిద్దరు ఆకతాయిలు చేసిన ఈ వికృత చేష్టలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టిటిడి హెచ్చరించింది.

## వెంకన్న ఆశీస్సులతో అంతా మంచి జరగాలి





**తిరుమల,జులై 11ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణా ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధు, ఎంఎల్ఏ కాలేరు వెంకటేశ్,ఎంపి గొల్లబాబు వేర్వేరుగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గత ప్రభుత్వ పాలకులు వీరప్పన్ వారసులు

### - స్వామివారి నిధులను పక్కదారిపట్టించారు

### :కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

**తిరుమల,జులై 11ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్రప్ర దేశ్‌లో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ పాలకులు వీరప్పన్ వారసులుగా మారారని, ఎర్రచందనం పేరుతో జాతీయ సంపదను దోచుకున్నారని కేంద్రహోమ్‌శాఖ సహాయమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎర్రచందనం దొంగలను వదలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆ డబ్బుతో రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకున్నారని ఆరోపించారు. గత అరాచక ప్రభుత్వంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిధులను పక్కదారిపట్టించి, తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని వ్యాఖ్యలు చేశారు. శ్రీవారి ఆస్తులకు పంగనామాలు పెట్టిన నయవంచకులు పోయారని కేంద్రమంత్రి అన్నారు. తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో గత వైసిపి ప్రభుత్వం తప్పిదాలు చేసిందన్నారు. రాజకీయాలకు దేవుని కూడా వదలలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేవదేవునికి నిత్యం సేవచేసే రాజ్యం వచ్చిందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ప్రదాని మోదీ హిందూ దేవాలయాలను పూర్తిస్థాయిలో పవిత్రత కాపాడేలా చూస్తున్నారన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వాలు పనిచేస్తాయన్నారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కేందమ్రంత్రి హోదాలో బండి సంజయ్ తొలిసారిగా గురువారం ఉదయం తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు.



## శ్రీకాళహస్తిలో దక్షిణ భారత దేశ వేద మహాసభ

### సకల జీవ ప్రక్రియకు మూలం వేదం



వేద విజ్ఞాన సభ దృశ్యం

**శ్రీకాళహస్తి,జులై 11 ప్రభాతవార్త** సకల జీవ ప్రక్రియకు మూలం వేదమని,వేదం ఆధారంగానే సకల కర్మలు జరుగుతున్నట్లు గురువారం రాత్రి జరిగిన దక్షిణ భారత దేశ వేద మహాసభ ప్రారంభంలో పలువురు వక్తలు అన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దక్షిణ భారత దేశ వేద మహాసభను జనార్థన్ సరస్వతి వేద మహాసభల ట్రస్టు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలను శ్రీకాళహస్తిలోని జీవనది స్వర్ణముఖి తీరాన వెలసిన శుకబ్రహ్మాశ్రమం సౌజన్యంతో నాలుగురోజుల కార్యక్రమాలకు గురువారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు.ఈ మహాసభలకు దక్షిణ భారత దేశంలోని విద్యార్థులు,గురువులు,పండితులు హాజరయ్యారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో ఇలాంటి ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలను నిర్వహించటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పరమపవిత్రమైన క్షేత్రాన్ని పాలించే అవకాశం పరమేశ్వరుడు తనకు కల్పించటం అదృష్టమన్నారు. తనకు వేదాల గురించి మాట్లాడే అంత విజ్ఞానం లేదన్నారు.

వేద సదస్సుతో సుభిక్షం: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దక్షిణ భారత దేశంలోని నిష్ణాతులతో వేద సభను ఏర్పాటు చేసారు. జనార్థన్ సరస్వతి వేద విద్యాన్ సారధ్యంలో 15వ వేద సభను ఏర్పాటు చేసారు. కైలాసగిరి పర్వతపంక్తుల్లో ని తుఫాన్ సెంటర్ సమీపంలోని ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సభను ప్రారంభిస్తూ సకల లోక ప్రక్రియ వేదం నుంచి పుట్టిందని వేదం ద్వారానే భారత దేశం జగద్గురువుగా ఆవిర్భవించిన ట్రస్టు అని అధ్యక్షులు సాయినాథ్‌శర్మ అన్నారు. ఇక్కడ నాలుగు రోజుల పాటు మహాసభలు జరిపి 12 సంవత్సరాల పాటు వేద విద్య అభ్యసించిన విద్యార్థులకు వేద పరీక్షలు నిర్వహించి చివరి రోజు సర్టిఫికేట్లు ప్రధానం చేస్తామని ప్రకటించారు.శ్రీకాళహస్తివేదాలకు నిలయమని పరమేశ్వరుని సన్నిధిలో వేదపండితులు సమ్మేళనం జరపటం ఈ ప్రాంతానికి ఉన్న విశిష్టత అద్దం పట్టిందని సాయినాధ్‌శర్మ అన్నారు.రాయలసీమ జోన్ నిర్వాహకులు మారుతీశర్మ మాట్లాడుతూ వేదం శివతత్వం నుంచి పుట్టిన దేవుని భాష అన్నారు.

## ఖచ్చితంగా ఆదుకుంటాం - రిటైర్డ్ పార్ట్‌టైమ్ విఎఒ, విఆర్ఒ లకు మంత్రి అనగాని హామీ

**సచివాలయం,జులై 11,ప్రభాతవార్త :** చాలీచాలని పెన్షన్‌తో ఇబ్బందులు పడుతున్న రిటైర్డ్ పార్ట్ టైమ్ విఏఓ,విఆర్ఓ లను ఖచ్చితంగా ఆదుకుంటామని రాష్ట్ర రెవెన్యూ,స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ భరోసా ఇచా చ్చరు.గతంలో వీరికి రూ.2వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4వేలు చేసింది,2014-19నాటి టిడిపి ప్రభుత్వమేనని గుర్తు చేశారు.గురువారం సచివాలయంలో రిటైర్డ్ పార్ట్ టైమ్ విఏఓ, విఆర్ఓ ల ఫెడరేషన్ నాయకులు వల్లూరు రంగారావు,ఇతర నేతలు మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలసి తమ సమస్యలపై వినతిపత్రం అందించారు.కేవలం రూ.4వేల పెన్షన్‌లో దుర్భరంగా జీవనం సాగిస్తున్నామని, తమ పెన్షన్‌ను రూ.10వేలకు పెంచాలని కోరారు.గత వైసీపీ ప్రభుత్వం తమ పెన్షన్‌ను రూ.10వేలు పెంచుతామని చెప్పి మోసం చేసిం దని,అంతేకాక తమ రేషన్‌కార్డులు కూడా తీసేసిందని ఆవేదన వెలిబుచ్చారు.తమకు పెన్షన్ పెంచడంతోపాటు రేషన్‌కార్డులు కూడా ఇప్పించాలని కోరారు.వీరి సమస్యలను సావధానంగా విన్న మంత్రి న్యాయం చేస్తామన్నారు.

## 353.80 కిలోల గంజాయితో నలుగురు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 11, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువు వద్ద 153.80 కిలోలు గంజాయి, కాకినాడ రూరల్ మండలం సర్ప వరంలో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్న గౌడౌన్ వద్ద ఉన్న 200 కిలోలు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా 353.80 కిలోలు గంజాయిని, ఒక భారత్ బెంజ్ లారీని, 4 సెల్‌ఫోన్లు, రూ.4వేల నగదును స్వాధీనం చేసుకున్నామని ,

స్వాధీనం చేసుకున్న గంజా యి విలువ దాదాపు ఇరవై లక్షలు ఉంటుందని అంచనా వేసినట్లు జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి పి.సోమశేఖర్ వెల్లడించారు.

## త్రిపుల్ ఐటిలకు ఎంపికైన అభ్యర్థుల ప్రాథమిక జాబితా విడుదల

**విజయవాడ.జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటి) పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌ల్లో ప్రవేశాలకు ఎంపికైన అభ్యర్థుల ప్రొవిజనల్ జాబితాను విడుదల చేసారు.పందిగుంట్ల లిఖిత,మల్లగుండ్ల మహేష్,గోశుల గోపిక.,భాగ్యశ్రీ పండిట్, కాటుబోయిన లక్ష్మీప్రియ,పినబోతు ఇషిత,శకలభక్తుల శ్రీవల్లి,కుర్రా పాంచజన్య, శ్రీరాముల రూపేష్,దేవరశెట్టి భవాని శంకర్‌లు మొదటి 10 ర్యాంకులు సాధించారు.ఎంపికైన విద్యార్దులకు నూజివీడు,ఇడుపులపాయ(ఆర్కేవాలి)లలో జులై22,23 తేదిల్లో ,ఒంగోలులో జులై24,25 తేదిల్లో, శ్రీకాకుళంలో జులై26,27 తేదిల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టనున్నారు.



## - ప్రజాపంపిణీ వ్యవస్థ మళ్లీ బలోపేతం చేస్తాం

## - మంత్రి కొల్లు రవీంద్ర

### - రేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం

### - బియ్యం తప్ప ఏ ఇతర వస్తువులు అందించలేదు

**అమరావతి, జులై 11, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు నాణ్యమైన వస్తువులు, సరసమైన ధరలకు అందించిన రాష్ట్ర పౌర సరఫరాల వ్యవస్థను పునర్నిర్మిస్తామని రాష్ట్ర గనులు, జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం రైతు బజార్‌వద్ద ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి గురువారం ప్రారంభించారు. రేషన్ షాపుల్లోని సరుకుల నాణ్యత, తూకం పరిశీలించారు. పలువురు కార్డుదారులకు స్వయంగా మంత్రి సరుకులు అందించారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మళ్లీ బలోపేతం చేస్తామని, ప్రతి ఒక్క లబ్దిదారుడు రేషన్ సరుకులు వినియోగించుకోవాలని అన్నారు. రేషన్ మాఫియా లేకుండా చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. పేదలకు కడపు నిండా అన్నం పెట్టాలనే లక్ష్యంతో ఏర్పాటైన రేషన్ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. టిడిపి ప్రభుత్వం బియ్యం, కందిపప్పు సహా 8 రకాల సరుకులు అందించిందని తెలిపారు.

# నిత్యావసర సరకుల ధరలపై కట్టడి

## ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జులై 11 ప్రభాతవార్త** ఎన్నికల ముందు ప్రచారాల్లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని మొదట నిరుద్యోగులకు ఇచ్చిన హామీమేరకు మెగా డియస్‌సి ఫైల్‌పై సంతకం చేసిన ఆయన ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అన్నారు. గురువారం శ్రీకాళహస్తిలో నిత్యావసర సరకుల సరఫరా కౌంటర్‌ను ప్రారంభించారు. ఇక్కడ మంచి బియ్యం కిలో 49 రూపాయలకు, అలాగే కందిపప్పు కిలో 160రూపాయలకు నిరుపేదలకు అందించుటకు ఏర్పాటు చేసినట్లు ఎంఎల్ఏ వివరించారు. మార్కెట్లో ధలను అదుపు చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.శ్రీకాళహస్తిలోని జయరామా రావువీధిలో అయ్యప్ప జనరల్ స్టోర్‌లో తక్కువ ధరలకు కందిపప్పు, బియ్యం విక్రయ కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. శ్రీకాళహస్తిలోని మిల్లర్లు, టోకు వ్యాపారులతో చర్చించిన మీదట అయ్యప్ప జనరల్ స్టోర్ యజమానులు పొట్టి చంద్రగుప్త, రాజశేఖర్, యువశేఖర్‌లు ముందు వచ్చారని వారిని అభినందించారు.ఈ కార్యక్రమాలకు అతిధులను ఘనస్వాగతం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యుడు మాట్లాడుతూ గతంలో పరిపాలించిన నాయకులు 'బటన్‌లు నొక్కి' అకౌంట్‌లో సొమ్ములువేస్తున్నట్లు పేదలను ఆకర్షించుకుంటూ ధరల దరువుతో నిరుపేదల జేబులను కొల్లగొట్టారన్నారు.నేడు అలా కాకుండా సామాన్యుని బతుకు బాగుచేయుటకు కుటుంబాల సంపాదనను పెంచుటకు ప్రణాళికలు రూపొందిం చారన్నారు. భవన నిర్మాణ కార్మికుల జీవనోపాధి కోసం ఇసుక విధానాన్ని సరళీకృతం చేసామన్నారు. ఎన్నికల ప్రణాళికల్లో భాగంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల్లో భాగంగా 'సూపర్ సిక్స్' అమలుకు కసరత్తు జరుగుతుందని వివరించారు.నేడు సమా జంలో నిత్యావసర సరకుల ధరలను నియంత్రించుటకు చర్యలు తీసు కుంటున్నా మన్నారు.ఇక విద్యుత్ చార్జీలకు సంబంధించి అధ్యయనం చేస్తున్నారని సామాన్యునికి అందుబాటులో పరిపాలనను అందించుటకు అన్ని చర్యలు తీసు కుంటు న్నా మన్నా రు. ధరల దరువును అదుపు చేయటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పెద్ద వ్యాపారస్తులు,మిల్లర్లు సహాకరించాలని పిలుపు నిచ్చారు.నిరుపేదలకు రేషన్ షాపుల ద్వారా అందించే సరకులను సక్రమంగా అందించుటకు డీలర్లు ప్రభుత్వంతో సహాకరించాలని పిలుపు నిచ్చారు.ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.


తక్కువ ధరలకు బియ్యం కందిపప్పు విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## ధవళేశ్వరంలో నప్రారంభించిన పూడికతీత పనులు

**రాజమహేంద్రవరం రూరల్, జులై 11, ప్రభాతవార్త :** ఈ వర్షాకాలంలో పారిశుధ్య మెరుగుకు అధికారులు పక్కా చర్యలు చేపడుతున్నారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు ఈ చర్యలు చేపడుతున్నారు.ఈ కాలంలో అపరిశుభ్రత తాండవిస్తే సీజనల్ వ్యాధులు డయేరియా, కలరా తదితర వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. అయితే ఎక్కడా అపరిశుభ్రత వాతావరణం తలెత్తకూడదనే నెపంతో ధవళేశ్వరం పంచాయతీ అధికారులు పక్కా ప్రణాళికలతో కట్టుదిటంగా పూడికతీత పనులు చేపడుతున్నారు. గ్రామంలోని పోలీస్ స్టేషన్, కాటన్‌పేట, బాలికోన్నత పాఠశాల, బ్యారేజీ సెంటర్ తదితర ప్రాంతాల్లో ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.పోక్లైన్‌ల సహాయంతో కాల్వలపై ఉన్న బెర్ముల‌ను తొలగించి పేరుకుపోయిన పూడికను తీసివేస్తున్నారు.


भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ P-6,7,8, సెక్టార్-5, IMT మనేసార్, గుర్‌గావ్, హర్యానా-122050
ఇ-మెయిల్: roc.cpace@mca.gov.in

ఫారం నం. STK-6
బహిరంగ ప్రకటన
(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్ (4) మరియు ఉప సెక్షన్ (2)కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్లు తొలగింపు) నిబంధనలు, 2016)

బహిరంగ ప్రకటన: ROC/C-PACE/STK-2/248(2)/2024-25/379 తేది :- 26.06.2024

రిఫరెన్స్ :
1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కంపెనీలు (3) యొక్క పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో. వాటికి సంబంధించి:

| క్ర.సం. | పని వివరణ | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA8526507 | U62013AP2023PTC111798 | హెల్త్ విజ్ 2KB IT సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA8315782 | U72900AP2021PTC119258 | క్రిష్‌డమ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA8391166 | U85300AP2020PTC115286 | GVRR హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణం కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపనీ(లు) నిద్రాణ కంపెనీ/చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్‌కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్‌కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10A/యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్ (9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఒక కోర్కెలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట లేదా కొట్టివేయడం ప్రతిపాదిస్తున్నారు.
4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం ఉంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ముప్పై రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.

హరిహరా సాహూ
రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్
CBC 07123/11/0204/2425

వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

-బైరన్

# ఈ 'వెట్టి'కి విముక్తి ఎప్పుడు?

వెట్టిచాకిరిని కూకటివేళ్లతో పెకిలించివేస్తామని పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే పాలకులు ప్రభుత్వ విభాగాల్లో జరుగుతున్న వెట్టిచాకిరిని నిర్మూలించలేకపోతున్నారంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ కొన్ని ప్రభుత్వవిభాగాల్లో ప్రధానంగా పోలీసు శాఖలో వెట్టిచాకిరి కొనసాగుతుందంటే ఆవేదన కలగకమానదు. అప్పుడప్పుడు ఈ వెట్టిచాకిరి గురించి భరించలేని కొందరు ఉద్యోగులు బయటకు వచ్చి నిరసనలు వ్యక్తం చేసినప్పుడు ఏదో కంటితుడుపు చర్యలు తీసుకోవడం, ఆ తర్వాత మరిచిపోవడం సాధారణమైపోయింది. వెట్టిచాకిరి అనేది పోలీసు శాఖలో ఇప్పటికిప్పుడు మొదలైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అప్పుడప్పుడు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు కమిటీలు వేయడం, విచారణలు చేయించడం, చర్యలు తీసుకుంటామని చెప్పడం వెట్టిచాకిరిని రద్దుచేస్తున్నట్లు ప్రకటించడం పరిపాటిగా మారిపోయింది. ఎన్నో నివేదికలు ఈ విషయంలో స్పష్టంగా సూచనలు చేసినా అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం. ఆర్డర్లీ వ్యవస్థ అన్నా మరే పేరుతో పిలిచినా బ్రిటిష్‌కాలం నుండి ఒక్కపోలీసు శాఖలోనేకాదు ఖాకీ యూనిఫామ్ వేసుకున్న శాఖలతోపాటు మరికొన్ని విభాగాల్లో కూడా ఈ దుస్సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నది. గతంలో ఎన్నోసార్లు పాలకుల దృష్టికి వచ్చింది. 1979లో ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19వ తేదీన (జీవో నెం.612) ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సేటరీ అలవెన్సు కింద అదనంగా కొంత డబ్బు ప్రభుత్వం చెల్లించే విధంగా నిబంధనలను రూపొందించారు. ఒకటి, రెండు నెలలపాటు ఈ వ్యవస్థ ఆగిపోయిందనే చెప్పొచ్చు. ఆ తర్వాత యథావిధిగా కొనసాగింది. కొందరు అధికారులైతే అదనంగా మంజూరుచేసిన అలవెన్సు తీసుకుంటూ మరొకపక్క ఆర్డర్లీలను కూడా ఉపయోగించుకోవడం ప్రారంభించారు. దీంతో అటు డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థను నియంత్రించలేకపోతున్నాం. 1988 అక్టోబరు 31న కాంపెన్సేటరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అలవెన్సును రద్దు చేయడంతో తిరిగి ఆర్డర్లీని నియమించుకునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈ వ్యవస్థ విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఈ వ్యవస్థ వల్ల కొందరు పోలీసు కానిస్టేబుళ్లు ముఖ్యంగా హోంగార్డులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం 2004లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన స్పందించి ఆ వ్యవస్థ రద్దుకు చర్యలు తీసుకున్నట్లు ప్రకటించినా ఫలితం లేకుండాపోయింది. ఇలా ఎన్నిసార్లు పాలకులు పదేపదే ఈ సంప్రదాయానికి స్వస్తి పలుకుతున్నట్లు చెప్తున్నా దీనిని రూపుమాపలేకపోయారు. ఆ మధ్య ఒకసారి ఒక పోలీసు అధికారి ఢిల్లీలో ఉన్న తమ బంధువుల ఇంట్లో పనిచేయడానికి ఒక కానిస్టేబుల్‌ను పంపారు. ఆ కానిస్టేబుల్ తాను అక్కడ పనిచేయలేకపోతున్నానని, వేధింపులకు గురిచేస్తున్నారని, తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా చెప్పి వాపోయిన కొద్దిరోజులకే అక్కడ సమీపంలో ఉన్న రైల్వేలైన్‌పక్కన మృతదేహాన్ని కనుగొన్నారు. ఈ సంఘటన పోలీసుశాఖలో కొంత కలవరాన్ని సృష్టించింది. మళ్లీ ఒకసారి మహిళా హోంగార్డులు రోడ్డెక్కడంతో ఈ వ్యవస్థ ఎంత తారాస్థాయిలో ఉన్నదో వెలుగు చూసింది. ఉన్నతాధికారులు ఒక్కవిషయం ఆలోచించాలి. గతంలో చదువుకున్నవారు ఈ కానిస్టేబుల్స్‌కు రావడానికి పెద్దగా ఇష్టపడేవారుకాదు. కానీ ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి మరో జీవనాధారం లేక ఇంకో దిక్కులేక ఇదేపదివేలు అనుకుంటూ హోంగార్డు ఉద్యోగాలకు డిగ్రీ చదివినవారే కాదు పోస్టుగ్రాడ్యుయేషన్ చేసిన వారు కూడా క్యూలుకడుతున్నారు. ఇలాంటి వారితోఇంటి పనులు చేయించడం ఎంతవరకు సమంజసమో ఒక్కసారి ఆలోచించాలి. కానిస్టేబుల్స్‌కు శిక్షణ ఇవ్వడానికి దాదాపు లక్షలాది రూపాయలకుపైగాప్రభుత్వం వెచ్చిస్తున్నది. తొమ్మిది మాసాలపాటు ఆయుధాల వినియోగం, శాంతి భద్రతల పరిరక్షణ, తదితర అంశాలపై పూర్తి తర్ఫీదులు ఇస్తున్నారు. లక్షలు వెచ్చించి నెలలపాటు శిక్షణ ఇచ్చి సంఘవిద్రోహశక్తులు, అరాచకశక్తులపై తుపాకులు ఎక్కుపెట్టాల్సిన చేతులతో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు సమంజసమో మనసుపెట్టి ఆలోచించాలి. అంత చదువుచదివి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నవారు ఆత్మాభిమానం చంపుకొని ఇలాంటి పనులు చేయాల్సి రావడంతో వారుపడుతున్న మనోవేదన అంతాఇంతా కాదు. పై అధికారులను చూసి కొన్నిప్రాంతాల్లో కొందరు ఎస్‌ఐలు, సిఐలు కూడా ఇదే ధోరణి కొనసాగిస్తున్నారు. అధికారులు అందరూ ఇలాగే చేయిస్తున్నారని చెప్పడం లేదు. కుటుంబ సభ్యుల్లాగా చూసుకుంటున్న అధికారులు కూడా లేకపోలేదు. కానీ అటువంటి అధికారుల సంఖ్య తక్కువ. ఇక అంగరక్షకుల వ్యవస్థ కూడా ఇలాగే తయారవుతున్నదేమోననిపిస్తున్నది. పోలీసు ప్రతిష్టను మరింతగా దిగజారుస్తున్నదేమోనన్న ఆవేదన కలుగుతున్నది. కొందరు అంగరక్షకులు తాము చేయాల్సిన విధులను పక్కన పెట్టి టెలిఫోన్, టీ, కాఫీ అందించే సేవకులుగా మారిపోయారు. నాయకుల వ్యక్తిగత పనులకు పరిమితమవుతున్నారు. గన్‌మ్యాన్‌ను పెట్టుకోవడం కొందరు నేతలకు ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అటవీ, ఎక్సైజ్ లాంటి శాఖల్లో కూడా ఈ దురాచారం కొనసాగుతున్నట్లు సమాచారం. ఇది ఎక్కడ ఏ రూపంలో ఉన్నా దీనిని కూకటివేళ్లతో పెరికివేయాలి. వారు ప్రభుత్వ ఉద్యోగులు, సాటి మానవులు అన్న విషయాన్ని విస్మరించరాదు.

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.



స్వామి వివేకానంద

# తెలుగువారి సత్సంబంధాల ఆశ చిగురేసింది!

**ముఖ్యమంత్రులకు వారి రాష్ట్రాలూ, వారి ప్రజలూ, వారి సమస్యలు ముఖ్యం కానీ స్వయం ప్రతిపత్తిని, రాజకీయ జీవితాలను వదులుకొని వారి రాష్ట్రాలకూ, ప్రజలకూ ఇబ్బందిని కలిగించరు. అది సహజ న్యాయసూత్రాలకు కూడా విరుద్ధం. రాష్ట్ర విభజనప్పుడు అప్పటి కేంద్రప్రభుత్వం పార్లమెంటు అనుమతితో ఈ ముఖ్య విషయాలను ఉటంకించడమే కాకుండా ఏ విధమైన మార్గాన్ని పరిష్కారం కోసం అవలంబించాలో కూడా సూచించింది. ఆ ప్రొసీజర్‌నే ఇద్దరు ముఖ్యమంత్రులు పరిష్కార దిశగా చిత్తశుద్ధితో పాటించి శాశ్వతంగా సమస్యల అంతం కోసం రాష్ట్రాల బాగుకోసం ప్రయత్నిస్తున్నారు. నిజాయితీగా వారు తలపెట్టిన ఈ కార్యక్రమానికి సత్వరం విజయం లభించాలని, అడ్డుపడదల్చుకున్న కొందరితోసహా మనసారా కోరుకున్నప్పుడే తెలుగువారికి ఊరట లభిస్తుంది.**



రావులపాటి సీతారాంరావు

ఈ రోజుల్లో ప్రజావసరాలు, శ్రేయస్సుతో నిమిత్తం లేకుండా అధికార దాహం, కక్షలూ, కార్పణ్యాలకే ప్రజాస్వామ్య పాలనను పాలకులు, రాజకీయ పార్టీలు వాడుకుంటున్నారు. ఎవరైనా ఏదైనా మంచిపని చేయతలపెట్టే, ఏ విధంగా దాన్ని పూర్వం రాక్షస సమూహం యజ్ఞంలో పనికిమాలిన చెత్త అంతా గుమ్మరించి విధ్వంసం చేసేవారని ఇతిహాసాలు చెప్తున్నాయో, అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలను తొలిగించుకోటానికి ముఖ్యమంత్రులు చేసే ప్రయత్నాలను కొందరు రాజకీయులు ఆదిలోనే భగ్నం చేయతలపెట్టడడానికి పూనుకోవటం అత్యంత శోచనీయం. దురదృష్టకరం. చాలా సంవత్సరాల తర్వాత సత్సంబంధాలు నెలకొల్పుకోవాలని ప్రభుత్వాలూ, ప్రజలూ సౌహార్ద్రతతో ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో ఉండాలని ఒకప్పుడు ఒకటిగా ఉన్న ఇరురాష్ట్రాల తెలుగు వారిని కలపాలనే మంచి ఆలోచనలతో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదట్లోనే ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా సుముఖతను వ్యక్తపరుచుకొని హైదరాబాద్‌లో విభజన నాటి అపరిష్కృత సమస్యలను ఒక కొలిక్కితెచ్చి ప్రజలకు లాభం చేకూర్చాలని, సమావేశాన్ని ఈ మధ్య శనివారం నాడు ఏర్పాటు చేసుకున్నారు. రెండు గంటల సమావేశంలో ఒకరినొకరు గౌరవించుకొని సుహృద్భావ వాతావరణంలో, ఇరుపక్షాల మంత్రులూ, అధికారులతో చర్చలు జరిపి మూడంచెల వ్యవస్థ ద్వారా తెలంగాణ విడిపోయిన 2014 నాటి నుంచి ఉన్న విభజన వల్ల ఉత్పన్నమయిన దశాబ్ది సమస్యలను పరిష్కరించుకోవాలనుకున్నారు. సమావేశానికి తగ్గ ఏజెండాను కూడా రూపొందించుకున్నారు. మొదటి దశలో ఇరు పక్షాల అధికారులు (ముగ్గురు చొప్పున) తరచూ కలుసుకొని పరిష్కార మార్గాలను కనుక్కోవాలని, వారు ఆవిధంగా చేయలేకపోతే రెండు రాష్ట్రాల మంత్రులు (ముగ్గరేసి చొప్పున) సమావేశాల ద్వారా సమస్యలను తేల్చాలని, కాని పక్షంలో ముఖ్యమంత్రులు ఉన్నతస్థాయిలో నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టమైన అవగాహనను ఏర్పరుచుకోవడటం శుభసూచకమనే భావించాలి. అంతకుమునుపు కూడా పరిష్కారం దొరకని ఈ సమస్యలను స్నేహపూర్వక వాతావరణంలో చర్చల ద్వారా నిర్ణయాలు తీసుకొనేందుకు అప్పటి గవర్నర్ ఇ.యస్.యల్. నర్సింహన్ 2015లో కెసిఆర్- చంద్రబాబులను సమన్వయపరిచి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసారు కూడా! 2019లో కెసిఆర్- జగన్మోహన్‌రెడ్డిల మధ్య జరిగిన సమావేశంలో సెక్రెటేరియట్ నిర్మాణం కోసం ఎపిరాష్ట్ర ఆధీనంలో ఉన్న కొన్ని బిల్డింగ్స్‌ను ఎపి ముఖ్యమంత్రి వెనక్కి ఇవ్వడం జరిగింది. 2020లో కూడా ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశం మళ్లీ హైదరాబాద్‌లో జరిగింది. కానీ ఫలితాలు లభించలేదు. వారిద్దరి మధ్య ఉన్న స్నేహ సంబంధాలు కూడా సమస్యల పరిష్కారాన్ని రాబట్టలేకపోయాయి. తెలంగాణా వాటాకు సంబంధించిన జలాలను ఎపి వాడుకోవడాన్ని అప్పటి ప్రతిపక్షం తప్పుపట్టింది. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన సమావేశం ఇరువైపులా కొన్ని ఆశలను రేపిన మాటవాస్తవం. రెండు ప్రాంతాలలోనూ ఈ సమస్యలు అనవసరంగా ప్రజలకు బాధను కలిగించడాన్ని పాలకులు ఆపలేకపోయారని అనుకున్నారు. అందువల్ల సుహృద్భావ వాతావరణంలో జరిగిన ఈ సమావేశం తప్పకుండా పరిష్కారమార్గాలను కనుగొంటుందన్న ఆశతో ఇరు



వైపులా ఉండటం గమనించదగ్గ విషయం. సత్సంబంధాలను మళ్లీ నెలకొల్పుతామన్న ఇద్దరి ముఖ్యమంత్రుల ఆశాభావాన్ని ప్రజలు, నాయకులూ కాదనలేకపోతున్నారు. చంద్రబాబు రాక సందర్భంగా జరిగిన టిడిపి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టిడిపి అధినేత 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిపుచ్చుకొనే మార్గాన్ని అనుసరిస్తుందన్న' సంకేతాన్ని ఇవ్వటం అక్కడి వారందరికీ సంతోషాన్ని కలిగించింది. ఈ సమస్యలు ఈ విధంగానే కొనసాగితే రెండు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పెరుగుతాయి. అందుకోసమైనా సాధ్యమైనంత సానుకూల దృక్పథంతో సమస్యల పరిష్కారం అవసరం అని అర్థంవచ్చే రీతిలో ఆయన మాట్లాడారు. అయితే వారిద్దరూ రాజకీయాలను పక్కన పెట్టి ఇదేరకమైన స్నేహభావాన్ని కొనసాగించడం ప్రతిపక్షాలు సహిస్తాయా? ఏ విధంగానైనా చర్చలు ఫలవంతం కాకుండా అడ్డుపుల్లలు వేసే ప్రయత్నాలు మానుతారా? ఎజెండా ఇదమిద్దంగా సమావేశం సందర్భంగా బయటకు రాకపోయినా ఏవేవో ఊహించుకొని సామరస్య వాతావరణాన్ని కలుషితం చేయడానికి ఎన్నో రకాల అనుమానాలు సృష్టించడానికి కొందరు అదేపనిమీద ఉన్నారు అన్నది వాస్తవం. ఈ ఇబ్బందులు దాటుకొని స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగిస్తూ కనీసం కొన్ని సమస్యలైనా పరిష్కరించకపోతే ఆశలు ఆవిర్లు కాక మానవు. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయంగా పైచేయి సాధించడానికే ప్రతిపార్టీ ముఖ్యంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రయత్నాలు ముమ్మరం చేయడం తెలుగు రాష్ట్రాలలో అలవాటుగా మారింది. కొన్ని సమస్యలు ఈ సందర్భంగా జటిలమైనవని చెప్పక తప్పదు. సంస్థల విషయంలో కొన్ని పరిష్కరించబడ్డా మరికొన్ని ముఖ్యమైనవి షీలాబేడీ కమిటీకి పరిష్కరించడానికి సాధ్యం కాలేదు. అవి ఈ చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పరచవచ్చు. జలాల పంపిణీ మరో క్లిష్టమైన సమస్య. ఆస్తులతోపాటు అప్పులను ఏ విధంగా పంచుకోవాలన్నది ఇప్పటికీ తెగని సమస్యే! ఇలాంటి విషయాల్లో చర్చలకు కూర్చున్నప్పుడల్లా ప్రతిష్టంభన ఏర్పడుతూనే ఉన్నది. అయితే ఎంత జటిల సమస్య అయినా పరిష్కారం లభ్యపడకుండా ఎల్లకాలం ఉండదు. నిన్నటి వేడి ఇవ్వాలా కొంత తగ్గింది. రేపు మరింత తగ్గవచ్చు. ఎల్లుండికల్లా పూర్తిగా వేడి మటుమాయం కావచ్చు. చరిత్ర చెబుతున్న సత్యం అందరికీ తెలిసినదే. ఇవ్వాల్టి ప్రత్యర్థులు రేపు మిత్రులుగా మారుతారని చరిత్రలోని అనుభవాలు చెబుతున్నాయి. సహనంతోబాటు ఇరుపక్షాల మధ్య ఏర్పడుతున్న 'గుడ్ విల్' భంగపర్చకూడదు. పదేళ్ల సమయం విభజన తర్వాత ఇట్టే గడిచిపోయింది. అభివృద్ధిని కుంటుపడే రీతిలో రాజకీయాల కోసం వ్యవహరిస్తే ప్రజలు అవసరమొచ్చినప్పుడు తిరగబడుతారు. ప్రతిబంధకాల మార్గాలు సిద్ధంగా ఉంచుకున్న రాజకీయ నాయకులు ఏపార్టీకి చెందినవారైనా సరే వారికి రావల్సినలాభాలకు ముఖ్యంగా ఉపాధి, విద్య, వైద్యం, స్నేహ సంబంధాలు లాంటి వాటికి దుష్ట రాజకీయ నాయకులు అడ్డుపడితే తెగించి పోరాడే మనస్తత్వం ఏర్పరుచుకన్న మరుక్షణమే యువత తిరగబడటం ఖాయం! బహుశా ఈ సమస్యల పరిష్కారం అంతవరకు పోకపోవచ్చు. ఇద్దరు నాయకులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి గురుశిష్యులని పార్టీలు వేరైనా రాజకీయాల కోసం దగ్గరవుతున్నారని అనవసరపు అపోహలు సృష్టిస్తున్నారు. రాజకీయాల్లో ఈనాటి సమాజంలో ఎప్పుడో ఒకప్పుడు ఎవరో ఒకరితో కలిసి రాజకీయాల్లో దగ్గరగా ఉండటం కొత్తేమీకాదు. ఒకే పార్టీకి చెందనప్పుడు, రాజకీయ మార్గాలు వేరయినప్పుడు ఎవరి అస్తిత్వాన్నివారు కాపాడుకోవడానికే ప్రయత్నిస్తారు కానీ పాత సంబంధాలు వారి రాజకీయ జీవితంలో జొరబడే వీలు వారంతట వారే కల్పించుకోరు. ఇప్పుడు ఇద్దరూ ముఖ్యమంత్రులే అన్న నగ్న సత్యాన్ని కప్పిపుచ్చి వారి ప్రభుత్వ హోదాను తీసేసినట్లుగా అపోహలు కల్పించడం ఎవరికైనా తగదు. ముఖ్యమంత్రులకు వారి రాష్ట్రాలూ, వారి ప్రజలూ, వారి సమస్యలు ముఖ్యం కానీ స్వయం ప్రతిపత్తిని, రాజకీయ జీవితాలను వదులుకొని వారి రాష్ట్రాలకూ, ప్రజలకూ ఇబ్బందిని కలిగించరు. అది సహజ న్యాయసూత్రాలకు కూడా విరుద్ధం. రాష్ట్ర విభజనప్పుడు అప్పటి కేంద్రప్రభుత్వం పార్లమెంటు అనుమతితో ఈ ముఖ్య విషయాలను ఉటంకించడమే కాకుండా ఏ విధమైన మార్గాన్ని పరిష్కారం కోసం అవలంబించాలో కూడా సూచించింది. ఆ ప్రొసీజర్‌నే ఇద్దరుముఖ్యమంత్రులు పరిష్కార దిశగా చిత్తశుద్ధితో పాటించి శాశ్వతంగా సమస్యల అంతం కోసం రాష్ట్రాలబాగుకోసం ప్రయత్నిస్తున్నారు. నిజాయితీగా వారు తలపెట్టిన ఈ కార్యక్రమానికి సత్వరం విజయం లభించాలని, అడ్డుపడదల్చుకున్న కొందరితోసహా మనసారా కోరుకున్నప్పుడే తెలుగువారికి ఊరట లభిస్తుంది. ●

# పేదలను సమాధి చేస్తున్న అవయవ వ్యాపారం

ఖిజర్ పాషా

ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అక్రమ అవయవ వ్యాపారం ధనవంతుల జీవన ప్రమాణాలను పెంచుతుండగా, మధ్యవర్తులకు లాభాలపంటను పండిస్తున్నది. అదే సమయంలో పేదలను మాత్రం 'సమాధి' చేస్తున్నది. ఇటీవల ఢిల్లీ, విజయవాడలో వెలుగుచూసిన ఘటనలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. సోషల్ మీడియా ద్వారానూ ఈ ఆర్గాన్ రాకెట్ యథేచ్ఛగా కొనసాగుతుండటం ఆందోళనకు గురిచేస్తున్నది. హ్యూమన్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ రాకెట్‌ను ఇటీవల ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఒక మహిళా డాక్టర్‌సహా ఏడుగురిని అరెస్టు చేశారు. ఇందులో దాతలు, గ్రహీతలతోపాటు కీలక సూత్రధారి బంగ్లాదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. 2019 నుంచి ఈ ఆర్గాన్ రాకెట్ కొనసాగుతున్నదని నిర్ధారించారు. ఒక్కొక్కరి నుంచి రూ.25 నుంచి రూ.30లక్షలు వసూలు చేస్తున్నారని భావిస్తున్నారు. బంగ్లాదేశ్‌కు చెందిన ఈ ర్యాకెట్ ఢిల్లీలోని ఒక మహిళా డాక్టర్ సహాయంతో నోయిడాలోని ఆస్పత్రిలో 15 నుండి 16 కిడ్నీలు మార్పిడి చేసినట్లు గుర్తించారు. ఉద్యోగాల పేరుతో ఇక్కడికితీసుకొచ్చి, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, బంధువులపేరుతో ప్రవేశపెట్టి కిడ్నీమార్పిళ్లు చేస్తున్నట్లు నిర్ధారించారు. ఇండియాలో వెలుగు చూసిన పలు ఆర్గాన్స్ రాకెట్స్‌లో అంతర్జాతీయంగా వ్యాపారం కొనసాగుతున్నట్లు తేలింది. 2024 మేలో వెలుగు చూసిన హైదరాబాద్ వయా కొచ్చి టూ ఇరాన్ కేంద్రంగా నడిచిన ఒక కిడ్నీ రాకెట్ గతంలో భారతదేశంలో సంచలనం సృష్టించింది. ఒ యువకుడు అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి కిడ్నీ రాకెట్ ముఠా గుట్టురట్టు చేశారు. ఈ ముఠా పేద యువకులను లక్ష్యంగా చేసుకొని ఒక్కో కిడ్నీకి రూ.20 లక్షలు ఇస్తామని ఆశజూపి, ఇరాన్‌కు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. అక్కడ కిడ్నీలు తీసుకుని తిరిగిఇండియాకు తీసుకొస్తున్నట్లు నిర్ధారించారు. హైదరాబాద్, కేరళకు చెందిన 40 మంది యువకులను ఇలా ఇరాన్‌కు తీసుకువెళ్లి కిడ్నీమార్పిడి చేయించినట్లు పోలీసులు గుర్తించారు. శ్రీలంక, ఈజిప్ట్, టర్కీలకు సైతం తీసుకెళ్లి కడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు కొన్నికేసుల్లో నిర్ధారించారు. పేదల ఆర్థిక అవసరాలే అవయవాల అక్రమ వ్యాపారానికి పెట్టుబడిగా మారుతున్నాయి. గుంటూరుకు చెందిన ఆటోడ్రైవర్ ఆర్థిక పరిస్థితి, అతడి అప్పులను ఆసరాగా చేసుకొని కిడ్నీ తీసుకున్న ఘటన ఇటీవల విజయవాడలో కలకలం రేపింది. అయితే రూ.30లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని రూ.1.10లక్షలు మాత్రమే చెల్లించడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ విషయంలో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై ఎపి ప్రభుత్వం సీరియస్ అయి విచారణకు ఆదేశించింది. గతంలో విశాఖపట్నంలో కూడా ఇలాంటి ఘటనలు వెలుగుచూశాయి. విశాఖపట్నంలో చట్టవిరుద్ధంగా 10 శాతంమేర కిడ్నీమార్పిడి ఆపరేషన్లు జరుగుతున్నాయనిగతంలో నగరపోలీసు కమిషనర్ కూడా చెప్పడం గమనార్హం. అవయవదానంపేరుతో ఫేస్‌బుక్ అడ్డాగా దందా సాగి స్తున్న గ్యాంగ్‌ను గతంలో రాచకొండ పోలీసులు అరెస్టుచేశారు. అవయవదానం కోసం ఎదురుచూస్తున్నవారిలో కిడ్నీలకోసం ఎదురుచూస్తున్నవారే 70మందివరకు ఉంటారు. కిడ్నీ మార్పిడి అవసరమైనవాళ్లు దేశంలో యేటాసుమారు 1.5లక్షల నుంచి రెండులక్షల మందివరకు పెరుగుతున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 8లక్షల నుంచి 9లక్షల మందివరకు కిడ్నీమార్పిడి కోసం ఎదురుచూస్తున్నారు. ఎవరికైనా బ్రెయిన్‌డెడ్ అయితే వారిబంధువుల అనుమతితో అవయవదానం చేయవచ్చు. రెండు కిడ్నీలు, రెండుకళ్లు, రెండుఊపిరితిత్తులు, కాలేయం, గుండెఇలా ఒక మనిషి అవయవదానం చేస్తే ఎనిమిది మందికి ప్రాణంపోయవచ్చు. అయితే అవయవదానం చేయాలంటే ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాచేయకుండా ఎవరైనా అవయవదానం చేస్తే అది నేరం. వారికి ఐదునుంచి పది సంIIవరకు కఠిన కారాగారశిక్ష పడుతుంది. అవయవ మార్పిడిచట్టం 1994 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించి ఆపరేషన్‌చేసిన డాక్టర్ల రిజిస్ట్రేషన్, ఆపరేషన్ జరిగిన ఆస్పత్రి రిజిస్ట్రేషన్ రద్దుచేస్తారు. అవయవదాన చట్టంలో 2023లో కేంద్రం కొన్నిమార్పులుచేసింది. నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్‌లో ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను అందుబాటులోఉంచింది. ●

# ప్రజావాక్కు



## విశ్వవిద్యాలయాలను అభివృద్ధిపరచాలి

**తెలుగురాష్ట్రాల్లో** ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక విశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీలలో ఇంచార్జి వీసిలతో, కాంట్రాక్ట్‌అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థిలోకంకోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రీసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలుపక్కదారి పట్టాయి. అభివృద్ధి, నాణ్యత లేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగులలో పడిపోతున్నాయి. ఫలితంగాక్యాంపస్ రిక్రూట్మెంట్‌లలో కూడా మన ఉన్నత విద్యాసంస్థలు క్రమంగా వెనుకపడిపోతుండడం దురదృష్టకరం. పేదవర్గాల విద్యార్థులను పరిశోధనలు చేయడానికి ప్రోత్సహించాలి. నేషనల్ ఫెల్లోషిప్స్ రాని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు 25వేల రూపాయలు, పిజి విద్యార్థులకు నెలకు ఐదువేలు ఫెలోషిప్ ఇవ్వాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## డిఎస్సీ వాయిదా వేయాలి

**డిఎస్సీ** మూడు నెలలు వాయిదా వేయాలని అభ్యర్థులు చాలా రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ మధ్యనే రాసిన హాస్టల్ వెల్ఫేర్ పరీక్షకు డిఎస్సీ మధ్య పెద్దనిమిది రోజులు మాత్రమే గ్యాప్ ఉంది. టెట్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో క్వాలీఫైఅయినా డిఎస్సీ అభ్యర్థులు పరీక్షకుస్వల్పవ్యవధి ఉండటంతోసమయం తక్కువగాఉంది. పైగా సిలబస్‌పెంచారు. చదవడం పూర్తికాలేదని వాపోతున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని మూడు నెలలు గడువు పొగించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## ప్రమాదంలో పర్యావరణం

**జీవకోటికి** ప్రాణాధారమైన పర్యావరణం పెను ప్రమాదంలోపడి ఎన్నడూ లేనంతగా మానవాళికి సవాలుగా మారింది. వాతావరణ వైపరీత్యాలలోగ్లోబల్ వార్మింగ్ సమస్య ముఖ్యమైనది. వచ్చే సంవత్సరాల్లో ప్రపంచ నగరాల్లో వేడి పెరగవచ్చునన్నశాస్త్రవేత్తల హెచ్చరికలు ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. ఈ మార్పు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి.

-టి. రమణారావు, అక్కరాపల్లి

## ప్లాస్టిక్ కట్టడికి పవన్ చర్యలు

**ఎపి** ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ పలుప్రయోగాత్మక కార్యక్రమాలకుశ్రీకారం చుట్టడం హర్షదాయకం. అందుకు తన నియోజవర్గమైన పిఠాపురం నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించడం మంచి ఆలోచన. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ఆయన రెండు నిర్ణయాలు తీసుకున్నారు. అందులో ఒకటి పండుగరోజున వినాయక మట్టి విగ్రహాలను పూజించడం, మరొకటి ఆలయాలలో ప్రసాదాలకు ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసినవినాయక విగ్రహాలు నిమజ్జనంతో జలరాశులు చనిపోతున్నాయి. ప్రసాదాల పంపిణీకి కూడా ఆకులతో తయారు చేసిన కప్పులు, బుట్టలు వినియోగం పర్యావరణానికి ఎంతో దోహదకరం. అశేష అభిమానులు కలిగిన పవన్ కళ్యాణ్ ప్లాస్టిక్ కట్టడికి చొరవ చూపడంతో పర్యావరణ ప్రేమికులు హర్షిస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## గతుకుల రోడ్లు

**మన పట్టణ,** గ్రామీణ ప్రాంతాల రోడ్లు గతుకులు, గుంతలమయంగా మారిపోయాయి. ఎక్కడచూసినా ఛిద్రమైన రహదారులు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు వాహనదారులకు రోడ్లు నరకం చూపిస్తున్నాయి. ప్రయాణమంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. కొన్నేళ్లుగా మరమ్మతులకు నోచక మన రహదారులు ప్రయాణానికి సంకటంగామారాయి. ప్రమాదాలకు నిలయం అవుతున్నాయి. కనుక ప్రయాణీకుల భద్రతను దృష్టిలో ఉంచుకుంటే ప్రయాణికులు హర్షిస్తారు. సురక్షితమైన ప్రయాణానికి మార్గం సుగమం అవుతుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## ధరలను నియంత్రించాలి

**ఇంచుమించు** ఒక నెల రోజుల నుండి మార్కెట్‌లో నిత్యావసర వస్తువులు ప్రత్యేకంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. మార్కెట్‌కి పోయిసంచిలో ఒక పావు భాగం కొనే విధంగా ఉంటున్నాయి. తక్కువధరకు లభించే కూరగాయలే లేవు. దీనితో ఉల్లి, అల్లం ధర ఇంకా తగ్గలేదు. వ్యాపారులు నాసిరకం కూరగాయలకు కూడా అదే ధర చెప్తున్నారు. ఉద్యోగులకే ఇది భారంగా ఉన్నప్పుడు స్వల్ప జీతగాళ్లు ఏవిధంగా పోషకాహారం తినగలరు. పెరిగిన ధరలతో జీవితం గడపలేక అప్పులు చేయడం తప్పడం లేదు. ధరల నియంత్రణ, కూరగాయల సాగు, రైతులకు ప్రోత్సాహం కలిగించడం అవసరం.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నరనరాల్లోకి విషం..నకిలీ ఔషధం

సింగిడి అమృత్

తెలంగాణ రాష్ట్రంలో నకిలీ ఔషధాలు తరచూ పట్టుబడుతున్నాయి. కొన్ని స్థానికంగా చేస్తుండగా, మరి కొన్ని ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ లాంటి రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. ప్రముఖ కంపెనీల పేరుతో ఎవరికీ అనుమానం రాకుండా వీటిని మెడికల్ షాపులకు చేరవేస్తున్నారు. ఎక్కువ లాభాలు వస్తుండటంతో కొంత మంది వీటిని విక్రయిస్తూ రోగుల ప్రాణాల మీదకు తెస్తున్నారు. చాక్‌పీస్ పౌడర్, మొక్కజొన్న పిండితో కూడా నకిలీ మందులు తయారు చేస్తున్నట్లు ఔషధ నియంత్రణ అధికారులు గతంలో గుర్తించారు. నకిలీ ఔషధాలు అమ్మేవారు పేరుమోసిన మందుల కంపెనీల బ్రాండ్లను అతికించి నకిలీ మందులను విక్రయిస్తున్నట్లు నిర్ధారించారు. అంతేకాకుండా మోతాదు కంటే అతి తక్కువ రసాయనాలతో మందులు తయారు చేస్తున్నట్లు, ఒక ఫార్ములాకు బదులు మరో ఫార్ములా వాడుతున్నట్లు అధికారుల దర్యాప్తులో తేలింది. మరోవైపు ప్రభుత్వ డిస్పెన్సరీలకు సైతం నకిలీ మందులు సరఫరా చేసిన ఘటనలు గతంలో వెలుగుచూశాయి. అయితే ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకొని మందులను కొనకపోతే ఉన్న రోగం పోవడమేమోకానీ కొత్త రోగాలు వచ్చే ప్రమాదమున్నది. ఔషధాల్లో ఉండే 'యాక్టివ్ ఇంగ్రేడియెంట్' మన శరీరంలోకి చేరిన తర్వాత వ్యాధిని నియంత్రిస్తుంది. అయితే నకిలీ మందుల్లో యాక్టివ్ ఇంగ్రేడియంట్ ఉండదు. పిండి, మొక్కజొన్నపొడి, ఆలుగడ్డ పొడి వంటివి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో తప్పుడు యాక్టివ్ ఇంగ్రేడియంట్ వాడుతున్నారు. ఉదాహరణకు 'అమాక్సిసిల్లిన్' ట్యాబ్లెట్లల్లో పారాసిటమాల్ నింపుతున్నారు. లేదా తగినంత పరిమాణంలో యాక్టివ్ ఇంగ్రేడియంట్ వేయడం లేదు. అంతేకాకుండా కేన్సర్, గుండె జబ్బు ట్రీట్‌మెంట్‌లో ఉపయోగించే మందులకు కూడా నకిలీవి తయారుచేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. కేన్సర్, గుండెజబ్బుల్లో ఉపయోగించే మందుల ధరలు ఎక్కువగా ఉంటాయి. పేషెంట్లు ఏళ్ల తరబడి వీటిని వాడాల్సి ఉంటుంది. దీంతో కేటుగాళ్లు వీటికి నకిలీలను తయారు చేసి తక్కువ ధర ఆశ చూపి పేషెంట్లకు అంటగడుతున్నారు. నకిలీ మందులురోగి ఆరోగ్యాన్ని తీవ్రప్రమాదంలో పడేస్తాయి. ఇవి వ్యాధినినయం చేయడంలో విఫలం కావడమేకాకుండా కాలక్రమేణా రోగికి వినాశకరమైన పరిణామాలు సృష్టిస్తాయి. ఆర్థికంగానూ నష్టాన్ని చేకూరుస్తాయి. కొత్త అనారోగ్య సమస్యలు కూడా వచ్చే



ప్రమాదం ఉంటుంది. నకిలీ ఔషధాలు అసలు మందులను పోలిఉంటాయి. దాదాపు ఒరిజనల్ ప్రొడక్ట్ తీరుగానే ప్యాకేజ్ చేస్తున్నారని, మెడిసిన్‌కు ల్యాబ్‌కు పంపించి టెస్ట్ చేస్తే తప్ప కొనిసార్లు నకిలీదని గుర్తించలేమని డిసిఎ అధికారులు చెబుతున్నారు. అయితే మందులు కొనేముందు ప్రతి ఒక్కరు ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి. దీర్ఘకాలిక రోగాలతో తరచూ మందులు వినియోగిస్తున్నట్లయితే గతంలో కొనుగోలు చేసిన మందులతో ప్యాకేజింగ్‌ను పోల్చుకోవాలి. పేర్లలో స్పెల్లింగ్స్‌ను కూడా జాగ్రత్తగా పరిశీలించాలి. తయారీ తేదీ, గడువు తేదీని తనిఖీ చేయాలి. పేరున్న కంపెనీల ఉత్పత్తులను మరీ చౌకగా అమ్ముతుంటే అది నకిలీ ఉత్పత్తి కావొచ్చని అనుమానించాలి. అంతేకాకుండా మెడికల్ షాపులో కొనుగోలు చేసిన మందుల బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలి. కేంద్రం ఔషధాలకు సంబంధించి 300బ్రాండ్ మెడిసిన్‌ను నోటిఫై చేసి, వాటికి బార్, క్యూఆర్ కోడ్‌ను ఇచ్చింది. ఆ బ్రాండ్స్ జాబితాను రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో ఉంచింది. అంతేకాకుండా మందులతో అనారోగ్య సమస్యలు, అలర్జీ, ఇతర దుష్ప్రభావాలు కనిపిస్తే వాటిని అనుమానించాలి. కాగా భారతదేశంలో 25 శాతం మందులు నకిలీ లేదా తక్కువ నాణ్యత ఉన్నవేనని 2022లో అసోచామ్ అధ్యయనం తేల్చింది. ప్రపంచంలో అమ్ముడవుతున్న కల్తీ మందుల్లో 35 శాతం ఇండియా నుంచి ఎగుమతి అయినవేనని భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య 2007లోనే కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది. వెబ్‌సైట్‌లు లేదా ఇతర ఇంటర్నెట్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల నుంచి మందులు కొనుగోలు చేయకపోవడమే శ్రేయస్కరమని నిపుణులు సూచిస్తున్నారు. కొన్నివెబ్‌సైట్లు భారీ డిస్కౌంట్లతో ఫార్మా ప్రొడక్టులను అమ్ముతుండగా ఇటువంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. తగిన టెంపరేచర్లో నిల్వచేయకపోవడం, రవాణా చేసేటప్పుడు తగినజాగ్రత్తలు తీసుకోకపోవడంతో మందుల సామర్థ్యం తగ్గవచ్చని చెబుతున్నారు. ఆర్‌ఎంపిలు, డ్రగ్ కంట్రోల్ అనుమతి లేని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా పేషెంట్లకు నకిలీ మందులను చేరవేస్తున్నట్లు గుర్తించారు. ఇందుకోసం వాట్సాప్ గ్రూపులను సైతం వినియోగించుకుంటున్నట్లు తెలుస్తున్నది. అయితే నకిలీ ఔషధాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలి. గడువు తీరిన ఔషధాలు అమ్మినా దగ్గరలో ఉన్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు కానీ లేదా టోల్‌ఫ్రీ నెంబర్‌కైనా ఫోన్ చేసి విషయాన్ని చెప్పాలి. ●

విజయవాడ వార్త





# జాతీయస్థాయిలో మెరిసిన తెలుగుతేజం

## -కెనరా బ్యాంకు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా రవికుమార్

అమరావతి, జూలై 11, ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయస్థాయిలో మరో తెలుగు తేజం తన ప్రతిభాపాటవాలతో తన సత్తా ఏంటో నిరూపించుకుంది. పదేళ్ల క్రితం త్రిపురాంతకం నుంచి బయలుదేరి గుల్బర్గా కెనరా బ్యాంకులో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన రవికుమార్‌కు ఉన్నత స్థానం లభించింది. సుమారు 50 వేల మంది సభ్యులు గల ఆఫీసర్స్ అసోసియేషన్‌లో ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ స్థాయికి ఎదిగారు. జనరల్ సెక్రటరీ అయ్యాక ఆఫీసర్స్ సౌలభ్యం కోసంఎన్నో పథకాలను కెనరా బ్యాంకు మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి అనుమతి తీసుకొచ్చారు. సుమారుగా ఇప్పటి వరకూ ఆఫీసర్స్ కమ్యూనిటీ బెనిఫిట్స్ కోసం 60 పథకాలను తీసుకొచ్చారు. ఆయన లోని నాయకత్వ లక్షణాలను, ఆఫీసర్స్ ఉన్నతి కోసం పాజిటివ్‌గా ఆలోచించే విధానం కారణంగా ఆయనకు ఎ1 బాక్‌లోని సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పదవి లభించింది. ఆయనకు వరించిన ఈ పదవిలో తెలుగువారిని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారు. ఈమేరకు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పలువురు ఆఫీసర్స్ ఆకాంక్షించారు.



## అంగన్‌వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే శ్రీరామ్‌కు వినతి

వత్సవాయి, జులై 11, ప్రభాతవార్త: కార్మికుల కోరికల దినోత్సవం రోజున ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కు అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఒక వినతిపత్రం ను సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాము అందచేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ కేంద్రలోనూ, రాష్ట్రంలోనూ గత ప్రభుత్వాలు అనుసరించిన కార్మిక ఉదోయగ, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు ఆయా తరగతుల ప్రజలపై తీవ్ర ప్రభావం చూపాయి అన్నారు. ఈ విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగిన పోరాటాలను పట్టించుకోని ప్రభుత్వాలకు ప్రజలు తమ తీర్పు ద్వారా బుద్ధి చెప్పారనీ పేర్కొన్నారు. ఎన్నికలు జరిగి నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ ప్రభుత్వాలు కూడా పాత విధానాలనే అనుసరించకుండా కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, రైతాంగ తదితర ప్రజానుకూల విధానాలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. గతంలో అనుసరించిన తిరోగమన విధానాలను విడనాడాలని కోరుతున్నది. ఎన్నికల అనంతరం లేబర్ కోడ్లను అమలు చెయ్యటానికి కేంద్రప్రభుత్వ సిద్ధపడుతున్నది. భారతీయ న్యాయ సంహిత పేరుతో నూతన క్రిమినల్ చట్టాలను అమలు చేయడానికి పూనుకున్నది అని తెలిపారు. అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి మధు కుమారి యూనియన్ నాయకుల లక్ష్మి జానమ్మ, లీలమణి, ఇందిరా, మేరీ, లత, లీల, భవాని, తదితరులు పాల్గొన్నారు.



## బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక

వీరులపాడు, జులై 11, ప్రభాతవార్త: వీరులపాడు మండల పరిధిలోని అల్లూరు బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ గ్రామ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరు బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా తిరుమల శెట్టి సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా తిరుమల శెట్టి ప్రసాద్, నాగూర్ వలి, ప్రధాన కార్యదర్శిగానవులూరి కృష్ణయ్య సహాయ కార్యదర్శులుగా నరాల అంజిరెడ్డి నండ్రు చిన్న బాబురావు కోశాధికారులుగా మాసినేని శ్రీనివాసరావు తుమ్మ సురేష్ రెడ్డి, కమిటీ సభ్యులుగా గుంతక సుధాకర్ రెడ్డి మారపాక పకీరయ్య మోగులూరు తర్నాచారి వెంకట కృష్ణారెడ్డి షేక్ మీరా సాహెబ్ నవులూరి లక్ష్మినారాయణ మారా భక్తుల రవి వీరిని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్టీఆర్ జిల్లాగౌరవ అధ్యక్షులు జి. హరికృష్ణ రెడ్డి గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు జి. హరి కృష్ణారెడ్డి ఇనపనుర్తి విజయ రావు లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు జీవనోపాధి కల్పించాలని ఇసుకను సక్రమమైన పద్ధతులలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ప్రభుత్వం అందించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీని పలువురు అభినందించారు. పలువురు భవన నిర్మాణ కార్మికులతో పాటు కంచికచర్ల యూనియన్ నాయకులు మద్రిపూడి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



## వాటర్ ట్యాంక్ ప్రారంభం

చందర్లపాడు, జులై 11, ప్రభాతవార్త: ప్రజల దాహార్తి తీర్చేందుకు అన్ని విధాల ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తెలియజేశారు. చందర్లపాడు మండల పరిధిలోని తొర్లపాడు గ్రామం నందు మంచినీటి నూతన వాటర్ ట్యాంకును ఎన్డీఏ కూటమి నేతలతో కలసి ఈ వాటర్ ట్యాంకును నందిగామ కాకాని నగర్‌లో గల టిడిపి పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే చేతులతో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ నూతన వాటర్ ట్యాంక్ ఎంతగానో దోహదపడుతుందని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ నూతన వాటర్ ట్యాంక్ నందు ఉన్న త్రాగునీరును గ్రామంలో నున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.



## గండేపల్లిలో సౌమ్య ప్రత్యేక పూజలు

కంచికచర్ల, జులై 11 ప్రభాతవార్త: కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో తెలుగుదేవం పార్టీ కార్యకర్తలు వాకాటి వరలక్ష్మి, బెల్లంకొండ కోటయ్య తదితరులు తంగిరాల సౌమ్య నందిగామ నియోజవకర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందితే గండేపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి గుడిలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లిస్తామని మొక్కులు మొక్కుకున్నారు. ఈరోజు గురువారం స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య గండేపల్లి గ్రామం విచ్చేసిన సందర్భంగా తెలుగుదేవం నేతలు గ్రామ నాయకుల సమక్షంలో మొక్కును చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మందడపు రామకృష్ణ కట్టంనేని రామ్మోహన్ రావు, బాల భద్రారెడ్డి, బొక్క దేవానందం, నరేంద్ర, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.



## శాంసంగ్ నూతన ఉత్పాదనలు

విజయవాడ, జూలై 11, ప్రభాతవార్త : ప్యారిస్‌లో జరిగిన గెలాక్సీ అన్‌ప్యాక్డ్ కార్యక్రమంలో గెలాక్సీ బడ్స్ 3, గెలాక్సీ బడ్స్ 3 ప్రో, గెలాక్సీ జడ్‌ఫోల్డర్, గెలాకీ జెడ్ ఫ్లిప్ 6ని మార్కెట్లోకి ఆవిష్కరించినట్లు శాంసంగ్ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త గెలాక్సీ జడ్‌సిరీస్ పరిచయంతో ఫారమ్ ఫ్యాక్టర్‌ను ఉపయోగించడం ద్వారా వినూత్నమైన మొబైల్ అనుభవాలను అందించడం ద్వారా ఏఐ తదుపరి అధ్యాయాన్ని ఆరంభించిందన్నారు.

## టీడీ జనార్ధన్‌కు అనంత శేషస్థాపన ఆహ్వానం



వత్సవాయి, జులై 11, ప్రభాతవార్త: హరే కృష్ణ గోకుల క్షేత్రం వారిచే శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న అనంత శేష స్థాపనకు రావలసిందిగా ఈ క్షేత్ర సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధనుకు అందజేశారు. వీరు పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీ జనార్ధన్ కలుసుకొని ఈ ఆహ్వాన పత్రాన్ని అందించారు.

## జ్యువెలరీ ఎమినెన్స్ అవార్డులు

విజయవాడ, జూలై 11, ప్రభాతవార్త: జైపూర్‌లో జరిగిన జ్యువెలరీ ఎమినెన్స్ అవార్డు 2024లో రెండు ప్రతిష్టాత్మక అవార్డులను కీర్తిలాల్స్ గెలుచుకుంది. ఈ బ్రాండ్ అక్కడ జెమ్‌ఫీల్డ్స్ కలర్ స్టోన్ బ్రైడల్ జ్యువెలరీ, ఇంకా డైమండ్ బేంగిల్, బ్రేస్లెట్ అవార్డులను అందుకుంది. ఈసందర్భంగా కీర్తిలాల్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ మాట్లాడారు. బ్రాండ్‌కు ఆభరణాల రూపకల్పనలో నవీకరణ, సృజనాత్మకత, శ్రేష్టతలపట్ల ఉన్న నిబద్ధతకు గానూ ఈ అవార్డులు గుర్తింపుగా నిలుస్తాయని తెలిపారు. కీర్తిలాల్స్ సాధించిన ఈ విజయం, సాంప్రదాయం ఆధునికతల మేలు కలయికతో విశిష్టమైన ఆభరణాలను రూపుదిద్దటంలో ప్రత్యేకతను ఎత్తిచూపుతుందన్నారు. ఆభరణాల విషయంలో మరోసారి దృఢపరుకుంటూ పరిశ్రమ సారధిగా కీర్తిలాల్స్ తన స్థానాన్ని పదిలపరచుకుందని ఆయన వ్యాఖ్యానించారు.



### వైద్య పరికరాల తయారీలో గ్లోబల్ హబ్‌గా

# విశాఖ మెడ్‌టెక్ జోన్

అమరావతి, జులై 11, ప్రభాతవార్త ప్రతినిధి: గ్లోబల్ హబ్‌గా విశాఖపట్నం మెడ్ టెక్ జోన్ తయారవుతుందని సిఎం చంద్రబాబునాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపిని వైద్య రంగంలో మొదటిస్థానంలో నిలపాలన్న ఉద్దేశ్యంతోనే తమ హయాంలో మెడ్‌టెక్ జోన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మెడ్‌జోన్ ప్రతినిధులు, సిబ్బందితో గురువారం చంద్రబాబు సమావేశమయ్యారు.

**-గత ప్రభుత్వం మెడ్‌టెక్ జోన్‌కు సహాయ నిరాకరణ చేసినా నిలబడింది**

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సాయం అందిస్తాం**

**-విశాఖ మెడ్ టెక్ జోన్ ప్రతినిధుల సమావేశంలో సిఎం చంద్రబాబునాయుడు**



ఈసందర్భంగా మెడ్‌టక్ జోన్‌లో మరో రెండు కంపెనీలను సిఎం ప్రారంభించారు. అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడారు. గతంలో వైద్య పరికరాల కోసం మెడ్‌టెక్ జోన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన వచ్చినపుడు అది అసాధ్యం అని చాలా మంది అన్నారని, కానీ ఇపుడు మెడ్ టెక్ జోన్ సాధిస్తున్న విజయాలనుచూస్తే చాలా ఆనందంగా ఉందని అన్నారు. 2019లో ప్రభుత్వం మారటంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాని, దీంతో పెట్టుబడులు పెట్టేందుకు కూడా చాలా మంది ఆసక్తి చూపలేదన్నారు. ఎన్ని ఇబ్బందులుఎదురైనా పట్టుదలతో సంస్థ ప్రతినిధులు ముందుకు నడిపించారని అన్నారు. యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సిఎం చంద్రబాబు అన్నారు. 1999లో తాను రరెండో సారి ముఖ్యమంత్రి అయ్యాక బయోటెక్నాలజీకి శ్రీకారం చుట్టానని, బయో టెక్నాలజీ పార్క్‌కు 2వేల ఎకరాలు స్థలం కేటాయించానని గుర్తుచేశారు. ఇపుడు అక్కడ 700 విభాగాల్లో 30 వేలమంది పనిచేస్తున్నారని తెలిపారు. భారత్ బయోటెక్ తయారు చేసిన వ్యాక్సిన్‌తో దేశాన్ని కాపాడుకోగలిగామని చెప్పారు. అక్కడ తయారైన వ్యాక్సిన్‌ను మన ప్రధాని మోడీ ఇతర దేశాలకు అందించారని అన్నారు. 3వ సారి సిఎం అయ్యాక విశాఖలో శర్మ నాయకత్వంలో మెడ్ టెక్ జోన్‌ఏర్పాటుకు ముందుకొచ్చామని ఆయన గుర్తుచేశారు..



## చివరి ఆయకట్టువరకు పంటలకు సాగునీరు: ఎమ్మెల్యే సౌమ్య

కంచికచర్ల, జులై 11, ప్రభాతవార్త: రైతన్నల శ్రేయస్సే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన ఏజెండాని నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. కంచికచర్ల మండల పరిధిలోని చెవిటికల్లు గని ఆత్కూరు పంపింగ్ స్కీములను ఎమ్మెల్యే చేతులతో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులు సాగు చేసుకునేందుకు పంటలకు పుష్కలంగా నీరు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతన్నలకు ఎల్లవేళలా అండగా ఉండటమే కాకా వాళ్ల సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సౌమ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు కోగంటి విష్ణు గోగుల గుంట రామకృష్ణ మోర కొండ ఏడుకొండలు గుత్తారత్నం గని ఆత్కూరు సర్పంచ్ షేక్ ఇబ్రహీం ఎంపిటీసీ సభ్యులు వెంపరాల వెంకటేశ్వరావు స్కీం అధ్యక్షులు ఉపాధ్యక్షులు కోపూరి చంద్రశేఖర్ వెంపరాల అచ్చయ్య ఉపాధ్యక్షులు గోగుల గుంట రవికుమార్, నాగార్జున రావు భాస్కర్ రావు గుదే నరేష్ మందడపు వాసు వెలగలేటి శ్రీనివాసరావు బోడియ్య టిడిపి కార్యకర్తలు నాయకులుతో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



## స్వరాజ్ పడ్డింగ్ సొల్యూషన్స్

విజయవాడ, జూలై 11, ప్రభాతవార్త : మాగాణి నేలల్లో జరిగే సాగులో తలెత్తే సవాళ్లను సమగ్రమైన పడ్డింగ్ సొల్యూషన్స్‌ను అందిస్తున్నట్లు మహీంద్ర గ్రూప్ భాగస్వామి స్వరాజ్ ట్రాక్టర్స్ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. స్వరాజ్ 843 ఎఫ్ఎం, 742 ఎక్స్, 744 ఎఫ్ఎస్ఇ, స్వరాజ్ 855 ఎస్ఇ అనే స ్వరాజ్ మోడల్స్‌లో అధునాతన ఫీచర్లు పొందుపరిచామన్నారు.

## ఫొటోగ్రాఫర్ల నిధులను వెంటనే విడుదల చేయాలి

నందిగామ, జులై 11, ప్రభాతవార్త: ఫోటోగ్రార్ల మిగిలి ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ నందిగామ నియోజకవర్గ ఫోటోగ్రాఫరర్ల సంఘ నాయకులు గురువారం నందిగామ రెవిన్యూ అధికారి ఏ రవీంద్ర రావుకు తాసిల్దారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో జరిగే సంఘటనలను చిత్రీకరణ చేసేందుకు గానూ దాదాపు 20 మంది వరకు ప్రైవేట్ వీడియో గ్రాఫర్లను కాంట్రాక్టు పద్ధతిలో స్థానిక ఎన్నికల అధికారులు నియమించడం జరిగింది. ఐతే వీరికి మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ కింద కమీషన్ విడుదల చేసిన 5 లక్షల రూపాలయలపై చిలుకగా విడుదల చేయగా మిగిలిన మొత్తం షుమారు 14 లక్షల రూపాలయ వరకు రావాల్సి ఉండగా నేటికి కమిషన్ ఈ నిధులను విడుదల చేయకపోవడం పై స్థానిక ఆర్డీవో ఎంఆర్ఓ వీడియో గ్రాఫర్స్ తో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బడ్జెట్ విడుదల అవ్వకపోవడం కారణంగా చెల్లింపులు జరపలేకపోయామని బడ్జెట్ విడుదల కాగానే నిధులను తమకు తప్పక జమచేస్తామని వారు తెలపడం జరిగినది. పలువురు వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.



## లింగాలలో టిడి జనార్ధన్ పర్యటన

వత్సవాయి, జులై 11, ప్రభాతవార్త: మండలంలోని తన గ్రామమైన లింగాల గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ పర్యటించారు. తాను దత్తత తీసుకున్న లింగాల, రంగవల్లి, పోచవరం గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత అధికారుల సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఈ గ్రామల్లో ఉన్న ఇండ్లు ఇండ్లస్థలాల పెండింగ్ గురించి ఆరా తీశారు. గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తొలగించిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ గ్రామల్లో ఉన్న పెన్షన్ల సమస్యపై చర్చించారు. తరువాత విద్యుత్ సమస్యపై మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ కు ఇస్తున్న విద్యుత్ సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. పోలంపల్లి మునేటి ప్రాజెక్టు వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను ఖమ్మం జిల్లాలోని కొందరు రైతులు ఆపేయాలన్న విషయం తెలుసుకున్న జనార్ధన్ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనతో మాట్లాడారు. ఇంకా ఈ సమావేశంలో తాగునీరు, సాగునీరు, డ్రైనేజీ తదితర అంశాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్లా విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు వేముల శివ, మాజీ సర్పంచ్ తొండపు జగన్ మోహన్ రావు, దేశం పార్టీ నాయకులు మల్లెల గాంధీ, పెద్ది రామారావు, యార్లగడ్డ విశ్వనాథం, పొన్న బాలాజీ, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## కౌలురైతు కార్డులకు దరఖాస్తులు

తిరువూరు, జులై 11, ప్రభాతవార్త : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి పి.పద్మ వరు నారుమడిలో ఊద నివారణకు ఎకరా నారుమడికి బ్యూటాక్లోర్ లేదా బెంథియో కార్బ్ 1.5 లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 7,8 రోజులలో మడిలో నీటిని తీసివేసి పిచికారి చేయాలి లేదా విత్తిన 14, 15 రోజులపుడు సైహలో పాప్ బ్యూటైల్ 10% 400 మిలీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే పంటను కౌలుకు సాగుచేసే రైతులు తప్పనిసరిగా కౌలు రైతు కార్డులు తీసుకోవాలని కోరారు. లక్ష్మీపురం విఆర్వో లోకేష్ కౌలు రైతు కార్డు కావలసిన రైతులు అప్లికేషన్‌లో భూ యజమాని సంతకంతో పాటు భూమి యజమాని ఆధార్, పాస్‌బుక్ జిరాక్స్‌లు, కౌలు రైతు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు-2, ఆధార్ జిరాక్స్ తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు కె శాంతకుమారి, రైతులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించి.. ప్రాణ రక్షణ పొందండి: సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం

నందిగామ, జులై 11, ప్రభాతవార్త: వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని సివిల్ జడ్జ్ లక్ష్మిరాజ్యం పేర్కొన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యాసాగర్ ఆధ్వర్యంలో నందిగామ పట్టణ పరిదిలోని కమ్మ కళ్యాణ మండపం నందు హెల్మెట్ పై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కర్యాక్రమము ముఖ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ గేట్స్ లక్ష్మి రాజ్యం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ రియాజ్ పట్టణ సిఐ హనీష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మిరాజ్యం మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చునని ఆమె సూచించారు. సివిల్ జడ్జ్ రియాజ్ మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరికీ కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. వాడికి క్లాస్ వచ్చింది. పట్టణ సీఐ హనీష్ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని రోడ్డు ప్రమాదాలనుండి ప్రాణాన్ని రక్షించుకొనుటకు హెల్మెట్ ధరించాలని రోడ్డు ప్రమాదాలనుండి ప్రాణాన్ని రక్షించుకొనుటకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు సిఐ హనీష్ వివరించారు. హెల్మెట్ ధరించండి ప్రమాదం సమయంలో ప్రాణ రక్షణ పొందండి మీపై ఆధారపడ్డ మీ కుటుంబానికి అండగా నిలవండి అని సీఐ హనీష్ తెలిపారు. ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ సుందర్ మాట్లాడుతూ వాహనదారుడు కి ప్రతి ఒక్కరికి 18 సంవత్సరాలు నిండి ఉండాలని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని బండికి సంబంధించిన సి బుక్ ఇన్సూరెన్స్ ఎల్లవేళలా ఫోర్సులో ఉండాలన్నారు. ఈ కర్యాక్రమంలో ఎస్పై పండు దొర న్యాయవాదులు సుధీర్ ఎక్కిరాల రవికుమార్ కొమ్మినేని మల్లేశ్వరరావు సీనియర్ విద్యార్థులు వాహనదారులలో పాటు పలువురు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నేడు జంపని షరీఫ్‌లో జెండా గంధ మహోత్సవం

అమరావతి, జులై 11, ప్రభాతవార్త: హుజూర్ హజరత్ ఖాదర్షా ఖాదర్ ఔలియా వారి ఆధ్యాత్మిక వారసులు, అన్నదాత నఖీబుల్ ఔలియా పీర్ ఓ ముర్షిద్ హుజూర్ హజరత్ సూఫీముహమ్మద్ అతావుల్లా షరీఫ్‌షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా వారి దివ్య ఆశీస్సులతో గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం జంపని ఎఎబిఎస్‌టి దర్బార్‌లో హజరత్ బాబా ఫరీదుద్దీన్ గంజ్ షకర్ (రెహ ్మతుల్లా అలైహి) వారి జండా గంద మహోత్సవాన్ని మరియు లంగర్ షరీఫ్ కార్యక్రమాన్ని చైర్మన్ అతా మొహమ్మద్ ఖ్వాజా నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ (అతా నిజాంబాబా) ఈ నెల 12న శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గురువారం మీడియాకు తెలిపారు. ఈ జెండా గంధ మహోత్సవం లంగర్ షరీఫ్ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా భారతదేశం నలుమూలల నుండి కులమతాలకతీతంగా బాబా వారి భక్తులు వేలాదిగా పాల్గొంటారని అతా నిజాంబాబా తెలిపారు. భారతదేశం భిన్న సంస్కృతి సాంప్రదాయాలకు నెలవని భారతదేశంలో జన్మించి భారతదేశంలో ఖననం కావడం గొప్ప పుణ్యకార్యమని గర్వకారణమని పేర్కొన్నారు.





## టాటా నుండి తొలి టూరిజం ఇండెక్స్ ఫండ్

విజయవాడ, జూలై 11, ప్రభాతవార్త : మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో అగ్రగామి అయిన టాటా అసెట్ మేనేజ్‌మెంట్‌కంపెనీ తాజాగా దేశీయంగా తొలి టూరిజం ఇండెక ్స ఫండ్‌ను ఆవిష్కరించినట్లు టాటా ఎసెట్ మేనేజ్‌మెంట్ ఛీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆనంద్‌వరదరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. నిఫ్టీ 500లోని కంపెనీలు ఇందులో భాగంగా వుంటాయన్నారు. ఇండెక ్సకు టాటా నిఫ్టీఇండియా టూరిజం ఇండెక్స్ ఫండ్ అనుగుణంగా వుంటుందన్నారు. దేశీయంగా ట్రావెల్, టూరిజం, హాస్పిటాలిటీ రంగాల్లో వేగంగా ఎదుగుతున్న కంపెనీల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అవకాశాలుకల్పించేలా ఈ ఓపెన్ ఎండెడ్ ఇండెక్స్ ఫండ్ తీర్చిదిద్దామన్నారు. ఈ సూచీలోని కంపెనీలు తమ విభాగాల్లో అ గ్ర గా మ ు లు గా వున్నాయన్నారు. అలాగే పెరు గుతున్న డిస్పోజబుల్ ఆదాయ స్థాయిలు, మారుతున్న భారతీయ వినియోగదారుల అ భి ర ు చ ు లు,

వార్త CLASSIFIEDS వార్త

ANNOUNCEMENT

★ LOST my Passport (S5059302) around (Panja Center) on (25-06-2024/4:30 PM). If (Found/Seen) Please Contact: 9490741444.

(Ro.No.14905)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

july 12MN 6 PG-GNT.qxd:july 12MN 6 PG-GNT.qxd 01/01/01 6:56 AM Page 1



# ప్రజలను ఆదుకోవడంలో ఉన్న తృప్తి మరొకటి లేదు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జులై11, ప్రభాతవార్త: ఎంత సంపాదించినా ప్రజాసేవతో ప్రజలను ఆదుకోవడంలో ఉన్న తృప్తిని మించినది ఏమీలేదని మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ కన్వెన్షన్ సెంటర్‌లో పండరీపురం రోటరిక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార సభలో ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన శరత్‌కుమార్ శాస్త్రి, కొల్లా




వెంకటసుబ్బారావు, కోశాధికారి జంపని శ్రీనివాసరావు, వారి కార్యవర్గ సభ్యులకు ప్రత్తిపాటి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్తిపాటి బ్యాగ్‌లు, పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో మనల్ని ప్రత్యేకంగా నిలబెట్టేవి సేవా




కార్యక్రమాలే అని తెలిపారు. రాజకీయంగా కావచ్చు, రోటరి, లయన్స్‌క్లబ్‌ల ద్వారా ఆర్థికంగా స్థిరపడినవారు, ఆర్థికంగా వెనుకబడిన సమా జానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రోటరిక్లబ్‌ల తరుపున చిలకలూరిపేటలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, వారందరికి అభినందనలు తెలియచేశారు. గ్రామీణ ప్రాంతాలలో పేద కుటుంబాలనుంచి, వ్యవసాయ కుటుంబాలనుంచి వచ్చేటటువంటి పేదలకు ఎంత చేసినా తక్కువేనని ప్రత్తిపాటి అన్నారు. ఆర్థికంగా స్థిరపడిన వారితో పాటు ఆర్థికంగా ఎదుగుతున్నవారంతా నిండు మనసుతో ముందుకు వచ్చి చేయూతనిస్తే అంతకుమించిన ఆత్మసంతృప్తి మరొకటి లేదన్నారు. దాతల సహకారంతో పేదలు, విద్యార్థులకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రోటరి గవర్నర్ కె శరత్‌చౌదరి, మాజీ గవర్నర్ ఎ ఆర్ ప్రభాకర్, క్లబ్ అధ్యక్షులు శరత్‌కుమార్ శాస్త్రి, క్లబ్ సభ్యులు ప్రత్తిపాటిని ఘనంగా సత్కరించారు. రోటరి డైరక్టర్లు కొల్లా సింగారావు, అలంగార్ మోహన్, కెఎస్ఆర్‌ఎపి రాజు, లింగయ్య చౌదరి, దివ్వెల సుబ్రహ్మణ్యం, ఎస్ దినేష్‌రెడ్డి, డిప్యూటి గవర్నర్ పి శివరంజిని, డి శివనాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## రైతు బజార్‌లో రాయితీపై కందిపప్పు, బియ్యం కౌంటర్ల ప్రారంభం

చిలకలూరిపేట, జులై11, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఐదేళ్ల వైకాపా పాలనతో అడ్డూ, అదుపు లేకుండా పెరిగిపోయిన ధరలు తగ్గించి పేదల ప్రజలకు సాధ్యమైనంగా ఊరట కల్గించాలన్నాదే ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి



పుల్లారావు తెలిపారు. ఈ మేరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెలలో నిలబెట్టుకుని ప్రజాప్రభుత్వం అని నిరూపించుకుంటున్నామన్నారు. గురువారం పట్టణంలో రైతుబజార్‌లో రాయితీపై కందిపప్పు, బియ్యం విక్రయాలను జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుతో కలిసి ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యావసర ధరలపై ఎన్నికల్లో చంద్రబాబు చెప్పిన మాట మేరకే భాగంగా బహిరంగ మార్కెట్‌లో రూ 180 ఉన్న కందిపప్పును రూ160కే విక్రయిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా నాణ్యమైన స్టీమ్‌డ్ రైస్ బిపిటి, సోనామసూరి కిలో రూ49కు, ముడిబియ్యం కిలో రూ48కు ప్రత్యేక కౌంటర్ ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్కరికి 5 కిలోల బియ్యం, కిలో కందిపప్పు ఇస్తారని, ప్రజలంతాఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి పేదకు 3పూటల కడుపునిండా అన్నం పెట్టాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పం అని అందులో భాగంగా కూటమి ప్రభుత్వం వచ్చిన నెలలోనే 10రకాల సమస్యలు పరిష్కరించడంతో పాటు పలు హామీలను అమలుచేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కందిపప్పు, బియ్యం నిర్ణయించిన దరలకే విక్రయించాలని అందుకు భిన్నంగా జరిగితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ మార్కెట్ ధరలకంటే కందిపప్పు, బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధరల నియంత్రణ కోసం ఎంపిక చేసిన రైతుబజార్లలో కందిపప్పు, బియ్యం విక్రయకేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. బయట మార్కెట్‌లో పోల్చుకుంటే మంచి నాణ్యమైన కందిపప్పు, బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వీటి ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.

## డాక్టర్ కందిమళ్ల జయమ్మకు జాతీయ పురస్కారం

చిలకలూరిపేట, జులై11, ప్రభాతవార్త: ఒయాసిస్ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు, చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చిలకలూరిపేట మాజీ అధ్యక్షురాలు, చిలకలూరిపేట రోటరిక్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలిగా పనిచేసిన డాక్టర్ కందిమళ్ల జయమ్మ 53 సంవత్సరాలుగా ఈ సేవా సంస్థలలో, ప్రజా ప్రతినిధిగా, సమాజానికి ఆమె చేసిన సేవలను గుర్తించిన జాతీయ మెడికల్ అసోసియేషన్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డుకు డాక్టర్ కందిమళ్ల



జయమ్మను ఎంపిక చేసింది. ఈ అవార్డును ఇటీవల ఢిల్లీలో ఐయంఎ భవనంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ నాయకుల చేతులమీదుగా డాక్టర్ జయమ్మ అందుకుంది. చిలకలూరిపేట పట్టణంలో 1971వ సంవత్సరంలో డాక్టర్ జయమ్మ వైద్యవృత్తిని ప్రారంభించారు. కొద్ది కాలంలోనే హస్తవాసిగల డాక్టర్‌గా, నియోజకవర్గ పరిధిలోని పేదలకు తక్కువ ఫీజులతో వైద్యం చేస్తూ పేదల డాక్టర్‌గా పేరు గడించారు. 1989 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధినేత డాక్టర్ ఎన్‌టి రామారావు జయమ్మ పేదలకు చేస్తున్న సేవలను గుర్తించి చిలకలూరిపేట నియోజకవర్గంనుంచి టిడిపి టికెట్ ఇచ్చి శాసనసభ అభ్యర్థిగా ప్రకటించారు. ఆ ఎన్నికలలో డాక్టర్ జయమ్మ శాసనసభ్యురాలిగా గెలిచి నియోజకవర్గ పరిధిలో 5 సంవత్సరాల కాలంలో 1000కి పైగా పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులను ఉచితంగా అందచేశారు. 1989వ సంవత్సరంలోనే ఐయంఎ అధ్యక్షురాలిగా పనిచేశారు. 1992 వ సంవత్సరంలో చిలకలూరిపేట రోటరిక్లబ్ తొలి మహిళా అధ్యక్షురాలిగా పనిచేసి పేదలకు ఉత్తమ సేవలనుం అందించిన ఉత్తమ అధ్యక్షురాలిగా అవార్డును గెలుచుకున్నారు. 2006వ సంవత్సరంలో ఒయాసిస్ అనే స్వచ్ఛంద సేవాసంస్థను 11మంది మహిళా సభ్యులతో ప్రారంభించి నేడు 170మంది సభ్యులతో 18 సంవత్సరాలుగా గుంటూరు, ప్రకాశం జిల్లాలలో పేద ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, విద్యార్థులకు తమ సేవా కార్యక్రమాల ద్వారా విశేష సేవలు అందిస్తూ వస్తున్నారు. ఒయాసిస్ ద్వారా మహిళలకు టైలరింగ్ సెంటర్ ఏర్పాటుచేసి ఉచితంగా శిక్షణ ఇవ్వడం, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేయడం, మహిళలకు ఉచిత వైద్య శిబిరాలతో పాటు ప్రత్యేకంగా క్యాన్సర్ డిటెక్షన్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం చేస్తున్నారు. ఇప్పటివరకు డాక్టర్ జయమ్మ ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా అందుకున్నారు. అదే విధంగా సేవా రత్న అవార్డు, వాగ్దేవి పురస్కారం అందుకున్నారు. డాక్టర్ జయమ్మ ఈ అవార్డు అందుకోవడం పట్ల ఒయాసిస్, రోటరిక్లబ్, ఐయంఎ సభ్యులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియచేశారు.

## వెంకటరాయ శ్రీధర్ ఫౌండేషన్, రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వీల్‌చైర్లు అందజేత



చిలకలూరిపేట, జులై 11, ప్రభాతవార్త: వెంకటరాయ శ్రీధర్ ఫౌండేషన్, చిలకలూరిపేట రోటరిక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలోని సంతరావూరు గ్రామంలో గురువారం ముగ్గురికి వీల్ చైర్లను సంస్థల సభ్యులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరాయ శ్రీధర్ ఫౌండేషన్ కన్వీనర్ తోటకూర వేంకటనారాయణ, చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్షులు కాపు వెంకట్రావు, డైరక్టర్ హరిదాసుల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



# జలజీవన్ మిషన్‌తో ప్రతి గడపకు త్రాగునీరు : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

నరసరావుపేట, జూలై 11 ప్రభాతవార్త : జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి గడపకు త్రాగునీరు తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.



గురువారం మండలంలోని యల్లమంద గ్రామంలో రూ.39.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న మంచినీటి పథకానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కోటప్పకొండలో రూ.3.93 కోట్లతో పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యక్కలవారిపాలెం, కొండకావూరు, కట్టుబడివారిపాలెం, మోపిదేవివారిపాలెం గ్రామాలలో ప్రతి ఇంటికి కుళాయిలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల్లో హామీలు ఇచ్చి మోసం చేశాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే ప్రతి ఇంటికి కుళాయిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, కడియాల రమేష్, తాండవ కృష్ణ, మహీపతి లక్ష్మికుమార్, ముప్పాళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీలను కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి

నరసరావుపేట, జూలై 11 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్



గురువారం జిల్లా అధికారులను కలిశారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో పాటు ఎస్పీ మల్లికా గార్గ్‌ను మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు. ఎస్పీ, కలెక్టర్లకు శాలువాలు, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పల్నాడు జిల్లాలో అమలు చేసేందుకు అధికారుల సహకారం ఎంతో అవసరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు జిల్లా ప్రజలకు సంబంధించి శాంతిభద్రతా చర్యలను అమలు చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో కొమ్మాలపాటి శ్రీధర్‌తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రొంపిచర్లలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన

రొంపిచర్ల, జూలై 11 ప్రభాతవార్త : రొంపిచర్ల మండలంలో గురువారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. విప్పర్ల గ్రామానికి చెందిన తుమ్మలచెరువు ఖాదర్‌బాషా తండ్రి



వలి మృతిచెందడం పట్ల గోపిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామస్తులతో కొద్దిసేపు మాట్లాడారు. అదే విధంగా అన్నవరం గ్రామంలో ఆయన పర్యటించారు. గత కొన్ని రోజులుగా భుజం నొప్పితో బాధపడుతూ ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పచ్చవ రవీంద్రబాబును ఆయన పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి వెంట పార్టీ నాయకులు కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, చిన్నకోటిరెడ్డి, పొనుగోటి వెంకట్రావు, షేక్.ఖాదర్‌బాషా తదితరులు ఉన్నారు.

## విద్య, వైద్యంలో మెరుగైన కార్యక్రమాలు : అరవింద్‌బాబు

నరసరావుపేట టౌన్, జూలై 11 ప్రభాతవార్త : విద్య, వైద్యం విషయంలో మెరుగైన కార్యక్రమాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ప్రతి పేదవానికి మెరుగైన విద్య, నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. గురువారం కోటప్పకొండ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను ఎమ్మెల్యే అరవింద్‌బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేవారంతా పేదలు అన్నారు. వారికి వైద్యం అందించే విషయంలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోమన్నారు. ఆసుపత్రిలో వైద్యులతో పాటు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను, శాఖలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఖచ్చితంగా ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలలో ఎటువంటి లోపాలను సహించబోదని స్పష్టం చేశారు.

## పమిడిపాడులో శ్రీదత్త హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం

నకరికల్లు, జూలై 11 ప్రభాతవార్త : నరసరావుపేట మండలంలోని పమిడిపాడు గ్రామంలో శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యసేవలను తాము అందిస్తున్నామన్నారు. ఇటువంటి శిబిరాలు గ్రామాలలో నిర్వహించడం ద్వారా ఆయా గ్రామాలలోని వారికి మేలు జరుగుతుందన్నారు. ఈవినింగ్ హెల్త్ క్యాంప్‌లను నిర్వహించి గుండె, కిడ్నీ, మెదడు, వెన్నెముక, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధులు, బిపి, షుగర్, స్త్రీలకు సంబంధించిన వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి 150 మంది హాజరయ్యారని, వారికి షుగర్, ఇసిజి పరీక్షలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చల్లా వెంకటేశ్వరరావు, డాక్టర్ శాంతిశ్రీ, సైదా, ఫరుక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కడప - కర్నూలు క్రికెట్ జట్ల మధ్య పోటీలు

నరసరావుపేట, జూలై 11 ప్రభాతవార్త : పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో గురువారం క్రికెట్ పోటీలు జరిగాయి. కడప – కర్నూలు జట్ల మధ్య జరిగిన పోటీలలో కర్నూలు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో 198 పరుగులను చేసి ఆలౌట్ అయ్యింది. ఆ జట్టులోని రోహిత్ 53 పరుగులు చేశారు. అదే విధంగా ప్రత్యర్థి కడప జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 136 పరుగులను చేసింది. జి.వి.సాయి 52 పరుగులను అత్యధికంగా చేశారు. కర్నూలుకు చెందిన మోహిత్ ఐదు వికెట్లు తీశారు. కర్నూలు తమ రెండవ ఇన్నింగ్స్‌ను ఎనిమిది వికెట్ల నష్టానికి 117 పరుగులను చేసింది. పోటీలను ఏసిఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ ఇన్‌ఛార్జి ఎన్.సీతాపతిరావులు పర్యవేక్షించారు.

## నుదురుపాడులో 'శకుంతల' ఉచిత వైద్య శిబిరం

నరసరావుపేట టౌన్, జూలై 11 ప్రభాతవార్త : శకుంతల హాస్పటల్ ఆధ్వర్యంలో నుదురుపాడు, కండ్రిక, వేమవరం గ్రామాలలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ పి.ఎన్.దత్తు, డాక్టర్ ఐలా శ్రీనివాస్, సిబ్బంది ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. క్యాంప్‌కు 102 మంది రోగులు హాజరయ్యారు. వారికి డాక్టర్ ఐలా శ్రీనివాస్, డాక్టర్ పి.ఎన్.దత్తులు వైద్యసేవలను అందించారు. పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు, వైద్య సలహాలు అందజేశారు. శకుంతల హాస్పటల్ ఆధ్వర్యంలో అందిస్తున్న వైద్యసేవల వివరాలను తెలియజేశారు. విష జ్వరాలు, పాయిజన్, కామెర్లు, గ్యాస్, పొరపాటున కడుపులోకి మింగిన వస్తువులు, 24 గంటల కడుపునొప్పి, హెర్నియా, ఎండోస్కోపి తదితర వైద్యసేవలు శకుంతల వైద్యశాలలో అందిస్తున్నట్లు తెలియజేశారు.

## ఆ పత్రికది బాధ్యతారాహిత్యం: ఎమ్మెల్యే జీ.వీ



వినుకొండ, జులై11, ప్రభాతవార్త: విశాఖ స్టీల్ ఫ్లాంట్‌పై ఆంగ్ల పత్రిక ప్రచురించినకథనంపై వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు బుధవారం స ్పందించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కథనాలు రాయడం సరికాదన్నారు. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు కథనాలు ప్రచురించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తన పూర్వ వైభవం తిరిగి పొందేలా ఎన్డీయే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదన్నారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిసేందుకు ఆ పత్రిక నీలి మీడియా పక్షాన చేరిందని మండిపడ్డారు. తప్పుడు సమాచారం ప్రచారం చేయడంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## శివశక్తి ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరాలు



నూజెండ్ల, జులై11, ప్రభాతవార్త: శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర ్యంలో మండలంలోని ఐనవోలు, పెద్దారం, పాతచెరుకుంపాలెం, కొత్త జెడ్డావారి పాలెం, భూమయ ్యపాలెం, చింతల చెరువు, మృత్యుంజాపురం, పాత నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. 1318 మంది వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోగా 351 మంది కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. వీరికి ఈ నెల 14న వినుకొండ పట్టణంలోని జూనియర్ కాలేజి మైదానంలో నిర్వహించబోయే మెగా కంటి వైద్య శిబిరంలో తదుపరి పరీక్షలు నిర్వహించి గుంటూరు పెదకాకాని శంకర్ ఆసుపత్రికి పంపి ఫౌండేషన్ తరుపున ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని ఫౌండేషన్ మేనేజర్ జీ.వీ రమణారావు తెలిపారు.

## స్వామి వివేకానంద బాలవికాస కేంద్రం ప్రారంభం



మాచర్ల, జూలై 11 ప్రభాతవార్తః స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన మాచర్ల పట్టణంలో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద స్టూడెంట్ హోంలో గురువారం బాలవికాస్ కేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ ఎండి డాక్టర్ గుర్రం కృష్ణారెడ్డి, అల్లం ప్రతాపరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం బాలవికాస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే నైతిక, ఆధ్యాత్మికల విలువలు పెంపొందించడం అభినందనీయమన్నారు. ప్రతి రోజు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు బాలవికాస్ కేంద్రాన్ని నిర్వహించడ ఆనందంగా ఉందన్నారు. చిన్నారుల్లో విద్యతోపాటు క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించాలంటే బాలవికాస్ కేంద్రాలు ఎంతో అవసరమన్నారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు. అనంతరం చిన్నారులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, పలకలు పపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం ముత్యాల పాపిరెడ్డి, ఆజాద్ నగర్ స్కూల్ హెచ్‌ఎం ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## బాలురోన్నత పాఠశాలలో ప్లేట్లు పంపిణీ



మాచర్ల, జూలై 11 ప్రభాతవార్తః పట్టణంలోని జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠశాలలో గురువారం మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచర్ల వాసు ప్లేట్లు అందజేశారు. 100 మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రాజు, హెచ్‌ఎం రామారావు, గంగాధరబాబు, విల్సన్, కృష్ణ, కొండలు, సక్రు, సుబ్బారావు, సునీత, స్వర్ణలత, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల చేతికే కాస్మోటిక్స్

### కొనుగోలు చేసి ఇచ్చేందుకు చర్యలు: -ప్రణాళిక సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

రెంటచింతల, జూలై 11 ప్రభాతవార్తః సంక్షేమ పాఠశాల విద్యార్థులు కాస్మోటిక్స్ లేక ఇబ్బందుల పడుతున్నారు. ప్రభుత్వమే విద్యార్థులకు అవసరమైన కాస్మోటిక్స్ కొనుగోలు చేసి అందించనుంది. ఈ మేరకు అవసరమైన ప్రణాళికలు సిద్ధ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే మంత్రి సంధ్యారాణి అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది. గత



ప్రభుత్వంలో సంక్షేమ, గిరిజన పాఠశాల విద్యార్థులకు గత రెండేళ్లుగా కాస్మోటిక్ చార్జీలు చెల్లించలేదు. తల్లుల ఖాతాలో జమ చేస్తామని చెప్పి అది కూడా చేయలేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలో చదువుతున్న వీరికి షాంపులు, సబ్బులు, టూత్‌పేస్టు తదితర సామాగ్రి కొనుగోలుకు కాస్మోటిక్ చార్జీల కింద నెలకు బాలురకు రూ. 155, బాలికలకు రూ. 185 వరకు చెల్లించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి రెండేళ్లు కోవిడ్ కారణంగా విద్యార్థులకు పూర్తిగా కాస్మోటిక్ చార్జీలు అందించలేదు. మిగతా మూడేళ్లు కూడా ఇదే పరిస్థితి. తల్లిదండ్రులు ఖాతాల్లో జమ చేస్తామని, దాంతో పిల్లలు కావాల్సినవి కొనుగోలు చేయాలని సూచించింది. డబ్బులు చెల్లించకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలకు అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసి అందించారు. దీనివల్ల వారిపై ఆర్థికభారం పడింది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు గిరిజన కార్పోరేషన్ల ద్వారా టెండర్లు పిలిచి విద్యార్థులకు అవసరమైన సామాగ్రి అందించే వారు. మరలా ఇదే విధానం అమలు చేయాలని కూటమి ప్రభుత్వం బావిస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

## ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన మండల విద్యార్థులు

యద్లపాడు, జులై 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని జగ్గాపురం, లింగారావుపాలెం గ్రామాలలోని జెడ్పీ





ఉన్నత పాఠశాల విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారని మండల విద్యాశాఖాధికారి నాగరత్నం తెలిపారు. జగ్గాపురం పాఠశాలకు చెందిన టి లక్ష్మీప్రియ ట్రిపుల్ ఐటీ ఒంగోలులో, లింగారావుపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థులు సయ్యద్ జావేద్ ట్రిపుల్ ఐటీ నూజివీడు, గాండ్ల సుశాంత్ ట్రిపుల్ ఐటీ ఒంగోలు నందు సీట్లు సాధించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమాలలో అయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం

యడ్లపాడు, జులై 11, ప్రభాతవార్త : మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశము ఈ నెల 12వ తేది శుక్రవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ అధ్యక్షులు పిడతల ఝాన్సీసాగర్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించటం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి వై శ్రీనివాసరావు తెలిపారు. కావున సదరు సమావేశమునకు మండల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులందరూ తప్పక హాజరు కావలసినదిగాను, మరియు మండలములోని వివిధ శాఖల అధికారులందరూ వారి వారి శాఖల యొక్క పూర్తి సమాచారముతో సమావేశానికి విధిగా హాజరు కావలసినదిగా కోరడమైనదన్నారు.

## నేడు ఎఎంజి ఆధ్వర్యంలో జాబ్‌మేళా

చిలకలూరిపేట, జులై11, ప్రభాతవార్త: ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఎయంజి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఎయంజి ప్రాంగణంలో ఉన్న ఐఐటి కళాశాలలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఐఐటి కళాశాల ప్రిన్సిపల్ వి మణిదీపక్ గురువారం తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ జాబ్‌మేళాలో వరుణ్‌మోటార్స్, ఎన్‌ఫీల్డ్, అశోక్ లైలాండ్, జోసిల్, పెప్సీ, అమర్‌రాజా, క్యాప్సోన్ కన్సల్టెన్సీ, శ్రీ సిటీలోని పలు కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరవుతున్నారు. ఐఐటి పూర్తిచేసిన జిల్లాలోని ఎలక్ట్రికల్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, సివిల్, ఆర్ అండ్ ఎసి తదితర ట్రేడ్‌లు పూర్తిచేసిన విద్యార్థులు ఈ జాబ్‌మేళాకు హాజరుకావచ్చునని ఆయన తెలిపారు.

july 12MN 7 PG -GNT.qxd:july 12MN 7 PG -GNT.qxd 01/01/01 6:54 AM Page 1



## 'ప్రణాళికా బద్ధమైన కుటుంబ జీవనం అలవర్చుకోవాలి'

రెంటచింతల, జూలై 11 ప్రభాతవార్తః శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యువ దంపతులు తమకు ఎప్పుడు సంతానం కావాలి.. ఎంతమంది కావాలో నిర్ణయించుకొని కుటుంబం ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడం జరుగుతుందని రెంటచింతల పీహెచ్‌సీ వైద్యాధికారిణి రమాదేవి తెలిపారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగిపోతుందని, దీని వల్ల చాలా అనార్థాలు వస్తున్నాయన్నారు. నేటి పరిస్థితిని బట్టి చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అన్నారు. తాము కోరుకున్నప్పుడు కోరుకున్నంత మంది పిల్లలను కనగలిగే వసతులు ఉన్నాయన్నారు. తమ బిడ్డలకు చక్కని విద్యనందించడం, ఆరోగ్య వంతమైన పరిసరాల్లో పెరిగే అవసరాలు కల్పించడం తప్పనిసరి అని బావించిన తల్లిదండ్రులు దానికి తగ్గట్టుగా తమ ఆర్థిక పరిస్థితి ఉండేలా చేసుకుంటున్నారన్నారు. ఎక్కువ మంది పిల్లలు పుడితే వారి అవసరాలు తీర్చడం కష్టమని, అందుకే తక్కువ సంతానంతోనే చిన్న కుటుంబానికి పరిమితం చేసుకుంటున్నారన్నారు. అప్పుడే పిల్లలు వద్దనుకున్నా, పిల్లల మధ్య దూరం కావాలనుకున్నా వాడడానికి స్త్రీ, పురుషులకు గర్భ నిరోధక సాధనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పిల్లలు చాలనుకుంటే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో ఆంజనేయులు, శర్మ, సూపర్‌వైజర్ ఎన్ కోటేశ్వరరావు, లక్ష్మీప్రసన్న, నిర్మల, ఆరోగ్య కార్యకర్తలు మహేష్, కాశీం, సీతారెడ్డి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

రెంటచింతల, జూలై 11 ప్రభాతవార్తః భారతీయ న్యాయ వ్యవస్థలో చట్టాలలో మార్పులు వచ్చాయని, ఈ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా చైల్డ్ ప్రొటక్షన్ కన్వీనర్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం రెంటచింతల మండలంలోని మిట్టగుడిపాడు కస్తూర్బా పాఠశాలలో మిషన్ శక్తి



భారతీయ న్యాయ సంహిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయ సంహిత చట్టాలు మహిళలు, బాలల కోసం రూపొందించినవి, 100 రోజులపాటు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. లైంగిక నేరాలు, దాడులు, సామూహిక అత్యాచారం, వరకట్న వేధింపులు, పిల్లలపై జరిపే నేరాలపై రూపొందించిన నూతన చట్టాలను పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యకారుడు దుర్గారావు మృతిపై అడిషనల్ ఎస్పీ విచారణ

వెల్దుర్తి, జూలై 11 ప్రభాతవార్త: ఈ ఏడాది జనవరి 28న పోలీసుల వేధింపులతో బలవన్మరణానికి పాల్పడిన చౌటుపల్లి దుర్గారావు మృతిపై పలు ఆరోపణలు తలెత్తడంతో అడిషనల్ ఎస్పీ



రఘునాథరావు గురువారం ఈ కేసుపై తిరిగి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా దుర్గారావు భార్య ధనలక్ష్మిని జరిగిన సంఘటనపై దర్యాప్తు చేశారు. అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ కేసుపై విచారణ జరపడం, దుర్గారావు మృతికి గల కారణాలను అన్వేషించడానికి పోలీసులు విచారణ చేపట్టడం గ్రామస్థులకు అంతుచిక్కని ప్రశ్నగా మారింది. అప్పట్లో తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, ప్రస్తుత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, కుర్రి పున్నారెడ్డిలు పోలీసు స్టేషన్ ముందు ధర్నా కూడా చేశారు. అయితే జరిగిన సంఘటనపై ధనలక్ష్మిని ఉరి వేసుకున్న తాడుపైనే విచారణ పలుమార్లు జరిగినట్లు తెలుస్తుంది. ఏదిఏమైనా చిన్న వయసులోనే ఉరితాడుకు బలైన దుర్గారావు కుటుంబ సభ్యులకు న్యాయం జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అడిషనల్ ఎస్పీ వెంట గురజాల డీఎస్పీ శ్రీనివాసులు, రూరల్ సీఐ సురేష్, వెల్దుర్తి ఎస్సై సత్యనారాయణులు ఉన్నారు. ఈ విషయమై దుర్గారావు భార్య ధనలక్ష్మి జరిగిన సంఘటన గురించి అడగగా పోలీసులు తన భర్తను పలు రకాలుగా వేధింపులకు గురి చేయడం వల్ల ఆత్మహత్యకు పాల్పడ్డాడని, తన భర్త మృతికి పోలీసులే కారణమని ఆరోపించింది. తన భర్తపై తప్పుడు కేసులు బనాయించి పలుమార్లు డబ్బు కోసం వేధించారని, తప్పుడు కేసు నుండి బయటపడటానికి కోర్టు నుండి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నా, మానసికంగా ఇబ్బందికి గురిచేసి చేసేదేమీ లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆమె తెలిపింది. ప్రభుత్వం ఈ కేసు విషయమై సమగ్ర దర్యాప్తు చేసి న్యాయం చేయాలని కోరింది.

## ట్రిపుల్ ఐటీ కి విద్యార్థి ఎంపిక

విజయపురిసౌత్, జులై 11 ప్రభాతవార్త: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 571 మార్కులు సాధించిన నీలం అజయ్‌కుమార్‌కు



నూజివీడు క్యాంపస్‌లో ట్రిపుల్ ఐటీ సీటు వచ్చింది. ఈ సందర్భంగా నీలం అజయ్‌కుమార్‌ను ప్రధానోపాధ్యాయులు కె.కాంతారావు, ఇన్‌ఛార్జి హెచ్ఎం యు.లక్ష్మి అజయ్‌ను భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలకు ఎదగాలని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని అభినందించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి మంచి విద్యాబుద్ధులు కలిగిన అజయ్‌ను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## పాస్టర్ దంపతులకు ఘనసత్కారం

దుర్గి, జులై 11, ప్రభాతవార్త : ముటుకూరు ఎతయలోని చర్చి పాస్టర్‌గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న రెవరెండ్ ఏసురత్నం దంపతులను గురువారం సంఘస్తులు ఘనంగా సత్కరించారు. చర్చి ఆవరణలో గ్రామ పెద్దలతో కలసి సంఘస్తులు ఏసురత్నం దంపతులను పూలమాలలు, శాలువాలతో



సత్కరించారు. ఏసురత్నం అందించిన సేవ, పరిచర్యలు మరువలేనివని ఆయన సేవలను కొనియాడారు. నూతన బాధ్యతలను స్వీకరించిన ఫాస్టర్ రెవరెండ్ కటికల ఏసుదానంను స్వాగతించారు. కార్యక్రమంలో ఎంపిపి ఏపూరి సునీతాసాయిశంకర్, లింగా బ్రహ్మయ్య, లింగా సాంబయ్య, తోటకూర శ్రీనివాసరావు, కార్యదర్శి నల్లబోలు సుబ్బారావు, ఫాస్టర్లు మార్తల జాన్ వెస్లీ, పులిమేర రమేష్, డెలిగేట్, మార్తల చిన్న పేరయ్య, మార్తల సామేలు, కుక్కమూడి ప్రసాద్, పీసీసీ మెంబర్ యం.చిన్నరోశయ్య, ఏసోబు, యం.యోహాను, దేవదానం, వెంకట్రామయ్య, సామేలు, ఇజ్రాయేలు, ఇజ్రయ్య, వెంకయ్య, అన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

గురజాల, జులై 11 ప్రభాతవార్త: దాచేపల్లి పట్టణంలోని ఫాతిమా మాత వికలాంగుల ప్రతిభావంతుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు గురజాల పట్టణ సీఐ బాలకృష్ణ, తెలుగు సమాజ వికాస్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్నాటి వరలక్ష్మీ చేతుల మీదుగా పెన్నులు, పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా



సీఐ బాలకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులను, మానసిక స్థితి సరిగా లేని వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉల్లంగుల వెంకటేశ్వరరావు, మక్కెన అమరకృష్ణ, చెన్ను కాశిరెడ్డి, మక్కెన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ప్రజల సంక్షేమం దృష్ట్యా నిత్యావసర సరుకుల ధరలను తగ్గించిన ప్రభుత్వం

బాపట్ల, జులై11, ప్రభాతవార్త: మద్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను తగ్గించిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ తెలిపారు. స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల ప్రత్యేక కౌంటర్‌ను గురువారం జిల్లా కలెక్టర్ వెంకట మురళీ శాసన సభ్యుడు వేగేశన నరేంద్రవర్మతో కలిసిప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యం కందిపప్పు విక్రయిస్తున్నాడన్నారు. మద్యతరగతి ప్రజల ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయిలో మిల్లర్ల ట్రేడర్స్‌ను పిలిచి సమావేశమయ్యారన్నారు.



నాణ్యమైన బియ్యం కిలో ధర రూ.49లకు, కిలో కందిపప్పుధర రూ.160 చోప్పున విక్రయించాలని ముఖ్యమంత్రి అదేశించడంతో మిల్లర్స్ ట్రెడర్స్ అంగీకరించారన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ తక్షణమే అమలులోకి తెచ్చారన్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ఆరు ప్రత్యే కౌంటర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాణ్యమైన బియ్యం ధర మార్కెట్‌లో రూ.60 ఉండగా ఇక్కడ కేవలం రూ 49 మాత్రమే అందిస్తున్నామన్నారు. నాణ్యమైన కందిపప్పు కిలో ధర 180 ఉండగా ఇక్కడ రూ.160 మాత్రమే అందిస్తున్నారన్నారు. ఆధార్ కార్డు చూపించి ఎవరైనా ఇక్కడకు వచ్చి కోనుగోలు చేసుకోవచ్చునన్నారు. తక్కువ ధరలకు విక్రయించడానికి ముందుకు వచ్చిన దాల్ ,రైస్ మిల్లులు ట్రెడర్స్ యూనియన్‌లను ఆయన అభినందించారు. తక్కువ ధరలకే బియ్యం ఇస్తున్నామంటూ రైతులకు ధరలు తగ్గించి ధాన్యాన్ని కో నుగోలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ నిల్వలు ఉంచడం కృత్రి కొరత కొరత సృష్టించడం చేస్తే వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ మద్య తరగతి ప్రజలకు ప్రయోజనం కల్పించేలా తక్కువ ధరలకు నిత్యావసర సరుకులు అందిస్తున్నామన్నారు. ఉదయం 10 నుంచి సాయిత్రం 6గంటల వరకు ఈ కౌంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. అదిక ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం బృహాత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పేద మద్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చే ఈ కౌంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్మంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాలశాఖ అదికారి విలియమ్స్ ,ఆర్డీవో జి.రవీందర్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నగుప్త ,కార్యదర్శి శ్రీనివాసరావు, తాలూకా అధ్యక్షులు శివరామకృష్ణ ప్రసాద్, తదతరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా అమలు చేయాలి

బాపట్ల, జులై11, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల కోరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యాహ్న భోజన పధకాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు.



మద్యాహ్న భోజన పధకంపూ సంబందిత విద్యాశాఖ, సమగ్రశిక్ష అభియాన్ అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ భావి భారత పౌరుల కోరకు ప్రభుత్వం అమలు చేస్తున్న మద్యాహ్న భోజన పదకం పై అధికారులు నిర్లిప్తంగా వ్యవహరి స్తే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పక్కాగా అమలు చేయాలన్నారు. మద్యాహ్న భోజన మెనూ అమలు తీరుపై ప్రతి రోజూ అదికారులు తనిఖీ చేయాలన్నారు. పిల్లలకు ఐదురోజుల పాటు కోడిగుడ్డు ఇవ్వాలన్నారు. మూడు రోజులు రాగి జావా మరో మూడు రోజులు చిక్కిలు ఇవ్వాలన్నారు. అధికారులు పాఠశాలలను విదిగా తనిఖీ చేసి నివేధిక పంపాలని అదేశించారు. ఏ పాఠశాలలోనైనా మెనూ అమలు జరగటంలేదని పిర్యాదులు వస్తే ఉపే క్షించేది లేదన్నారు. ఈసమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష అభియాన్ ఎపిసి ఎం.వెంకట సుధాకర్‌బాబు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఫార్మసి పట్టభద్రులు సివిల్ సర్వీసెస్‌లో రాణించాలి

గుంటూరు విద్య, జూలై 11, ప్రభాతవార్త : స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లోని బి.ఫార్మసీ, చివరి సంవత్సరం పూర్తిచేసిన విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటుచేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు. సమావేశానికి ముఖ్యఅతిధిగా విచే ్చసిన చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ ఫార్మసీ పట్టబద్రులు ఔషదరంగంతోపాటు జాతీయస్థాయిలో పరిపాలన రంగంలో ప్రవేశపరీక్షలైన ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లలో చేరటానికి అర్హతపొంది సమాజ సేవ చేయాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం మాట్లాడుతూ పిజిఈసిఈటి/ జిపిఏటి పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు తమ అభినందనలు తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సీతారామయ్య మాట్లాడుతూ బి.ఫార్మసీ విద్యార్థులు ఎం.ఫార్మసీ చదివితే ఉత్తమ ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఆటల పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన వారికి ముఖ్యఅతిధి జూపూడి రంగరాజు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఆలరించాయి. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, బి.ఫార్మసీ అధ్యాపకులు ఎస్.విజయలక్ష్మీ, డాక్టర్ జవహర్‌బాబు, బి.ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తీవ్రజ్వరంతో ఆశావర్కర్ రాధ మృతి

ఎ కొండూరు, జులై 11, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం ఎ కొండూరు గ్రామానికి చెందిన ఆశావర్కర్ తోటరాధ-42 ఆరోగ్యశాఖ అధికారుల అహంభావానికి తీవ్ర జ్వరంతో కన్నుమూసింది. సేకరించిన వివరాల ప్రకారం ఎ కొండూరు గ్రామానికి



చెందిన తోట రాధ గత 4 రోజుల నుండి తీవ్ర జ్వరంతో బాధపడుతూ సెలవుకోసం పై అధికారులకు మొరపెట్టుకున్నా సెలవు మంజూరు చేయకుండా డ్యూటీ చేయాల్సిందేనని అధికారులు కఠినంగా వ్యవహరిస్తూ సెలవు మంజూరు చేయకపోవడంతో మృతురాలు రాధ జ్వరంతో బాధపడుతూనే డ్యూటీ చేయడం వల్ల జ్వరం తీవ్రత పెరిగి రాధ ఎ కొండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయి చికిత్స పొందుతూ ప్లేట్‌లెట్స్ (రక్తకణాలు) పడిపోవడంతో మెరుగైన వైద్యం కోసం చినఅవుటపల్లి హాస్పిటల్లో కుటుంబ సభ్యులు జాయిన్ చేయగా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఆశావర్కర్ రాధ మృతి చెందిందని బంధువులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తోటి ఆశావర్కరర్లు మృతురాలి బంధువులు ఎ కొండూరు ఎంపి హెచ్‌సి వద్దకు గురువారం చేరుకుని అధికారుల అహంభావాన్ని విమర్శిస్తూ రాధా మృతికి అధికారులే బాధ్యత వహించాలని ధర్నా ఆందోళన నిర్వహించారు. మండల తహశీల్దార్ ఎస్‌కె రియాజ్ హుస్సేన్ హాస్పిటల్‌కు చేరుకుని బాధిత కుటుంబానికి న్యాయం జరిపిస్తానని ఆమె మృతికి కారణమైన అధికారులపై చర్యలకు సిఫార్స్ చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## జిల్లా ప్రజలకు మేలు జరిగేలా పనిచేస్తా: జెసి

బాపట్లరూరల్, జులై11, ప్రభాతవార్త: ప్రభుత్వ అశయాలకు అనుగుణంగా అందరి సహకారంతో ప్రజలకు మేలు జరిగే విధంగా పనిచేస్తానని జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా సంయుక్త కలెక్టర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. తోలుత జిల్లా కలెక్టర్



జె.వెంకట మురళీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నింటిలో ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడటం, ప్రజలు అనందంగా ఉండటమే లక్ష్యమన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమాల్లో అత్యధికంగా రెవిన్యూ సమస్యలపై ఆర్జీలు వస్తున్నాయని వాటిని తక్షణమే పరిష్కరిస్తామన్నారు. రెవిన్యూ శాఖపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని జిల్లా అభివృద్దికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సర్వీసులో 34 సంవత్సరాలు సేవ చసే అవకాశం లబించిందన్నారు. 2017 ఐఎఎస్ బ్యాచ్‌లో ఎంపికయినప్పటికి సంయుక్త కలెక్టర్ గా తొలిసారి బాద్యతలు చెట్టానన్నారు. అనంతరం ఆయనను బాపట్ల, చీరాల ,రేపల్లె ఆర్డీవోలు పలువురు తహశీల్దార్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

## 'జనాభా పెరుగుదలను అదుపు చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి'

బాపట్ల, జులై11, ప్రభాతవార్త: జనాభా పెరుగుదలను అదుపు చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ జె,వెంకటమురళీ తెలిపారు. ప్రపంచ ధినోత్సవం సందర్భంగా ప్రాంతీయ వైద్యశాల వద్ద గురువారం చెపట్టిన అ వగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ వెంకటమురళీ, శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మతో కలిసి ప్రారంబించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



జనాభా పెరుగుదలలో భారత దేశం అగ్రగ్రామిగా నిలిచిందన్నారు. మన దేశ జనాభా 138 కోట్లకు చేరడంతో అందుకు సరపడా వనరులు దేశంలో పెరగలేదన్నారు. యువశక్తి అత్యదికంగా ఉన్న దేశాల జాబితాలో మన దేశం ప్రదమ స్థానంలో నిలిచిందన్నారు. జనాబా పెరిగినంతగా జలవనరులు ఆహార దాన్యాలు ,ఇతర వనరులు పెరగలేదన్నారు. జనాబా పెరుగుదలతో సహజ వనరులపై వత్తిడి పెరుగుతుందన్నారు. పరిశ్రమలు ఇతర అభివృద్ధి రంగాలు, శ్రమశక్తిలోనూ మన దేశ యువత భాగస్వామ్యం అధికంగా ఉందన్నారు. ఈ క్రమంలో ఉద్యోగాలు ఆహార దాన్యాలు ప్రజలకు సంవృద్దిగా లేకపోవడంతో ఆర్థిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే ఒకరు లేదా ఇద్దరు తోనే సాధ్యమన్నారు. శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ భూమిని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజల జీవనం పిల్లలను కనడంలోనూ మార్పు రావాలన్నారు. ఒక్కబిడ్డ ముద్ద ఇద్దరు వద్దు అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. ఆర్థికంగా ప్రపంచంలోనే ప్రథమస్థానంలో నిలవాల్సిన భారత దేశం జనాభాలో నిలవడం భాదాకరం అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖా ధికారి విజయమ్మ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ శేషుబాబు, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి ముగ్గురు విద్యార్థుల ఎంపిక

కొల్లిపర, జూలై 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 తరగతిలో విద్యనభ్యసించిన ముగ్గురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో స్థానం దక్కిందని ప్రధానోపాధ్యాయుడు పి.అప్పారావు తెలిపారు. గురువారం మండలంలో మున్నంగి హైస్కూల్‌లో



జరిగిన సమావేశంలో అప్పారావు మాట్లాడుతూ హైస్కూల్‌కు చెందిన కె.వివేక్, సిరి చైతన్య, రాగ సుస్మిత 10 వ తీరగతిలో అత్యధిక మార్కులు సాధించటంతో ట్రిపుల్ ఐటీకి ఎంపిక య్యారు. త్రిపుల్ ఐటీకి ఎంపికైన వారిని ప్రధానోపాధ్యాయుడు అప్పారావుతో పాటు ఉపాధ్యాయులు పొత్తూరి సాంబశివరావు, మహ్మద్ సాబీర్, బి.వరప్రసాద్, లిలితాకుమారి, రాజేశ్వరి, అనసూయాదేవి, తోటి విద్యార్థులు అభినందించారు

## బసివిరెడ్డి సేవలు మరువలేనివి: గ్రామాభివృద్ధి కమిటీ నాయకుడు శివకోటిరెడ్డి

తూములూరు (కొల్లిపర) జూలై 11 ప్రభాతవార్త: మండలంలో పలు పదవులలో పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన బసివిరెడ్డిని మరువలేవని గ్రామాభివృద్ధి కమిటీ నాయకుడు శివకోటిరెడ్డి



పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తూములూరు గ్రంధాలయం సెంటరులో గుడిశా చిన బసివిరెడ్డి 26 వర్ధంతి ఘనంగా జరిపారు. ముందుగా బసివిరెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివకోటిరెడ్డి మాట్లాడుతూ బసివిరెడ్డి మండలం ప్రధమ అధ్యక్షుడిగా, తూములూరు గ్రామ సర్పంచ్ గా, తెనాలి మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడుగా పనిచేసి పలువురు మన్ననలు పొందారని కొనియాడారు. మండలంలో పార్టీలకతీతంగా అభివృద్ధి చేసారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. యువత ఆయన ఆశయాలలో ముందకు నడవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపిటీసీ అవుతు బసవపున్నారెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ వింతా మోహనరెడ్డి, బద్దిగం శ్రీనివాసరెడ్డి, ఆరుమళ్ళ శివారెడ్డి, గుడిశా సుబ్బారెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత


ఎ కొండూరు, జులై 11, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ-తిరువూరు జాతీయ రహదారి-30పై అక్రమంగా రవాణా అవుతున్న సబ్సిడీ పిడిఎస్ రైస్ వాహనాన్ని ఎ కొండూరు పోలీసులు గురువారం చాకచక్యంగా పట్టుకున్నారు. పేదలకు చెందవలసిన ఈ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు ఎండియు వాహనదారుల నుండి చౌకడిపో డీలర్ల నుంచి కొనుగోలు చేసి వివిధ ప్రాంతాల్లోని రైస్‌మిల్లర్లకు అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ అక్రమ రవాణాపై అధికారులు దాడులు జరుపుతున్నా అక్రమార్కులు అక్రమ మార్గంలో పిడిఎస్ బియ్యాన్ని మిల్లర్లకు యదేశ్చగా విక్రయిస్తూ లక్షలాధి రూపాయలు ఆర్జిస్తున్నారు. ఈ కృష్ణా ఎన్‌టిఆర్ జిల్లాల ప్రాంతాల్లో ఈ అక్రమ రవాణా గురించి అధికారులు తమకు ఏమి అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో ఎండియు వాహనదారులు డీలర్ల నుంచి కొంతమంది అక్రమార్కులు షాపుల నుండి ఈ బియ్యాన్ని కొనుగోలు చేసి ఆక్రమ రవాణా చేస్తున్నారు. ఈ పిడిఎస్ బియ్యాన్ని ఎ కొండూరు పోలీసులు పట్టుకున్నవైనంపై గురువారం రాత్రి తిరువూరు సిఐ'ని ప్రభాత"వార్త" వివరణ కోరగా బియ్యం పట్టుకున్న మాట వాస్తవమేనని, దాన్ని పిడిఎస్ అధికారులు నిర్ధారించవలసి వున్నదని, పూర్తి వివరాలు శుక్రవారం వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఇకనైనా విజిలెన్స్ అధికారులు ఉమ్మడి కృష్ణాజిల్లాలు ఏలూరు జిల్లా ఉభయ గోదావరి జిల్లాల్లోని రైసు మిల్లర్లపై పౌల్ట్రీ ఫారంలపై దాడులు జరిపి అక్రమంగా నిల్వ వుంచిన బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి అక్రమార్కులు ఆట కట్టించాలని ప్రజలు ముక్తకంఠంతో నూతన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు కెవికేలో స్వర్ణోత్సవం: రైతులకు ఆహ్వానం

ఎ కొండూరు, జులై 11, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా జగయ్యపేట మండలం గరికపాడు కెవికెలో ఈ నెల 12న శుక్రవారం ఉదయం 10 గంటలకు కనీస నీటి వినియోగం ద్వారా నేల ఆరోగ్య మరియు సుస్థిర వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎ కొండూరు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్‌కె టిప్పుసుల్తాన్ తెలిపారు. ఐఎన్ఎం పోషక నిర్వాహణ సహజ వ్యవసాయం ఐఎఫ్ఎస్ సందర్శనలు భారతదేశంలోని కెవికె'లు 50 సంవత్సరాలు పూర్తిచేసుకుని స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకుటుందని ఏవో టిప్పుసుల్తాన్ తెలిపారు. రైతు సోదరులందరూ ఈ వేడుకలకు కెవికె కుటుంబ సభ్యులుగా పాల్గొని విజయవంతం చేయాలని కెవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ (గరికపాడు) దారు పిలుపునిచ్చారని ఏవో టిప్పుసుల్తాన్ పేర్కొన్నారు.

# 'తంగలాన్' సినిమా ట్రైలర్ విడుదల

చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్'. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. 'తంగలాన్' సినిమాలో పార్వతీ తరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యధార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. తంగలాన్ సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ట్రైలర్ రిలీజ్ చేశారు. తంగలాన్ సినిమా ట్రైలర్ ఎలా



ఉందో చూస్తే బ్రిటీష్ పాలన కాలంలో కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లో బంగారం కోసం వేట మొదలు పెడతారు బ్రిటీష్ అధికారులు. స్థానిక తెగల వారిని బంగారం వెలికి తీసేందుకు పనిలో పెట్టుకుంటారు. ఒక తెగ నాయకుడిగా విక్రమ్‌ను చూపించారు. ఈ బంగారం వేటలో రెండు తెగల మధ్య పోరు మొదలవుతుంది. తన వారిని కాపాడుకునేందుకు ఎంతటి సాహసానికైనా వెనకడుగు వేయని నాయకుడిగా విక్రమ్ చూపించిన భావోద్వేగాలు ఆకట్టుకుంటున్నాయి. విక్రమ్ బ్లాక్ పాంథర్‌తో చేసిన ఫైట్స్ కూడా ప్రత్యేకఆకర్షణగా నిలిచాయి. చరిత్రలోని వాస్తవ ఘట్టాలను దర్శకుడు పా రంజిత్ తన సినిమాటిక్ యూనివర్స్‌లో ఆసక్తికరంగా తెరకెక్కించినట్లు తంగలాన్ ట్రైలర్‌తో తెలుస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు త్వరలోనే తంగలాన్ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. నటీనటులు: చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతి తిరువోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బు దురై తదితరులు. సంగీతం: జివి ప్రకాష్ కుమార్, ఆర్ట్: ఎస్ఎస్ మూర్తి, ఎడిటింగ్: ఆర్కే సెల్వ, స్టంట్స్: స్టన్నర్‌సామ్, పిఆర్ఒ:జిఎస్‌కెమీడియా, బ్యానర్స్: స్టూడియో గ్రీన్,నీలమ్ ప్రొడక్షన్స్,నిర్మాత: కేఈ జ్ఞానవేల్‌రాజా, దర్శకత్వం: పా రంజిత్.

# 'ఇండియా ఫైల్స్' ఆడియో వేడుక

మనదేశంలోనే కల్చరల్ డిఎన్ఎ మీద తెరకెక్కుతున్న తొలి సినిమా ఇదే. ప్రముఖ రాజకీయ నాయకుడు అద్దంకి దయాకర్ ముఖ్య పాత్రలో నటిస్తుండగా, ఇంద్రజ, సుమన్, శుభలేక సుధాకర్, సితార, మక్రంద్ దేశ్ పాండే, రవి ప్రకాష్, హిమజ, జీవన్‌కుమార్, సహస్ర వంటి తదితరులు నటిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. కాగా ఈ సినిమా ఆడియో వేడుకను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ని అభినందించి, తన బెస్ట్ విషెస్ తెలియచేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ తాను సినిమాటోగ్రఫీ మినిస్టర్ అయిన దగ్గరనుంచి కొంతమంది హీరోలు, దర్శకులు సినిమా ఫంక్షన్‌లకి పిలిచినప్పటికీ సమయం లేకపోవడం వల్ల అటెండ్ కాలేకపోయాను అని అన్నారు. కానీ మా అద్దంకి దయాకర్ వచ్చి 10వ తేదీ నువ్వు ప్రసాద్ ల్యాబ్‌కి రావాలి అని చెప్పగానే ఓకే అని చెప్పా. కీరవాణి కూడా వస్తున్నారు అని చెప్పగానే ఇంకా సంతోషించాం అని అన్నారు. ప్రముఖ హీరో సుమన్ తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రజాగాయకుడు గద్దర్ అన్న కుమార్తె వెన్నలతో తన ఆప్యాయతను పంచుకొని గద్దర్ గారి పోరాట పటిమ గురించి కొనియాడారు. ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ అండ్ సుచిత్ర చంద్రబోస్ గారి గురించి కొనియాడారు. సంగీతం దర్శకుడు ఎంఎం కీరవాణి మాట్లాడుతూ,బొమ్మకు క్రియేషన్స్ వారి స్టూడియో విశేషాల గురించి చర్చించారు. తిరిగి చూడు పాట యొక్క గొప్పదనాన్ని, గద్దర్‌తో తన పరిచయం, సినిమాలో తనకి కలిగిన సరదా అనుభవాల గురించి మాట్లాడారు. చిత్ర కథానాయకుడు డాక్టర్ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, నేను ఈ సినిమాకు హీరో చేయడానికి అవకాశం కల్పించిన బొమ్మకు మురళికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా అని అన్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ, తనకు తెలిసి సినిమా ఇండస్ట్రీలో కేవలం సినిమా కోసమే బతికిన ఏకైన హీరో కమల్ హాసన్ అని, ఆయన సంపాదించిన డబ్బు



అంతా కేవలం సినిమాలు చిత్రీకరించడం కోసమే ఖర్చు పెట్టేవారు అని అన్నారు. ఆ తర్వాత రామోజీ రావు అండ్ ఆ తర్వాత బొమ్మకు మురళి సినిమా కోసమే బతుకుతున్నారు. ఈసినిమాలో తనకు మురళి చాలా డిఫరెంట్‌రోల్ ఇచ్చినందుకు థాంక్స్ అన్నారు. గీత రచయిత మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ, తాను సీరియల్స్‌లలో 700లకుపైగా పాటలు రాసానని, అయితే తన జీవితంలో గుర్తుండిపోయే ఘట్టాలు గురించి మాట్లాడుకుంటే ఒకటి తన పాటను ఎస్‌పి బాలసుబ్రమణ్యం పాడడం, మరొకటి ఇప్పుడు తన రాసిన పాటను ఎంఎం కీరవాణి పాడడం వల్ల తన జన్మ చరితార్థం అయినట్లు తను భావిస్తున్నాను అన్నారు. గద్దర్ కూతురు వెన్నల మాట్లాడుతూ, ఇండియా ఫైల్స్ అనేది సినిమా కాదు, ఇది మన జీవితం అని కొనియాడారు.



# ధనుష్, సన్‌పిక్చర్స్ రాయన్‌కు 'ఎ' సెన్సార్ సర్టిఫికేట్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్‌గా తన 50మైల్ స్టోన్‌మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. సన్‌పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్ ఇతరలీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. తాజాగా రాయన్ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సినిమాకి ఎ సర్టిఫికేట్ ఇచ్చింది. హై యాక్షన్ ఎక్కువగా ఉండే సినిమా రన్‌టైమ్ 2:25 గంటలుగా లాక్ చేశారు. దాదాపు రెండు వారాల్లో సినిమా విడుదల కానున్నందున మేకర్స్ ప్రమోషన్స్‌లో దూకుడు పెంచనున్నారు. అపర్ణ బాలమురుగన్, ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, దుషార విజయన్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎఆర్ రెహమాన్ సంగీతం అందించారు. మొదటి రెండు పాటలు సూపర్ హిట్ అయ్యాయి. ఓం ప్రకాష్ డివోపిగా పని చేస్తున్నారు. ప్రసన్న జికె ఎడిటర్ కాగా, జాకీ ప్రొడక్షన్ డిజైనర్‌గా, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. జులై 26న రాయన్ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# 'క' టైటిల్ అనౌన్స్‌మెంట్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాకు 'క' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ అనౌన్స్‌మెంట్ చేశారు. టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో కిరణ్ అబ్బవరం మేకోవర్ ఆకస్తి కలిగిస్తోంది. ఈ సినిమాను శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో రూపొందిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుతున్నాయి. త్వరలో 'క' సినిమాను తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్‌థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, ఆర్ట్: సుధీర్ మాచర్ల, సినిమాటోగ్రఫీ: విశ్వాస్‌డానియేల్, మ్యూజిక్: సామ్ సిఎస్, పిఆర్ఒ: జిఎస్‌కె మీడియా, బ్యానర్: శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్ మెంట్స్, నిర్మాత: చింతాగోపాల కృష్ణ రెడ్డి.



# 'ద బర్త్‌డే బాయ్' ట్రైలర్ రిలీజ్

కంటెంట్ ఈజ్ కింగ్ అని ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు నిరూపించాయి. కథ, కథనాలు బాగుంటే కొత్త నటీనటులు సినిమాలు అయినా మన తెలుగు ప్రేక్షకులు సూపర్‌హిట్ చేస్తారు. ఆ కోవలోనే స్ట్రాంగ్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'ద బర్త్‌డే బాయ్'. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో పలువురు నూతన నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బొమ్మ బొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. జులై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌కు, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదల వేడుక హైదరాబాద్‌లో వినూత్నంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ ఫేం రోహిణి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, యధార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్ర కథ రాసుకున్నాను. నా జీవితంలో తొమ్మిది సంవత్సరాల క్రితం జరిగిన ఓ సంఘటనకు కథ రూపం ఇది. ఈ సినిమా నచ్చితే ఇద్దరికి చెప్పండి. నచ్చకపోతే పది మందికి చెప్పండి. నా అసలు పేరును, నా ఫేస్‌ను సినిమా విడుదలైన తర్వాత రివీల్ చేస్తాను. తప్పకుండా చిత్రం అందరికీ నచ్చుతుందన్నారు. నిర్మాత ఐ.భరత్ మాట్లాడుతూ, ఇదొక



కామెడీ డ్రామా. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ప్రతి పాత్ర, ప్రతి సన్నివేశం కొత్తగా ఉంటుంది. ఎం.ఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్ననాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించామన్నారు. నటుడు రవికృష్ణ మాట్లాడుతూ సినిమా అంటే పిచ్చి ఉన్న టీమ్‌తో నటించినందుకు ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం అందరూ ఎంతో కష్టపడ్డారు. తప్పకుండా సినిమా అందరికీ కొత్త అనుభూతిని పంచుతుంది అన్నారు. ఈ చిత్రంలో తను నటించకపోయినా, సినిమా కోసం ఈ టీమ్ కష్టాన్ని చూసి వాళ్లకు ప్రమోషన్ సహాయం చేస్తున్నానని రోహిణి తెలిపారు. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల, ప్రమోదిని, వాకా మని, రాజా అశోక్, వెంకటేశ్, సాయి అరుణ్, రాహుల్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత: ఐ.భరత్, డిఒపి: సంకీర్త్ రాహుల్, సంగీతం: ప్రశాంత్ శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైనర్: ఎఆర్ వంశీ. జి, ఎడిటర్: నరేష్ ఆడుపా, సింక్ సౌండ్ డిజైన్: వెంకట్ రెడ్డి, డిజిటల్ మార్కెటింగ్: ఫస్ట్ షో, పిఆర్ఒ: ఏలూరు శ్రీను, మడూరి మధు తదితరులు.



జాన్వీ కపూర్
నయా లుక్

# 'బహిష్కరణ' ట్రైలర్ లాంచ్

యాభైకి పైగా చిత్రాల్లో హీరోయిన్‌గా, విలక్షణ పాత్రల్లో మెప్పించిన నటి అంజలి, తాజాగా ప్రధాన పాత్రలో జీ5, పిక్సల్ పిక్చర్స్ ఇండియా బ్యానర్స్‌పై రూపొందుతోన్న వెబ్ సిరీస్ 'బహిష్కరణ'. ముఖేశ్ ప్రజాపతి ఈ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందుతోన్న ఈ సిరీస్‌లో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. ఈ వెబ్ సిరీస్ జులై 19 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను టాలీవుడ్ కింగ్ నాగార్జున విడుదల చేశారు. అంజలి పాత్రను గమనిసేనత, ఓ వైపు ప్రేమ కురిపిస్తూనే మరోవైపు ఆగ్రహావేశంతో ఊగిపోయే ఆమె పాత్రను చూస్తుంటే ఆమె పోషించిన పాత్రలోని భావోద్వేగాలు ఎంత లోతుల్లో ఉన్నాయో అర్థమవుతుంది. శ్రీతేజ్, అనన్య నాగళ్ల పాత్రలతో పాటు ఊరి పెద్ద పాత్రలో రవీంద్రన్ విజయ్‌ను చూడొచ్చు. ప్రశాంతంగా ఉండే ఆ పల్లెటూరుకి అమ్మాయి ఎందుకు వచ్చింది, ఆమెకు అక్కడ ఎదురైన పరిస్థితులేంటి? ఆమె ఎవరిపై ప్రతీకాం తీర్చుకోవాలనుకుంది? అనే విషయాలు తెలియాలంటే జులై 19న జీ5లో స్ట్రీమింగ్ కానున్న బహిష్కరణ సిరీస్ చూడాల్సిందే. ట్రైలర్‌లో ప్రతి విజువల్, ప్రతి మాటా సిరీస్ గురించి లోతుగా ఏదో చెప్పే ప్రయత్నం చేస్తూనే ఉంది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా కట్ చేశారు ట్రైలర్‌ని. ఈ సిరీస్‌కు ప్రసన్న కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సిద్ధార్థ్ సదాశివుని సంగీతాన్ని సమకూరుస్తున్నారు. రవితేజ గిరిజాల ఎడిటర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. భారతదేశంలో అతిపెద్ద ఓటీటీ మాధ్యమం జీ5. పలు భాషల్లో వైవిధ్యమైన సినిమాలు, సిరీస్‌లతో ప్రేక్షకులకు అపరిమితమైన వినోదాన్ని అందిస్తోంది. ఇదే క్రమంలో 'బహిష్కరణ' వంటి డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఆడియెన్స్‌ను త్వరలోనే అలరించనుంది. నటీనటులు: అంజలి, రవీంద్ర విజయ్, శ్రీతేజ్, అనన్య నాగళ్ల, షణ్ముక్, చైతన్య సాగిరాజు, మహ్మద్ బాషా, బేబీ చైత్ర తదితరులు. సాంకేతిక వర్గం: నిర్మాణ సంస్థ: ఫిక్సల్ పిక్చర్స్ ఇండియా, నిర్మాత: ప్రశాంతి మలిశెట్టి, రైటర్-డైరెక్టర్: ముఖేష్ ప్రజాపతి, డైరెక్టర్ ఆఫ్ సినిమాటోగ్రఫీ: ప్రసన్న కుమార్, సంగీతం: సిద్ధార్థ్ సదాశివుని, ఎడిటర్: రవితేజ గిరిజాల, కాస్ట్యూమ్ డిజైనర్: అనూష పుంజాల, ఆర్ట్ డైరెక్టర్: ప్రియంక్రాంతి, కో-రైటర్: వంశీ కృష్ణ పొడపటి, డైలాగ్ రైటర్: శ్యామ్ చెన్ను, కో-డైరెక్టర్: రమేష్ బోనం, అసోసియేట్ డైరెక్టర్: ఆదిత్య ఆకురాతి, పి.ఆర్.ఒ: బియాండ్ మీడియా తదితరులు.



# 'మిస్టర్ బచ్చన్' ఫస్ట్ సింగిల్ సితార్

డైరెక్టర్ హరీషన శంకర్‌కు మ్యూజిక్‌లో మంచి టేస్ట్ ఉంది. ఆయన సినిమాలు థియేటర్లలో విడుదలకు ముందే మ్యూజికల్‌గా హిట్ అయ్యాయి. మాస్ మహారాజా రవితేజతో ప్రస్తుతం హరీష్ శంకర్ చేస్తున్న మిస్టర్ బచ్చన్ కూడా డిఫరెంట్ జానర్‌లతో కూడిన ఆల్బమ్, ప్రోమోతో అదరగొట్టిన తర్వాత, మేకర్స్ ఫస్ట్ సింగిల్-సితార్ లిరికల్ విడియోని రిలీజ్‌చేశారు. సుబ్రమణ్యం ఫర్ సేల్, గద్దలకొండ గణేషన తర్వాత మిక్కీ జె మేయర్ మళ్లీ హరీష్ శంకర్‌తో జతకట్టారు. ఈ పాల సితార్ సౌండ్స్‌తో ప్రారంభమవుతుంది. ఇది మ్యాజిక్ బీట్‌లతో కూడిన కంప్లీట్ క్లాసికల్ నెంబర్. కెవ్వు కేక, అస్మైక యోగ అనే రెండు చార్ట్‌బస్టర్‌ల తర్వాత, హరీష్, లిరిక్ రైటర్ సాహితీ రీయూనిట్‌లో వచ్చిన ఈ పాట మెస్మరైజింగ్ లిరిక్స్‌తో ఆకట్టుకుంది. ట్రాక్‌కి అందించిన పదాలు జెమ్స్, సాకేత్ కొమండూరి, సమీర భరద్వాజ్ వోకల్స్ అద్భుతంగా ఉన్నాయి. అలాగే చారులత మణి క్లాసిక్ రాగం ట్రూలీ క్లాసికల్. బ్యాక్ పాకెట్, హిప్ మూవ్‌లు ఎలిగెంట్‌గా ఉన్నాయి. రవితేజ స్టైలిష్ ఎటైర్‌లో యంగ్ అండ్ డాషింగ్‌గా కనిపించారు. భాగ్యశ్రీ బోర్స్ గ్లామరస్ దివాలా ఆకట్టుకుంది. వీరిద్దరూ ఆకట్టుకునే కెమిస్ట్రీని పంచుకున్నారు. రవితేజ డ్యాన్స్ మూమెంట్స్ ఎక్స్‌లెంట్‌గా ఉండగా, భాగ్యశ్రీ తన ఎలిగెంట్ మూమెంట్స్‌తో మెస్మరైజ్ చేసింది. శేఖర్ మాస్టర్ తన అద్భుతమైన కొరియోగ్రఫీతో విజువల్స్‌కి మరింత ఎలిగెన్స్ తీసుకొచ్చారు. అయాంకా బోస్ విజువల్స్ చాలా ఎనర్జిటిక్ అండ్ బ్యుటీఫుల్‌గా ఉన్నాయి. ఈ సినిమాలో జగపతి బాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ ప్రాజెక్ట్‌ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. నామ్‌తో సునా హోగా అనేది సినిమా ట్యాగ్ లైన్. ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి కాగ, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. తారాగణం: రవితేజ. భాగ్యక్ష బోర్సే, జగపతి బాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ ప్రాజెక్ట్‌ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. నామ్‌తో సునా హోగా అనేది సినిమా ట్యాగ్‌లైన్. ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి కాగా, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. తారాగణం: రవితేజ, భాగ్యశ్రీ బోర్సే, జగపతి బాబు, సచిన్ ఖేడేకర్.



# ఎపిక్ యాక్షన్ మూవీ 'కన్నప్ప'

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' మీదున్న అంచనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కన్నప్ప టీజర్ అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. ఇక తాజాగా విష్ణు తన కన్నప్ప సినిమాలో భాగంగా వాడిన విల్లు విశిష్టతను గురించి చెప్పుకొచ్చారు. కన్నప్పలో తిన్నడు వాడిన విల్లు కేవలం ఆయుధం మాత్రమే కాదు. ఆ ధనస్సు ధైర్యానికి సూచిక. తండ్రీకొడుకుల మధ్య బంధానికి సూచికగా నిలుస్తుంది. కన్నప్ప తండ్రి నాథనాథ తన చేతుల్లో తయారు చేసిన ఆ విల్లు కటుంబ వారసత్వంగా మారింది. ఆ విల్లుతో కన్నప్ప యుద్ధభూమిలో అసమానమైన బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తారు. కేవలం ఐదేళ్ల వయసున్న కన్నప్ప అనే యువకుడు ఓ సారి అడవిలో క్రూరమైన పులిని ఎదుర్కొంటాడు. ఒక సాధారణ కర్రతో పోరాటం చేసి ఆ పులి నుంచి తప్పించుకుంటాడు. అంత చిన్న వయసులో తన కొడుకు ధైర్యసాహసాల్ని చూసి నాథనాథుడు మురిసిపోతాడు. కన్నప్ప శౌర్యానికి ప్రతీకగా ప్రత్యేకమైన విల్లును తయారు చేస్తాడు. ఆ పులి ఎముకలు, దంతాలతో చేసిన ఆ విల్లు బలానికి, ధైర్యసాహసాలకి ప్రతీకగా నిలుస్తుంది. ఆ విల్లుని రెండుగా విరిస్తే యుద్ధంలో పోరాడేందుకు కత్తుల్లానూ ఉపయోగపడేలా రూపొందించారు. విష్ణు చెప్పిన కథను శ్రద్ధగా విన్న న్యూజిలాండ్‌లోని చిత్ర కళా దర్శకుడు క్రిస్ ప్రత్యేకమైన విల్లుని తయారు చేశారు. విష్ణు మంచు మాట్లాడుతూ, ఈ తిన్నడు విల్లు కన్నప్పలో అంతర్భాగం అయింది. అతను దాన్ని అచంచలమైన గర్వంతో ఉపయోగిస్తూ తన తెగను, అడవిలో సమతుల్యతను కాపాడుకుంటాడు. ఈ కథ యువతలో ధైర్యాన్ని నింపుతుంది. విన్న= వారందరిలో ఆశ్చర్యాన్ని రేకెత్తిస్తుంది. మేము అనుకున్నదాన్ని అనుకున్నట్లుగా రూపొందించినందుకు సంతోషంగా ఉంది అని అన్నారు. కన్నప్ప చిత్రంతో తెరపై మన పౌరాణిక గాథను ఆవిష్కరించబోతోన్నారు. ఈ చిత్రానికి ముఖేష్ సింగ్ దర్శకత్వం వహించారు. మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి ప్రఖ్యాత నటీనటులు భాగమయ్యారు. శివుని భక్తుడైన 'భక్తకన్నప్ప' ఆకర్షణీయమైన కథను అద్భుతంగా చెప్పబోతోన్నారు.



12-7pg5.qxd:12-7pg5.qxd 01/01/01 6:41 AM Page 1





## యాసిన్ మాలిక్‌కు ఉరిశిక్ష వేయాలి : ఎన్ఐఎ


### కేసు విచారణ నుంచి తప్పుకున్న న్యాయమూర్తి

**న్యూఢిల్లీ, జులై 11:** ఉగ్రవాదానికి నిధులు సమకూర్చిన కేసులో కాశ్మీరి ఉగ్రవాది యాసిన్ మాలిక్‌కు మరణశిక్ష విధించాలని జాతీయ దర్యాప్తు సంస్థ డిమాండ్ చేసింది. జీవిత ఖైదు విధిస్తూ గత యేడాది మే నెలలో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును ఢిల్లీ హైకోర్టులో అప్పీల్ చేసింది. గురువారం జస్టిస్ ప్రతిభా ఎం సింగ్, జస్టిస్ అమిత్ శర్మలతో కూడిన డివిజన్ బెంచ్ ముందుకు ఇది విచారణకు వచ్చింది. అయితే జస్టిస్ అమిత్ శర్మ విచారణ నుంచి తప్పుకున్నారు. దీంతో ఢిల్లీ హైకోర్టులోని మరో బెంచ్‌లో విచారణ కోసం ఆగస్టు 9న లిస్టింగ్ చేశారు. కాగా, గతంలో జస్టిస్ సిద్ధార్థ్ మృదుల్, జస్టిస్ తల్వంత్‌సింగ్‌లతో కూడిన బెంచ్ ముందుకు ఈ కేసు విచారణకు వచ్చింది. కేసును స్వయంగా వాదించుకున్న యాసిన్ మాలిక్ తీహార్ జైలులో ఉండటంతో జైలు సూపరింటెండెట్ ద్వారా ఆయనకు కోర్టు నోటీస్ జారి చేసింది. ఈ కేసులో ట్రయల్ కోర్టు రికార్డుకోసం కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. మరోవైపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఎన్ఐఎ తరఫున ఢిల్లీ హైకోర్టులో వాదించారు. నలుగురు ఐఎఎఫ్ సిబ్బందిహత్య, రుబయ్యా సయిద్‌ని కిడ్నాప్‌కు యాసిన్ మాలిక్ కారణమని ఆరోపించారు. ఆయుధాల్లో శిక్షణ పొందేందుకు యాసిన్ మాలిక్ 1980లో పాకిస్తాన్‌కు వెళ్లాడని కోర్టుకు తెలిపారు. జెకెఎల్ఎఫ్ చీఫ్ అయ్యేందుకు ఐఎస్ఐ అతడికి సహాయం చేసిందని ఆరోపించారు. ఇలాంటి భయంకరమైన టెర్రరిస్ట్ తన నేరాన్ని అంగీకరించిన కారణంగా ఉరిశిక్ష విధించకపోతే ఉగ్రవాదులు మరణశిక్షనుంచి తప్పించుకునే అవకాశం కలుగుతుందని వాదించారు.



## యుకె పార్లమెంట్‌లో భగవద్గీతపై ప్రమాణం చేసిన భారత్ సంతతి ఎంపి

**లండన్, జులై 11:** ఇటీవల ముగిసిన బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అక్కడి పార్లమెంట్ దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ కామన్స్‌లో భారత సంగతి హవా కొనసాగింది. మొత్తం 27 మంది చట్టసభకు ఎన్నికయ్యారు. వారిలో ఒకరైన శివాని రాజా ఎంపిగా ప్రమాణ స్వీకారం చేసిన విడియో నెట్టింట్లో షేర్ చేశారు. తాను భగవద్గీతపై ప్రమాణం చేసినట్లు వెల్లడించారు. లైసెస్టర్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి శివాని విజయం సాధించారు. ఆమె గెలుపుతో లేబర్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. 37 సంవత్సరాలుగా ఆ స్థానం లేబర్ పార్టీకి కంచుకోట. ప్రస్తుత ఎన్నికల్లో భారత సంతతి నేత రాజేశ్ అగర్వాల్‌ను ఓడించి, ఆ కోటను ఈ కన్జర్వేటివ్ నేత బద్దలు కొట్టారు. ఈ క్రమంలో ఎంపిగా ప్రమాణస్వీకారం చేసిన విడియోను ఆమె ఎక్స్ (ట్విటర్)లో షేర్ చేశారు. 'లైసెస్టర్ ఈస్టుకు ప్రాతినిథ్యం వహిస్తూ..పార్లమెంట్‌లో ప్రమాణం చేయడం గౌరవంగా భావిస్తున్నాను. రాజుకు విధేయతగా ఉంటానని గీతపై ప్రమాణం చేయడం గర్వంగా ఉంది' అని వ్యాఖ్యానించారు. గుజరాత్ మూలాలున్న ఈ 29 యేళ్ల శివాని వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు.



## ముగ్గురు కీలక నేతలతో బెంగాల్ సిఎం మమత భేటీ

**కోల్‌కతా, జులై 11:** దేశ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. నేడు (శుక్రవారం) ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్‌ను ముంబైలో కలవనున్నట్లు ఆమె చెప్పారు. వీలైతే అఖిలేష్‌యాదవ్‌నుకూడా కలిసే ఛాన్స్ ఉందన్నారు. కాగా, సిఎం మమతాబెనర్జీ గురువారం మాట్లాడుతూ.. 'వ్యాపారవేత్త ముఖేష్‌అంబానీ కుమారుడు వివాహం కోసం నేను ముంబై వెళ్తున్నాను ఇదే సమయంలో శుక్రవారం శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపి చీఫ్ శరద్‌పవార్‌తో సమావేశం కాబోతున్నాను.
ఈ సందర్భంగా దేశ రాజకీయాలపై చర్చించబోతున్నాము. లోక్‌సభ ఎన్నికల తర్వాత మొదటిసారిగా మేం భేటీ అవుతున్నాము. రేపటి భేటీకి అఖిలేష్‌యాదవ్ కూడి వచ్చే ఛాన్స్ ఉండి అని చెప్పుకొచ్చారు.

## నీట్‌పై సుప్రీం కోర్టు విచారణ

# 18కి వాయిదా!



**న్యూఢిల్లీ, జులై11:** నీట్-యూజీ (2024) పరీక్షల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టిన భారత సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్-యూజీ (2024) పరీక్షల అక్రమ వ్యవహారంపై మరోసారి విచారణ చేపట్టిన భారత సర్వోన్న న్యాయస్థానం తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. తొలుత దీనిపై శుక్రవారమే విచారణ చేపడతామని చెప్పినప్పటికీ సొలిసిటర్ జనరల్ అభ్యర్థన మేరకు వాయిదాను పొడిగించింది. 'జులై8న ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ వ్యవహారంపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ స్పందనలు తెలియజేశాయి. ఆ అఫిడవిట్లు అందరూ పిటిషన్ దారులకు ఇంకా చేరలేదు. వాటిని పరిశీలించేందుకు వీలుగా సమయమిస్తూ తదుపరి విచారణ జులై 18కి వాయిదా వేస్తున్నాం' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్ర చూడ్ పేర్కొన్నారు. లీకైన ఆ నీట్ ప్రశ్నపత్రం బీహార్‌లోని ఒక్క పరీక్ష కేంద్రానికే పరిమితమైందని, విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.
అంతేకా కుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఇది వ్యాప్తి చెందలేదని పేర్కొన్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన నివేదికను న్యాయస్థానానికి సీల్డ్ కవర్‌లో గురువారం అందజేసింది. నీట్ ప్రశ్నపత్రం లీకైన మాట వాస్తవమని తేలడంతో ఇందులో అవకతవకలు జరిగాయనడంలో ఎటువంటి సందేహం లేదని సుప్రీం కోర్టు ఇటీవల పేర్కొన్న విషయం తెలుసుకోవాలని అభిప్రాయపడింది. ఈ క్రమంలోనే ఎన్‌టీఏ, కేంద్రంతోపాటు సీబీఐ నుంచి నివేదికలు కోరింది.

## డేట్ మార్చి.. పేపర్ స్క్రీన్ షాట్ వైరల్ చేసి ..


### యుజిసి నెట్ పేపర్ లీక్ ఆరోపణలపై సిబిఐ!



**న్యూఢిల్లీ, జులై 11 :** యుజిసి నెట్ పేపర్ లీక్ వెనక విస్తృత స్థాయి కుట్రకోణం లేదని సిబిఐ విచారణలో వెల్లడైంది.యుజిసి నెట్ పరీక్షలో అవకతవలకు జరిగాయన్న ఆరోపణలపై సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఆ ప్రశ్నపత్రం వక్రీకరించిన స్క్రీన్ షాట్‌ను షేర్ చేసిన ఓ విద్యార్థిపై ఛార్జిషీట్ దాఖలు చేయనుంది. ఈ స్క్రీన్‌షాట్ ఆన్‌లైన్‌లో వైరల్‌కావడంతో కేంద్ర విద్యాశాఖ పరీక్షను రద్దుచేసినసంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో విస్తృత స్థాయి కుట్ర ఏమీ జరగలేదని సిబిఐ గుర్తించింది. లీకైన ఆ ప్రశ్న పత్రం వక్రీకరించిందని, ఆ స్క్రీన్ షాట్ ఆన్‌లైన్‌లో చక్కర్లు కొట్టడం వెనుక ఒక పాఠశాల విద్యార్థి ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఒక యాప్ ద్వారా ఈ చర్యకు ఒడిగట్టారని చెప్పారు. దానిపై డేట్‌ను జూన్ 17గా మార్పు చేశారని తెలిపారు. తన వద్ద తర్వాత పరీక్ష పత్రం కూడా ఉందని నమ్మించి, కొంత డబ్బు సంపాదించేందుకు దానిని వైరల్ చేసినట్లు వెల్లడించారు. అది మార్పులు చేసి పేపర్ అని ఫోరెన్సిక్ నిపుణులు గుర్తించినట్లు చెప్పారు. అలాగే ఈ వివరాలను సిబిఐ అనధికారికంగా ప్రభుత్వానికి వెల్లడించిందని,ఆ విద్యార్థిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అర్హత సాధించడానికి, పీహెచ్‌డీలో ప్రవేశాలకు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హతకోసం జూన్ 18న దేశవ్యాప్తంగా యుజిసి నెట్ పరీక్ష రెండు షిఫ్ట్‌లు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షలో అక్రమాలు జరిగాయంటూ కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో పనిచేసే భారతీయ సైబర్ నేర విచారణ సమన్వయ కేంద్రానికి చెందిన జాతీయ సైబర్ నేరహెచ్చరికల విశ్లేషణ విభాగం యూజిసికి ఓ నివేదిక ఇచ్చింది. దీంతో పరీక్షల్లో అవకతవకలు జరిగాయనడానికి ప్రాథమిక ఆధారాలున్నాయని యూజిసి నిర్ధారించింది. పారదర్శకత, విశ్వసనీయత కోసం ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు విద్యాశాఖ సంచలన ప్రకటనచేసింది. దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో పెన్నును, పేపర్ విధానంలో నిర్వహించిన ఈ పరీక్షను 9 లక్షల మందికి పైగా విద్యార్థులు రాశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై గురువారం సిబిఐ అఫిడవిట్ దాఖలు చేసింది. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ దీనిలోని వివరాలను కొన్ని జాతీయ మీడియా కథనాలు ప్రచురించాయి. నీట్ పేపర్ లీక్ విస్తృత స్థాయిలో జరగలేదని, ఒక ప్రాంతానికే పరిమితమని దర్యాప్తు సంస్థ తన అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు వెల్లడించాయి. బీహార్‌లో ఒక పరీక్ష కేంద్రంలో మాత్రమే పేపర్ లీక్ జరిగిందని, అది కొద్దిమంది విద్యార్థులపై మాత్రమే ప్రభావం చూపిందని సిబిఐ పేర్కొన్నట్లు సమాచారం.
అలాగే లీకైన పేపర్ ఆన్ లైన్‌లో చక్కర్లు కొట్టలేదని తన నివేదికలో ప్రస్తావించింది. ఇదిలా ఉంటే. కేంద్రం వాదన కూడా ఇదే తరహాలో ఉంది. నీట్ (యుజిలో)మాల్ ప్రాక్టీస్ జరిగిందనడానికి గానీ, కొన్ని కేంద్రాల్లో విద్యార్థులు లబ్ది పొందేలా అక్రమాలు జరిగాయనడానికి గానీ ఎలాంటి ఆధారాల్లేవని కోర్టుకు సమర్పించిన పత్రాల్లో స్పష్టం చేసింది.

## బైడెన్ నాతో గోల్ఫ్‌గేమ్ గెలిస్తే పదిలక్షల డాలర్లిస్తా...

### డొనాల్డ్ ట్రంప్



**ఫ్లోరిడా, జులై 11:** అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థులు పోటాపోటీ ప్రచారంలో ఒకరిపై ఒకరు సవాళ్లు కూడా విసురుకుంటున్నారు. రోజురోజుకూ ప్రచారం ఉధృతం అవుతోంది. దూకుడుమీదున్న డొనాల్డ్‌ట్రంప్ బైడెన్‌పై మరో సవాల్ విసిరారు. తన దక్షిణఫ్లోరిడాలో ఉన్న డోరల్ రేస్‌కోర్సు గ్రౌండ్‌లో గోల్ఫ్‌మ్యాచ్ ఆడి గెలిస్తే తానుకోరిన విధంగా పదిలక్షల డాలర్లు విరాళం ఇస్తానని సవాల్‌చేసారు. బ్లూమాన్‌స్టర్‌కోర్సు ర్యాలీలో ట్రంప్ మాట్లాడుతూ నేను బైడెన్‌ను సవాల్‌చేస్తానని, 18 హోల్ గోల్ఫ్‌మ్యాచ్ ఇక్కడ ఉందని డోరల్ బ్లూమాన్‌స్టర్‌లో తనతో ఆడి గెలిస్తే మిలియన్ డాలర్లు విరాళం బైడెన్ కోరినట్లు అందచేస్తానని సవాల్‌చేసారు.తాను చేసిన సవాల్‌ను స్వీకరిస్తే ఇదే ప్రపంచంలో అత్యంత చరిత్రాత్మకమైన, ప్రతిష్ఠాకరమైన మ్యాచ్ అవుతుందని రైడర్ కప్ లేదా మాస్టర్స్ కప్ అవుతుందని ఆయన అన్నారు. కనీసం పదిస్ట్రోక్స్ అడ్వాన్టేజ్ తీసుకోవచ్చని, అదే 20 స్ట్రోక్స్‌కు సమానమవుతుందని అన్నారు. బైడెన్ కనుక గెలిస్తే ఆయన చెప్పిన సంస్థ లేదా ఆయన కోరినవిధంగా మిలియన్‌డాలర్లు విరాళం ఇస్తానని ఇదే తన బెట్టింగ్ అని పేర్కొన్నారు. అయితే తన సవాల్‌ను బైడెన్ స్వీకరిస్తాడని అనుకోనని కూడా ఎద్దేవాచేసారు. ట్రంప్ ఆలోచనలన్నీ వేరుగా ఉంటాయని, బైడెన్ నిరంతరం దేశ అభివృద్ధి, ఆర్థికవృద్ధిపైనే ఫోకస్ పెడతారని దేశ సర్వతోముఖాభివృద్ధికి బైడెన్ కృషిచేస్తే ట్రంప్ మాత్రం ఇలా బెట్టింగ్‌లు కడుతూ ఉంటారని బైడెన్ ప్రతినిధి జేమ్స్ సింగర్‌ప్రతివిమర్శలు చేసారు.
ప్రజలనుంచి తప్పించుకునేందుకే ఈ ట్రిక్కులని, సీరియల్ కిల్లర్లను విందుకు ఆహ్వానించడం, ప్రాజెక్టు 2025 రూపశిల్పి టామ్ హోమన్‌ను ప్రశంసించడం వంటివి ట్రంప్ చేష్టలను గుర్తుకు తెస్తున్నాయని అన్నారు. గడ చిన 12 రోజులుగా డొనాల్డ్ ట్రంప్ ప్రజల్లో కనిపించడంలేదని ఆయన గుర్తుచేసారు. అయితే మేంకూడా ట్రంప్‌కు సవాళ్లు విసురుతున్నామని, ఉపాధి కల్పనచేయాలని, పుతిన్‌కు ధీటుగా వ్యవహరించాలని సవాల్‌చేసారు. ట్రంప్ పుతిన్‌కు మోకరిల్లుతారని, ఉపాధి కల్పన చేయలేకపోతే 3 మిలియన్ల నష్టపోవాల్సి ఉంటుందని సింగర్ ఎద్దేవాచేసారు.

## ప్రతి లక్ష మందిలో 12.4మంది ఆత్మహత్యలు!

**న్యూఢిల్లీ, జులై 11:** భారత్‌లో ఆత్మహత్మలకు పాల్పడుతున్న సంఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో అంచనాలప్రకారంచూస్తే ప్రతి లక్షమందిలో 12.4 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 2022లో అయితే భారత్ మొత్తం మీద 1.71 లక్షలమంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు డేటా చెపుతోంది. ఆరోగ్యనిపుణుల అంచనాలప్రకారంచూస్తే ఎక్కువగా మానసిక ఒత్తిడికి లోనుకావడమేనని, మానసిక అనారోగ్యం ఒక్కొక్కరిలో వారసత్వం కూడా సంక్రమిస్తుందని చెపుతున్నారు.
మాకు వస్తున్న ఎక్కువ కేసుల్లో మానసిక దౌర్బల్యంతోనే ఎక్కువమంది ఆత్మహత్యల పాలవుతున్న కేసులు వస్తున్నట్లు గంగారాం ఆసుపత్రిలో మానసిక వైద్యనిపుణులు రాజీవ్‌మెహతా చెపుతున్నారు. ఆర్థికబాధలు, బంధుత్వాలపరంగా సమస్యలు, ఆరోగ్య సమస్యలు, విధుల్లో ఒత్తిళ్లు వంటివి కూడా కారణం అవుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ నాలుగు అంశాలే ఎక్కువగా ఆత్మహత్యలకు హేతువుగా ఉన్నాయి.
వీటికితోడు పెరుగుతున్న అసహనం, మానసిక చిత్తచాంచల్యానికి తోడవుతున్నట్లు వైద్య నిపుణులు చెపుతున్నారు. 50 నుంచి 90శాతం ఆత్మహత్యల కేసులన్నీ కూడా మానసిక



అనారోగ్యం, ఒత్తిడి కారణంగానే జరుగుతున్నాయి. వీటికితోడు చికాకు అసహనం బైపోలార్ డిజార్డర్ వంటివి కూడా ఒక కారణం అవుతున్నట్లు తేలింది.
భారతావనిలో ఇపుడు ఆత్మహత్యలకు పాల్పడుతుండటం అనేది అతిపెద్ద సంక్షోభంగా మారుతోంది. ఎక్కువగా యువతలో పెరుగుతున్న మానసిక దౌర్బల్యం ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నట్లు నిపుణులు చెపుతున్నారు. ఆర్థిక కష్టాలు, వైద్యఆరోగ్యపరిస్థితులు, వ్యక్తిగతంగా జరిగే నష్టాలు, ఒంటరి జీవితం, ఏకాకి అవుతున్నామన్న న్యూనతా భావం వంటివికూడా ఆత్మహత్యలకు హేతువుగా మారాయని లివ్‌లౌవ్ లాఫ్ సంస్థ మానసిక వైద్యులు శ్యామ్‌భట్ తెలిపారు. భారత్‌లో పెరుగుతున్న ఆత్మహత్యలకు అందోళన కలిగించే అంశమని ఫోర్టిస్ మెమోరియల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ మానసిక వైద్యనిపుణులు శాంభవి జైమాన్ అన్నారు. మానసిక చాంచల్యంతోపాటు ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం, ఆర్థిక అస్థిరత, భారీ ఎత్తున పేరున్న రుణభారం వంటివికూడా ఆత్మహత్యలకు దారితీస్తున్నట్లు తేలింది. అలాగే వ్యాపారంలో నష్టాలు కూడా మరికొంత తోడవుతున్నాయి. వీటికి అదనంగా అన్నింటికంటే ముఖ్యంగా కుటుంబం బంధాలు, వైవాహిక జీవితంలో ఎదురయ్యే సమస్యలు, వివాహ బంధం తెగిపోవడం వంటివికూడా ఆత్మహత్యలకు దారితీస్తున్నట్లు అధ్యయనంలో తేలింది.
దురదృష్టం కొద్దీ భయం, ఆత్మహత్యలగురించిన చర్చలు కూడా కొందరికి విపరీతమైన ఆలోచనలు వచ్చి ఆత్మహత్యలవైపు పరుగులు పెడుతున్నారు. తరచూ తమకు ఎదురవుతున్న అపకీర్తికూడా ఒకింత ఆత్మహత్యలకు కారణం అవుతోంది. ఈసమస్యలు ఎదుర్కొంటున్న వారిని ఛీదరించుకోకుండా వారికి సరైన ప్రోత్సాహం సహకారం అందించి మానసిక వైద్యులను సంప్రదించేటట్లు చేయాలని, వారికి సకాలంలో చికిత్స అందించడమే వారికి మేలు అని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు.



ఢిల్లీలో వరదనీటిలో చిక్కుకున్న బాధితులకు సహాయం అందించిన ఇండియన్ ఆర్మీ

## పిడుగుపాట్లతో వణికిన యుపి

### ఒక్కరోజే 38 మంది మృతి!

**లక్నో, జులై 11:** ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాలను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. ఈశాన్యంలోని అస్సాంతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలను వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో పిడుగుపాటు కారణంగా 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మరణాలన్నీ ఒక్కరోజులోనే సంభవించడం గమనార్హం. వీటి కారణంగా మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది. వరదల కారణంగా యుపిలో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. వేరువేరు ప్రాంతాల్లో పడిన పిడుగుల కారణంగా 38 మంది మృత్యువాత పడ్డారు. వీరిలో ఓ మహిళ, చిన్నారులుకూడా ఉండటం విషాదకరం. పిడుగుపాటు వల్ల ప్రతాప్‌గఢ్‌లో అత్యధికంగా 11 మంది మరణించారు. సుల్తాన్‌పుర్‌లో ఏడుగురు, చందౌలీలో ఆరుగురు, మెయిన్‌పురలో అయిదుగురు, ప్రయాగ్‌రాజ్‌లో నలుగురు, మరికొన్ని జిల్లాల్లో ఒక్కో మరణం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. రానున్న అయిదు రోజుల్లో యుపిలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పొరుగు రాష్ట్రాలు సహా కేంద్రపాలిత ప్రాంతాల్లో తీవ్ర వర్షపాతం కొనసాగుతుందని అంచనా వేసింది. కాగా ముంబయి నగరంలో వర్షం భీభత్సం సృష్టిస్తోంది. రాబోయే మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో కొన్ని ప్రాంతాలకు ఐఎండి ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## రెండు రోజులు తల్లిదండ్రులతో గడపండి

### ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు ఇచ్చిన అసోం ప్రభుత్వం



**దిస్పూర్, జులై 11:** నిత్యం పని ఒత్తిడితో బిజీగా ఉండే ప్రభుత్వ ఉద్యోగులకు అసోం ప్రభుత్వం ఏటా ఏదో ఒక నెలలో రెండు రోజులపాటు ప్రత్యేక సాధారణ సెలవులు ఇస్తున్న విషయం తెలిసిందే. ఆ రెండు రోజులు ఒత్తిడిని పక్కన పెట్టి తల్లిదండ్రులు, అత్తమామలతో సమయం గడిపేందుకు ఈవీలు కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఈయేడాదికూడా ప్రభుత్వ ఉద్యోగులకు రెండు రోజులపాటు ప్రత్యేక సాధారణ సెలవులు ప్రకటించింది. నవంబర్ 6,8 తేదీల్లో ఉద్యోగులు ఈ సెలవులను ఉపయోగించుకోవచ్చని ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ తల్లిదండ్రులు, అత్తమామలతో సమయం గడిపేందుకు హిమంత బిశ్వశర్మ నేతృత్వంలోని అసోం ప్రభుత్వం రెండు రోజులు ప్రత్యేక సెలవులు ప్రకటించింది. నవంబర్ 6,8వ తేదీల్లో ఈ సెలవులను ఉద్యోగులు ఉపయోగించుకోవచ్చు అని పేర్కొంది.
అయితే 7వ తేదీ ఛత్ పూజ, 9వ తేదీ రెండో శనివారం కావడంతో ఉద్యోగులకు మొత్తం నాలుగురోజులు కలిసొచ్చిందని పేర్కొంది. ఈ సెలవులు వ్యక్తిగత ప్రయోజనం, వ్యక్తిగత ఆనందం కోసం మాత్రం ఉపయోగించుకోకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేవలం తల్లిదండ్రులు, అత్తమామలతో సమయం గడిపేందుకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించింది. వారిని గౌరవించి, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొంది. తల్లిదండ్రులు, అత్తమామలు లేని ఉద్యోగులు ఈ సెలవులకు అర్హులు కాదని తన ప్రకటనలో స్పష్టం చేసింది.

## మనీష్ సిసోడియా కేసు విచారణనుంచి తప్పుకున్న జస్టిస్ సంజీవ్‌కుమార్

**న్యూఢిల్లీ, జులై 11:** ఢిల్లీ ఆప్ సర్కారులో ఉపముఖ్యమంత్రిగాపనిచేసి మద్యం కుంభకోణం కేసులో జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్న మనీష్ సిసోడియా బెయిల్‌పిటిషన్ విచారించాల్సిన బెంచ్‌నుంచి న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ కుమార్ తప్పుకున్నారు. ముగ్గురుసభ్యులున్న బెంచ్‌పై మరో న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈ సమాచారాన్ని సిసోడియా న్యాయవాది అభిషేక్‌మనుసింఘ్వికి తెలియజేసారు. వ్యక్తిగత కారణాల రీత్యా సంజీవ్‌కుమార్ ఈ కేసును విచారించలేరని జస్టిస్ ఖన్నా వెల్లడించారు. తదనంతరం ఈకేసు విచారణను ఈనెల 15వ తేదీకి మరో బెంచ్‌కు దాఖలుచేసేందుకు వాయిదావేసారు. ఈ కేసు విచారణకు చీఫ్‌జస్టిస్ మరో బెంచ్‌కు రిఫర్‌చేయాల్సి ఉంటుంది. మాస్టర్ రోస్టర్ చీఫ్‌జస్టిస్ కావడంతో మరో బెంచ్‌కు ఈ కేసు బదలీ అవుతుందని చెప్పారు. ఆప్ నేత మనీష్ సిసోడియా కౌన్సెల్ చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్‌కు బెయిల్ పిటిషన్‌ను అత్యవసర విచారణచేయాలనికోరారు. సర్వోన్నత న్యాయస్థానం బెయిల్ తిరస్కరించడంపై సవాల్‌చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్లను దాఖలుచేసుకోవచ్చని అనుమతించడంతోనే మనీష్ ఇపుడు ఆపిటిషన్లను అత్యవసర విచారణచేయాలని కోరుతున్నారు. గతనెలలోనే సుప్రీంకోర్టు ఈ డిప్యూటి సిఎం బెయిల్‌పిటిషన్‌ను విచారణచేసింది. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ మనీలాండరింగ్ కేసు, లిక్కర్ కుంభకోణంలో తుది ఛార్జిషీటును ఈనెల 3వ తేదీ దాఖలు చేస్తామని చెప్పారు.

## హర్యానాలో ఐఎన్ఎల్డీ, బిఎస్పీలు చెట్టపట్టాల్!

### 53 స్థానాల్లో ఐఎన్ఎల్డీ, 37 స్థానాల్లో బిఎస్పీ పోటీకి అంగీకారం



**చండీఘర్, జులై 11:** హర్యానాలో ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్డీ), మాయావతి నేతృత్వంలోని బహుజనసమాజ్ పార్టీలు తాజాగా ఎన్నికలకు ముందస్తు పొత్తులు ఏర్పరుచుకున్నాయి. ఇద్దరు సమిష్టిగా కలిసి అక్టోబరులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని నిర్ణయించారు. ఐఎన్ఎల్డీ సెక్రటరీ జనరల్ అభయ్‌చౌతాలా, బిఎస్పీ జాతీయ కోఆర్డినేటర్ ఆకాశ్ ఆనంద్‌లు సంయుక్తంగా మీడియాతో మాట్లాడుతూ ఇతర భావసారూప్యత కలిగిన పార్టీలను సైతం తమతో కలుపుకుని వెళతామని చెప్పారు. తమ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి అభయ్‌చౌతాలా కొనసాగేందుకు నిర్ణయించారు. మాజీ డిప్యూటీ ప్రధాన మంత్రి చౌదరి దేవీలాల్ మనుమడే అభయ్‌చౌతాలా. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 90స్థానాలకుగాను 53 స్థానల్లో పోటీచేస్తుంది.
బిఎస్పీ 37 స్థానాల్లో పోటీచే స్తుంది. కాంట్రాక్టు పద్ధతి ఉద్యోగాల స్థానంలో శాశ్వతప్రాతిపదికన ఉద్యోగాలు కల్పిస్తామని, విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు ప్రతి కుటుంబం లోను సౌర విద్యుత్ ఏర్పాటుచేస్తామని, దీనివల్ల 500లోపే విద్యుత్ బిల్లు వస్తుందని తేలింది. ఉచిత మంచి నీరు, వృద్ధాప్యపింఛన్లు నెలకు 7500 రూపాయలున నిరుద్యోగ యువతకు 21 వేల రూపాయల భృతి కల్పించాలని తమ మేనిఫెస్టోను రూపొందిస్తామని ఉభయులు చెప్పారు. ఇక ఎస్సీ కులాలకు సంబంధించి వందగజాల స్థలం ప్రతి కుటుంబానికి ఇస్తామన్నారు.
పోటీపరీక్షలకు ఉచిత శిక్షణ,పదో తరగతి వరకూ ఉచిత విద్య వంటివి కల్పించ నున్నట్లు నాయకులు ప్రకటించారు. ఐఎన్ ఎల్డీలో వెల్లువెత్తిన అంతర్గత అసమ్మతితో ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చౌతాల మనుమడు దుష్యంత్ చౌతాలా పార్టీని చీల్చి 2018లో జన్‌నాయక్ జనతాపార్టీని ఏర్పాటు చేసారు. 2019లో బిజెపికి మద్దతిచ్చి ప్రభుత్వం ఏర్పాటులో సహకరించింది. ఆ తర్వాత ఈ ఏడాది మార్చినెలలోనే తన మద్దతును ఉపసంహ రించుకున్నది.

# మంత్రి లోకేష్ వాట్సాప్ బ్లాక్

## - స్వయంగా మెయిల్ చూసి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా: మంత్రి లోకేష్

**అమరావతి, జూలై 11, ప్రభాతవార్త ప్రతినిధి:** సమస్య ఏదైనా, సహాయం కావాలన్నా ఇక నుంచి తనకు 'హలో.లోకేష్ఎట్దిరేట్ఏపి.జిఒవి.ఇన్'మెయిల్ ఐడికి పంపాలని విద్యా,ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నులమూలల నుంచి తమ సమస్యలు పరిష్కరించాలంటూ పంపుతున్న మెసేజ్లు పోటెత్తటంతో మంత్రి నారా లోకేష్ వాట్సప్ను మెటా బ్లాక్ చేసింది. ప్రజల సమస్యలు పరిష్కరించటమే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి నారా లోకేష్ వాట్సప్ బ్లాక్ కావటం, తరచూ ఇదే సమస్యల ఉత్పన్నం అవుతుండటంతో తన వ్యక్తిగత మెయిల్ ఐడి కి ప్రజలు తమ వినతులు, సమస్యలు పంపించాలని మంత్రి లోకేష్ ఒక ప్రకటనలో కోరారు. సాయం కోసం వచ్చే ప్రజలకు తన ఇంటి తలుపులు ఎపుడూ తెరిచే ఉంటాయని ఎన్నికలకు ముందే నారా లోకేష్ ప్రకటించారు. ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక, ప్రతిరోజు ప్రజల్ని కలిసి వారి సమస్యలు తెలుసుకునే ప్రజాదర్బార్ ఉండవల్లి నివాసంలో నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో తన వాట్సప్కు వచ్చిన మెసేజ్కు రియాక్ట్ అయ్యి, 25 మంది దివ్యాంగ విద్యార్థుల సమస్యను పరిష్కరించిన సంగతి తెలిసిందే. మంత్రి నారా లోకేష్ దృష్టికి సమస్య తీసుకెళితే చాలు పరిష్కారం అయిపోతుందని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు నమ్ముతున్నారు. వేలాది మంది తమ సమస్యలను ఒకేసారి మంత్రి నారా లోకేష్కు వాట్సప్ చేయటం వల్ల సాంకేతిక సమస్యతో బ్లాక్ అయ్యింది. తనకు సమాచారం పంపి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తానే హ్యాండిల్ చేసేపర్సనల్ మెయిల్ ఐడి 'హలో.లోకేష్ఎట్దిరేట్ఏపి.జిఒవి.ఇన్' కు సమస్యలన్నీ పంపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పాదయాత్రలో యువతకు తనను దగ్గరగా చేర్చిన హలో లోకేష్ కార్యక్రమం పేరుతోనే ఈ మెయిల్ ఐడి క్రియేట్ చేసుకున్న మంత్రి. తానే అందరి సమస్యలు నేరుగా అడ్రస్ చేస్తానని తెలిపారు. పేరు, ఊరు మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి, సమస్య- సహాయానికి సంబంధించిన పూర్తివివరాలు వినతుల్లో పొందుపరచాలని సూచించారు.'

హలో.లోకేష్ఎట్దిరేట్ఏపి.జిఒవి.ఇన్' మెయిల్ చేస్తే తాను స్పందిస్తానని తెలిపారు. వాట్సప్ తరచూ బ్లాక్ అవ్వటంతో ప్రజలు పంపే మెసేజ్ను చూసే

అవకాశం ఉండటం లేదని, దయచేసి అందరూ మెయిల్ ఐడికే వినతులు పంపించాలని మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో విన్నవించారు.



విమానాశ్రయం మ్యాప్ను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటాం

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

## భోగాపురం విమానాశ్రయ పనులు సందర్శన

**విజయనగరం,జూలై 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్డిఎ కూటమికి ఉత్తరాంధ్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారని, ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. భోగాపురం విమానాశ్రయ పనులు పరిశీలించేందుకు ఆయన గురువారం వచ్చారు. పనులను పరిశీలించిన అనంతరం ఆయన ప్రజాప్రతినిధులు, విలేకర్లతో మాట్లాడారు. ఉత్తరాంధ్రలో తమ కూటమికి బ్రహ్మరథం పట్టారని అన్నారు. ఓట్ల వర్షం కురిపించారని అన్నారు. రాష్ట్రమంతటా సునామీ వచ్చిందని, ఆ సునామీలో నంబరు 1 ఉత్తరాంధ్ర అని ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. తాను సందేశం ఇవ్వాలనే ఇక్కడకు వచ్చానని అన్నారు. ఎప్పుడు కూడా ఓట్లు వేసిన వర్గాలను కాని, ప్రాంతాలను కాని మరిచిపోవడం సబబు కాదని, అందరికీ న్యాయం చేస్తామని ఆయన ప్రకటించారు ఉత్తరాంధ్రకు అదనంగా చేయాల్సి ఉందని అన్నారు ఆ నమ్మకం కూడా తమమీద పెట్టుకున్నారని, తన పర్యటన షేడ్యూల్ కూడా జిల్లా ల పర్యటనలో ముందు ఉత్తరాంధ్రకే వచ్చానని అన్నారు. తర్వాత రాయలసీమకు వెళ్తున్నానని చెప్పారు. విమానాశ్రమం పనుల పూర్తి విషయంలో వాళ్ల 2026 జూన్ అంటున్నారని, తాను ఇంకా ముందే పూర్తి చేయాలని చెబుతున్నానని అన్నారు. ఈ ప్రోజెక్టను పరుగెత్తిస్తామని అన్నారు. రామ్మోహన్ నాయుడుకు చెప్పానని,తాను పోలవరాన్ని ఎలా అయితే రెగ్యులర్గా సమీక్షిస్తానో విమానాశ్రయం ప్రోజెక్టును కూడా అలాగే చేయాలని చెప్పానని అన్నారు. అన్ని ఎయిర్పోర్టులను చూసిన తర్వాత యూజర్స్ ఫ్రెండ్లీ, లేటెస్ట్ టెక్నాలజీస్లఓ ఒక మోస్ట్ మోడరన్ ఎయిర్ పోర్టు, విశాఖపట్నం రావాలని , దానికి దోహదం చేయాలని కోరినట్లు ఆయన వెల్లడించారు. తాను మొదటి ఎయిర్పోర్టు జిఎంఆర్కు ఇచ్చినపుడు చాలా టేస్ట్ చేశానని, 20-30 నమూనాలు తయారు చేశారని, అప్పుడే దేశంలో గ్రీన్ పీల్డ్ ఎయిర్పోర్టులు వచ్చాయని ఆయన అనానరు. హైదరాబాద్తో ప్రారంభమైన తర్వాత వీళ్ల అభివృద్ధి చెందారని అన్నారు. దేశం అభివృద్ధి చెందిందని, అభివృద్ధికి ఒక మూలంఆ, గ్రోత్ ఇంజిన్గా విమానాశ్రయాల డెవలప్ రూల్ తయారయిందని చంద్రబాబు అన్నారు. అవసరమైతే మళ్లీ భోగాపురం వస్తానని, ఎయిర్పోర్టుకు సమాంతరంగా మరో 5-6 ఎయిర్పోర్టులు వస్తాయని అన్నరు. కుప్పం, దగదర్తి, నాగార్జున సాగర్ లతో పాటు మూలపేట కూడా ఆలోచిస్తున్నాయని ఆయన తెలిపారు. ఇది ప్రారంభం మాత్రమేనని, విశాఖపట్నం రుణం తీర్చుకుంటామని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు చూపించిన అభిమానానికి ఎన్ని సమస్యలు ఉన్నా సపోర్టుగా ఉంటామని ఆయన వెల్లడించారు. జనసేన అధినేత పవన్కళ్యాణ్ కి కూడా పూర్తి సపోర్టు ఉండే ప్రాంతమిదని, అందుకే టిడిపి, బిజెపి, జనసేన కలిసిన తర్వాత ఒక సునామీ క్రియేట్ అయిందని ఆయన పేర్కొన్నారు. హిస్టారికల్ విక్టరీ వచి ్చందని, ఐయామ్ వెరీ హ్యాపీ అని చంద్రబాబు అన్నారు. భోగాపురం విమానాశ్రయం ఫేజ్ 1 పనులు 4700 కోట్ల రూపాయిలతో ప్రారంభమయ్యాయని ఆయన ప్రకటించారు. విశాఖపట్నం ఎయిర్పోర్టు 2.8 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందిస్తున్నదని,

భోగాపురం ఎయిర్పోర్టు 4.5 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందించేలా స్టార్ట్ అవుతుందని చంద్రబాబునాయుడు అన్నారు. ప్రస్తుతం 2200 ఎకరాలు వీరి అధీనంలో ఉందని, మరో 500 ఎకరాలు కూడా ఇవ్వడానికి ఆమోదం తెలుపుతున్నామని ఆయన అన్నారు. ఇంత వరకు 31.8 శాతం పనులు జరిగాయని ఆయన అన్నార. ఎకనమిక్ హబ్గా భోగాపురాన్ని తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఈ విమానా శ్రయం పూర్తయితే రాయగడ, కోరాపుట్,మల్కన్గిరి, ఈస్టు గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాలకు అనుసంధానం ఏర్పడుతుందని అన్నారు.

# పల్నాడులో ప్రబలిన అతిసార

## - పిడుగురాళ్ల పట్టణంలో 60 కేసులు - డయేరియా మృతుల కుటుంబానికి మంత్రి, ఎమ్మెల్యే పరామర్శ

**నరసరావుపేట, (పల్నాడుజిల్లా), జూలై 11 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ళ పట్టణంలో 60 డయేరియా కేసులు నమోదు కావటంపై ఆందోళన వ్యక్తం మవుతోంది. స్థానికులు దీనిపై తీవ్రమైన భయానికి గురి అవుతున్నారు. ఇప్పిటికే డయేరియా సోకి సిద్దికి అనే బాలుడు, మరోకరు మృతిచెందటం అక్కడ పరిస్థితికి అద్దం పడుతుంది. కాగా వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని లెనిన్ నగర్, మారుతి నగర్లకు కృష్ణనది నుండి మంచి నీరు అందించేందుకు 16కిలోమీటర్ల పైపులైన్ ఉంది. దీంతో పాటు పట్టనంలో 7 పవర్బోర్స్, 36వరకు చేతి పంపులు ఉన్నాయి.

కాగా ఒక పవర్ బోర్లో నైట్రేట్ ఉన్నట్లు అధికారులు డయేరియా సోకిన తర్వాత గుర్తించారు. అదే విధంగా కృష్ణా వాటర్ పైప్లైన్ లీకేజి ఉండటంతో మంచినీరు కలుషిత మైందని చెపుతున్నారు. అంతే గాక డయేరియాతో పాటు మృతులకు ఇతర జబ్బులు ఉన్నట్లు వైద్య పరీక్షలు చెప్పుతున్నాయని అధికార వర్గాలు అంటున్నాయి. దీనికి సంబంధించి నీటిని పరీక్ష కోసం విజయవాడ ల్యాబ్కు శాంపిల్స్ను అ ది, కా ర ు ల ు వ ం పా ర ు. గ ు ర జా ల నియోజ కవర్గం పిడుగురాళ్ళ పట్టణంలో రెండు రోజుల క్రితం కలుషిత నీరు త్రాగి మృతి చెందిన సిద్ధిఖి కుటుంబసభ్యులను రాష్ట్ర మంత్రి నారాయణ, కలెక్టర్ పి అరుణ్బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీని వాసరావు పరామర్శించారు. అదే విధంగా పట్టణంలోని మారుతీ నగర్లో పర్యటించారు.



హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న మంత్రి నారాయణ, అధికారులు

అతిసార వ్యాధికి కారణమైన మురుగునీరు తక్షణమే నివారించే విధంగా ఆదేశాలు ఇచ్చారు. స్థానికంగా వైద్యశాలలో చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులను వారు పలకరించారు.

అదే విధంగా అత్యవసరంగా డ్రైన్లలో సిల్ట్ తొలగింపు, సురక్షిత మంచినీరు అందించే చర్యలు అధికారులు చేపట్టారు.

# దుర్గమ్మకు భక్తబృందాల ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 11, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలోని శ్రీ మల్లేశ్వరస్వామివార్ల ఆలయంలో నెలవైయున్న శ్రీ దక్షిణామూర్తికి వేదోక్తంగా గురువారం సందర్భంగా అర్చకులు పూజాదికాలను నిర్వహించారు. దక్షిణామూర్తి సో ్త్రాలను పఠిస్తూ పూజలు నిర్వహించిన అనంతరం ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు ఆషాడం సారెను సమర్పించ ుకున్నారు. మొత్తం 1715 మంది బృంద సభ్యులు ఈ ఆషాడం సారెను సమర్పించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఈ



ఆషాడం సారెను తీసుకొని వస్తున్న భక్తబృందాలు



స్వర్ణతాపడం పనులకు విరాళం ఇఓకు అందజేస్తున్న దాతలు

భక్తబృందాలవారికి వే ళ తా ళా ల ు, వ ు ం గ ళ వా యిద్యాలతో స్వాగతం పలికి శ్రీ అ వ ు ్మ వా రి సన్నిధికి తోడ్కొని వెళ్ళగా, దుర్గమ్మ దుర్గమ్మకు పలు భక్తబృందాలవారు ఆషాడం సారెను గురువారం సమర్పించుకున్నారు. బందర్కు చెందిన భ్రమరాంబ సేవా సమితికి చెందిన 150 మంది బృందం, అమలాపురం నుండి జై భవానీ సేవాసమితి నుండి150 మంది బృందం, విజయవాడ జై దుర్గాభవాని భజన మండలి నుండి 400 మంది భక్తబృందం, విజయవాడ నుండి శాంభవి భక్తిబృందం సభ్యులు 275 మంది, కొండపల్లి నుండి వెంకట పద్మారావు కోలాటబృందం 100 మంది, విజయవాడ వసంత వల్లి బృందం 80 మంది, గన్నవరం దుర్గాభవానిబృందం 60 మంది, వివిధ ప్రాంతాలకుచెందిన 24 బృందాలు వారు దర్శనానంతరం వారు మహామండపం లోని 6 వ అంతస్తు లోని దుర్గమ్మవారికి ఆషాడం సారెను సమర్పించారు. అక్కడ ప్రత్యేక పూజలు పూర్తయిన తరువాత భక్తబృందాల వారికి వేదాశీర్వచనాలు పండితులు అందించారు. ఆషాడమాసం శుద్ధ షష్ఠి సందర్భంగా దుర్గమ్మ ఆలయంలోని కళావేదికపై శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తామని ఇఓ తెలిపారు. దుర్గమ్మను గురువారం ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు దుర్గాప్రసద్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు

వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను గురువారం రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేశారు. తదుపరి వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణ తాపడం పనులకు గురువారం విజయవాడకు చెందిన కొత్తమాసు సుదర్శన ప్రసాద్, రాణి వెంకట నాగసత్య సులోచనలు రు.1,00,116ల విరాళాన్ని గురువారం ఇఓకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేశారు. తదుపరి వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# ఇరువురు కార్మికులను బలితీసుకున్న బాయిలర్ పేలుడు ప్రమాదంపై మాట్లాడరా?

## - బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయటంలేదు? - చికిత్స పొందుతున్న కార్మికులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూలై 11, ప్రభాతవార్త :** కుటుంబాన్ని రెక్కల కష్టంతో పోషించే యజమాని అన్యాయంగా మరణిస్తే ఆ కుటుంబం ఎంతగా తల్లడిల్లుతుందో, ఆ గాయం కుటుంబ సభ్యులను జీవితాంతం ఎలా వెంటాడుతుందో మాటలతో, పదాలతో వివరించటం అసాధ్యం. చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తూ తిరిగిరాని లోకాలకు వెళి ్ళపోయిన కార్మికుల ఆత్మఘోష, కుటుంబంలోని చిన్నారుల మనోవేదన, తలిదండ్రుల కడుపుకోతను, ఆగని కన్నీటి ధారను ఎన్ని లక్షల రూపాయలిచ్చినా అవి తీరేవి కావు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలోగల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఈనెల 7వ తేదీన జరిగిన ప్రమాదం గురించి తెలిసిందే. అయితే ప్రమాదం సంభవించిన విభాగంలోని బాయిలర్స్ సమస్య ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కావని, లోపాలను సరిదిద్దాలని కార్మికులు రెండేండ్లుగా ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులకు, యూనిట్ పర్యవేక్షక ఫ్యాక్టరీ ఉన్నత సిబ్బందికి తెలియజెపుతున్నా ఇప్పుడు నడుస్తుందికదా అంటూ కాలం వెల్లదీసిన వారిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు అని ప్రశ్నించే వారికి సమాధానం చెప్పేవారు కన్పించటంలేదు. పోలీసు కేసు నమోదుచేశాం దర్యాప్తు జరుగుతుందనే ఒక్క మాట మాత్రమే ప్రభుత్వ యంత్రాంగం నుండి వస్తోంది. ఈయూనిట్కు దూరంగ ఏసి గదుల్లో కంప్యూటర్ల ముందు డ్యూటీలు చేస్తూ అక్కడి నుండే కార్మికులకు పనులపై సూచనలు, ఆదేశాలు జారీచేసే టెక్నికల్ సిబ్బందికి ఈ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదనే విషయం తెలియదని భావించటం వ ి స్మ య ్న ప ్ర ద వ ే ు అవుతుంది. అయితే ఎంతో పేరెన్నికగన్న మెగా సిమెంట్ ఫ్యాక్టరీలో కార్మికుల భద్రత, రక్షణకు సంబంధించి విధానాల గురించి పరిశ్రమల శాఖ, పర్యావరణ శాఖ, కార్మికశాఖలు, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వంటి శాఖలు తమ విధులను సక్రమంగా నిర్వర్తించివుంటే ఇలాంటి దారుణ మరణాలు సంభవించేవి కావని గ్రామస్థులు అంటున్నారు. ప్రజలు, కార్మికుల పక్షాన నిలిచే కొన్ని పార్టీలు మాత్రం ప్రమాదానికి కారకులైన వారిపై హత్యానేరం కేసు ఎందుకు నమోదు చేయరని ప్రశ్నిస్తున్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన ఇరువురు కార్మికులు ప్రత్యక్ష నరకాన్ని



అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో గాయపడి విజయవాడలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

అనుభవిస్తూ మృతి చెందటం వారి కుటుంబాలను తీరని వేదనగా వెంటాడుతూనే ఉంది. ప్రమాదం జరిగిన రోజునే మృతి చెందిన ఆవుల వెంకటేష్ కుమార్తె తనకు తండ్రి కావాలని,

డబ్బు కాదని, అంకుల్ నాన్నా కావాలంటూ కన్నీటి నేత్రాలతో పోలీసు అధికారులను ప్రశ్నించిన తీరు చూసిన వారు కూడా కన్నీటి పర్యంతమయ్యారంటే ఈసంఘటన బాధిత కుటుంబాల్లో ఎంతటి విధ్వంసాన్ని సృష్టించిందో సుస్పష్టం అవుతోంది.

# జూనియర్ హాకీ ఛాంపియన్షిప్ పోటీల్లో ఆంధ్ర మహిళల జోరు

## - రాణించిన కర్ణాటక మహిళల, బాలుర జట్టు

**పులివెందుల, జూలై 11, ప్రభాతవార్త :** పులివెందుల పట్టణంలోని ధ్యాన్చంద్ క్రీడామైదానంలో జరుగుతున్న రెండవ జాతీయ సౌత్జోన్ హాకీ జూనియర్ ఛాంపియన్షిప్ లీగ్ పోటీల్లో ఆంధ్ర బాలికల జట్టు జోరు కొనసాగగా బాలుర జట్టు చతికిలపడింది. మహిళల విభాగంలో ఏపీ, తెలంగాణతో జరిగిన మ్యాచ్లో 11-0 భారీ తేడాతో గెలుపొందారు. ఆంధ్ర తరపున బొమ్మ అంకిత, కొఠారి లలిత, బొబ్బిలి ఝాన్సీలు చెరో మూడు గోల్స్ చేయగా లోమడ హరిత, లక్క యువరాణిలు చెరో గోల్ చేశారు. ఆంధ్ర బాలు జట్టు, కర్ణాటక జట్టు చేతిలో 4-0 గోల్స్ తేడాతో ఓడిపోయింది. కేరళ బాలికల జట్టు పుదుచ్చేరి జట్టుపై 5-0గోల్స్ తేడాతో, కర్ణాటక జట్టు తమిళనాడు జట్టుపై 3-1గోల్స్ తేడాతో, తమిళనాడు బాలుర జట్టు పుదుచ్చేరి జట్టుపై 7-0తేడాతో, తెలంగాణ బాలురజట్టు కేరళపై 3-0తేడాతో గెలుపొందాయి. మొదటిసారి పులివెందులలో జాతీయ క్రీడలు జరుగుతుండడం, బాలుర, బాలికల క్రీడాకారులు పోటాపోటీగా ఆడుతుం డడంతో పులివెందుల వాసులు పెద్ద ఎత్తున స్టేడియంకు మ్యాచ్లను వీక్షిస్తున్నారు.

# స్థానిక సంస్థలకు మొదటి విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.250కోట్లు విడుదల

## - ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పయ్యావుల కేశవ్

**సచివాలయం,జూలై 11,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ స్థానిక సంస్థలకు మొదటి విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.250కోట్లను విడుదల చేస్తూ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి పయ్యావుల కేశవ్ తన మొదటి సంతకం చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర సచివాలయం రెండవ భవనంలో వేదపండితుల ఆశీర్వచనాల మధ్య పూజా కార్యక్రమాల అనంతరం మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ స్థానిక సంస్థలకు మొదటి విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.250కోట్లను విడుదల చేస్తూ దస్త్రంపై తొలి సంతకం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వివిధ గ్రామ పంచాయితీలకు మొదటి విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పియూష్ కుమార్, కార్యదర్శులు డాక్టర్ కెవివి సత్యనారాయణ, జానకీ, వినయ్చంద్, చీఫ్ కమీషనర్ స్టేట్ ట్యాక్సెస్ గిరిజా శంకర్ ఆర్థిక శాఖ స్పెషల్ సెక్రటరీ కె.ఆదినారాయణ, డైరెక్టర్ ట్రెజరీస్ మోహనరావు, ఏపి జిఎల్ఐ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా కార్యక్రమంలో పలువురు సంబంధిత శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




సచివాలయంలో ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఫైల్పై తొలి సంతకం చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

# బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ, ఉద్యోగాల నియామకాల్లో 'రూల్ ఆఫ్ రిజర్వేషన్'

## -అధికారులతో సమీక్షలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

**మరావతి, జూలై 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సమీక్ష జరిపారు. ఈసందర్భంగా బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ, ఉద్యోగాల నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు. కాంట్రాక్ట్లు, ఔట్సోర్సింగ్ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై సాధా,సాధ్యాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు. అధికారులు బా ధ్య త తో పనిచేయాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని వచ్చిన ప్రతి ఫిర్యాదు ప రి ష్క రి ం చా ల ని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు ఏ స్థాయిలో ఉందో తెలుసుకునేలా వారికి సమచారం అందేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే, పరిష్కరిస్తామని మంత్రి అన్నారు.




గురువారం సాంఘిక సంక్షేమశాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి

ఈ సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి కె.హర్షవర్ధన్ పాల్గొన్నారు.

# కుప్పం మున్సిపల్ ఛైర్మన్ ఆస్పత్రిపై టిడిపి శ్రేణుల రాళ్లదాడి

## - పార్టీలో చేర్చుకోరాదని వ్యతిరేకిస్తూ ఆందోళన !!

**కుప్పం, జూలై 11 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణంలో గురువారం కొంత ఉద్రిక్తత ఏర్పడింది. వైఎస్సార్సీకి చెందిన కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ సుమారు తొమ్మిది మంది కౌన్సిలర్లతో కలసి తెలుగుదేశం పార్టీలో చేరనున్నారనే సమాచారం వ్యాపించడంతో కుప్పం తెలుగుదేశం శ్రేణులు కొ ంతమంది ఆందోళనకు దిగారు. గురువారం ఉదయం కుప్పం పట్టణంలో ఉన్న మున్సిపల్ ఛైర్మన్ ఆస్పత్రి శ్రీ ప్రియ నర్సింగ్ హోంపై ఒక్కసారిగా రాళ్లతో దాడి చేశారు. దీంతో ఆస్పత్రి భవనంపై ఉన్న అద్దాలు పగిలిపోయాయి. ఆస్పత్రి ఎదుట నినాదాలు చేశారు. ఆస్ప త్రిలో ఉన్న వైద్యులు, సిబ్బందికి బయటకు వచ్చేసి తాళాలు వేసేశారు. ఈసందర్భంగా దేశం శ్రేణులు మాట్లాడుతూ వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలో ఉన్న



సమయంలో అధికారులను అడ్డుపెట్టుకుని కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచారని నేడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రాగానే తమ పార్టీలో చేరాలని యత్నించడం తగదన్నారు.

12-7P□g7exHMNWJQE.qxd:12-7P□g7exHMNWJQE.qxd 01/01/01 7:27 AM Page 1



# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది: సిఎం చంద్రబాబు నాయుడు



**- పెట్టుబడుదారుల్లో పోయిన విశ్వాసాన్ని కల్పిస్తాం - ఆర్థిక పరిస్థితిలో మార్పు తెస్తాం, సంపద సృష్టిస్తాం**

**విజయవాడ,జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించడంపై పూర్తి స్థాయి దృష్టిని కేంద్రీకరించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు.రాష్ట్రంలో ఆర్ధిక పరిస్దితి చాలా ఇబ్బందికరంగా ఉంది.ఇందుకు కారణం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు కారణ మన్నారు. చంద్రబాబు గురువారం "ఎక్స్"వేదికగా ప్రభుత్వ స్దితిగతులను వివరిస్తూ పోస్టు చేసారు.గత ప్రభుత్వ నిర్వాకాలు ఇప్పుడు ప్రభుత్వానికి పెద్దసవాల్‌గా మారాయన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోను గత ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందన్నారు.గత అయిదేళ్ళలో రాష్రంలో జరిగిన విధ్వంసంలో పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకోవాలన్నారు.ఈ మిషన్‌లో ప్రజలందరి మద్దతు అవసరమన్నారు. ఈ విషయాన్ని పౌరులకు అందించడంలో మీడియా కీలకపాత్రపోషిస్తుం దన్నారు.గత ప్రభుత్వ విధానాల కారణంగా పెట్టుబడుదారుల రాష్ట్రం అంటే భయపడే పరిస్దితిలో ఉన్నార న్నారు.ఈ పరిస్దితుల్లో మార్పు తీసుకుని రావాల్సి ఉందన్నారు.పెట్టుబడుదారుల్లో తిరిగి విశ్వాసం కల్పించాలన్నారు. వారు రాష్ట్రంపై నమ్మకం కోల్పోయిన దశలోనే మన రాష్ట్రంలో ఆర్దిక వ్యవస్ద తీవ్ర ప్రభావానికి గురైందన్నారు. ఇప్పుడు పెట్టుబడిదారు విశ్వాసాన్ని పొందడం చాలా కీలకమన్నారు. పెట్టుబడిదారులకు మన రాష్ట్రం సురక్షితమైన గమ్యస్దానమని భోరోసా ఇవ్వాలన్నారు.దేశంలో నంబర్1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. బీపీసీఎల్,విన్‌స్టాప్ సమావేశాల కారణంగా ఉపాధి కల్పనకు బీజం పడనుందన్నారు.పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఉన్నారని,ఇందుకు గత ప్రభుత్వ విధానాలు నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే విధంగా, ప్రజలపై భారం పడకుండా నూతన ఇసుక విధానం అమలు చేస్తామన్నారు.గ్రామీణ రహదారి వ్యవస్దతో సహా రాష్ట్రంలోని అధ్వాన్నంగా ఉన్న రోడ్లలన్నింటికి యుద్దప్రతిపాదికన మరమ్మత్తులు చేస్తామన్నారు. నిత్యావసర వస్తువలు ధరలను తగ్గించేందుకు ప్రణాళికయుతంగా చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం నుంచే రైతుబజార్లు నుంచి నిత్యావసర వస్తువులైన బియ్యం,కందిపప్పులు విక్రయిస్తామన్నారు. ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందన్నారు.ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు ఏజెన్సీ లకుఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా,అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారరు,సీసీ కెమెరాలు,జీపీఎస్ ట్రాకింగ్, ఆన్‌లైన్ విధానం సరిగ్గా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని అధికారులు తెలిపారు. వారిని నుంచి సమాచారాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడానికిఇ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో నిర్మాణా లకు ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్‌ల్లో అందుబాటులో ఉన్న ఇసుకను సరఫరా చేసేందుకు ఉన్న వెసులు బాటును కల్పించామన్నారు.ఉచిత ఇసుక విధానం అమలులోకి తెచ్చామన్నారు.ఇందుకు కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసినట్లు తెలిపారు. కొరత సమస్యను తీర్చడం,ధరలను నియం త్రించడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా నూతన ఇసుక పాలసీని రూపొందించాలన్నారు. దీని కోసం సమగ్ర సమాచారం,ఆలోచనలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు.కూటమి ప్రభుత్వంలో ఇసుక విషయంలో ఎటువంటి అక్రమాలు.అవినీతికి అవకాశంలేని, ప్రజలకు ఇబ్బందులు కలిగించని పాలసీని తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో రహదారుల దుస్దితిపై సీఎం చంద్రబాబు మలి సమీక్షను నిర్వహిస్తూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రోడ్లు దారుణంగా దెబ్బతిన్నా యన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లను బాగు చేయడం ఒక విధానం,అయితే తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం,వెంటనే మరమ్మత్తులు చేయాల్సిన రోడ్లుపై దృష్టి పెట్టాలన్నారు.

# మంగళగిరిలో వైభవంగా జగన్నాథ రథయాత్ర

**- రథాన్ని లాగి యాత్రను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి,జూలై 11,ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంగళగిరిలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథుని రథయాత్ర వైభవంగా సాగింది.మంగళగిరి బస్టాండ్ వద్ద నుంచి ప్రారంభమైన కార్యక్రమానికి రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. శ్రీజగనా న్థుడు,బలరాముడు,సుభద్రల విగ్రహాలకు తొలుత హారతి ఇచ్చిన లోకేష్... అనంతరం రథాన్ని లాగి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు జై జగన్నాథ్,హరేకృష్ణ,హరేరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.భక్తులు దారిపొడవునా శ్రీజగన్నాథుని రథం ముందు పాటలు పాడుతూ,సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆనంద పారవశ్యంతో మునిగిపోయారు.ఇసా ్కన్ సంస్థ ప్రతినిధులు ఒడిస్సాలోని పిప్లి నుంచి తెప్పించిన రంగుల పందిరి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.కృష్ణచైతన్య తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇసా ్కన్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తూ భగవంతునికి సేవచేసే అవ కాశాన్ని కల్పిస్తుంది. ఇందులో బాగంగా గురువారం మంగళగిరిలో నిర్వహించిన రథయాత్రలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడతూ ప్రజాసేవ అంటే పరమాత్ముడి సేవ అన్నారు.ఇప్పుడు అందరి దృష్టి మంగళగిరి వైపే ఉండి ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు.ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖసంతోషాలతో ఉండేలా ఆ జగన్నాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.కార్యక్రమంలో మంగళగిరి ఇస్కాన్ ప్రతినిథులు,బాపూజి విద్యాలయం కరస్పాండెంట్ ఎర్రగుల తులసీరామ్ యాదవ్,జనసేన మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు చిల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# అవంతి తగరపువలస నర్సీపట్నం కళాశాలకు స్వయంప్రతిపత్తి గుర్తింపు

**విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త** అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ తరగపువలస అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నర్సీపట్నం, మాకవరపాలెం కళాశాలలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యిజిసి) వారు 11జూలై 2024 ను పది సంవత్సరాలుకు స్వయంప్రతిపత్తి కళాశాలలుగా గుర్తింపును ఇచ్చారు. గ్రామీణ ప్రాంతములలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఏకైక లక్ష్యంతో అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు కళాశాలలను స్థాపించారు మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంకేతిక విద్యను గ్రామీణ ప్రాంతములో వున్న పేదల విద్యార్థులకు ఉపయోగపడాలని 1999 సంవత్సరముల నుంచి విద్యాసంస్థను స్థాపించినారు. ఈకళాశాలలు జాతీయ స్థాయిలో నేషనల్ అసెస్‌మెంట్ ఆండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ నుంచి ఏ ప్లస్ గుర్తింపు పొందాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యను అందించడములో ను అలాగేఅత్యంత ప్రజాదరణ పొందిన ఇండయాటుడే మ్యాగజైన్స్ వారు ప్రతి సంవత్సరం నిర్వహించే సర్వేలో ఉత్తమ కళాశాలలు గా గుర్తించద్దాయి. ఈ కళాశాలలు గా గుర్తించబడ్డాయి. ఈ కళాశాలలలో అత్యాధునిక ప్రయోగశాలలతో బాగ ఆమర్చబడి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అన్ని సౌకరా ్యలతో ఏర్పాటు చేయబడ్డాయి అవంతి విద్యాసంస్థ ల నుంచి వేలాది మంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించి దేశ విదేశాలలో స్థిర పడ్డారన్నారు.

## నేడు వనపర్తికి మంత్రివర్గ ఉపసంఘం

### రైతు భరోసాపై అభిప్రాయ సేకరణలో పాల్గొననున్న మంత్రి జూపల్లి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త :** రైతు భరోసా విధి విధానాల రూపకల్పలో భాగంగా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం శుక్రవారం వనపర్తిలో పర్యటించనుంది. వనపర్తి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం భవనంలో నిర్వహించనున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వర్క్‌షాప్‌లో మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, సభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ్మాతో పాటు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొంటారు. కాగా, రైతు భరోసా విధి విధానాలపై రైతులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర వర్గాల నుంచి మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయాలను సేకరించనుంది.

## పార్టీ ఫిరాయింపులను సిఎం ఎందుకు ప్రోత్సహిస్తున్నారు?

### మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులను ఎందుకు ప్రోత్సాహిస్తున్నా రంటూ ప్రశ్నించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రణాళిక ప్రకారమే కాంగ్రెస్‌లోకి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కెసిఆర్ పంపిస్తున్నారని అన్నారు. మూడో ఫ్రంట్ అని చెప్పిన కెసిఆర్‌కు ప్రజలు బద్ది చెప్పారన్నారు. రాష్ట్రంలో మూడో పార్టీకి అవకాశం లేదన్నారు. బిఆర్‌ఎస్ జాతీయ పార్టీ అని చెప్పుకుని గత ఎన్నికల్లో పరాజయం చెందిందన్నారు. ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మరోవైపు సిఎం రేవంత్‌రెడ్డి పార్టీ ఫిరాయింపులను ప్రోత్స హిస్తున్నారన్నారు.

## నేడు శంషాబాద్‌లో బిజెపి రాష్ట్ర స్థాయి సమావేశం

### హాజరుకానున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో వ్యవహరించాల్సిన తీరు, అనుసరించాల్సిన వ్యూహంపై బిజెపి నేతల కీలక సమావేశం శుక్రవారం నిర్వహించేందుకు పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టే అంశాలపై రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం చర్చించనున్నారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలు అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటం చేయడం, రానున్న రోజుల్లో ప్రజలను భాగస్వామ్యం తదితర అంశాలపై ఏవిధంగా ముందుకుపోవాలన్న అంశాలపై కార్యకర్తల అభిప్రాయాలు తీసుకోనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు మాజీ సభ్యులు, కార్పొరేటర్లు, జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొంటారన్నారు. బిజెపిని పటిష్టం చేయడం కోసం విస్తృత స్థాయి సమావేశంలో దిశానిర్దేశనం చేయనున్నారు.

# రేపు ఇస్కాన్ మియాపూర్ ఆధ్వర్యంలో 'జగన్నాథ రథయాత్ర'

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్),మియాపూర్ ఆధ్వర్యంలో ఈనెల 13న జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నామని ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షులు శ్రీరాందాస్ తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13న మధ్యాహ్నం 2గంటలకు చందానగర్‌లోని ఆర్‌ఎస్ బ్రదర్స్ వద్ద యాత్ర ప్రారంభమైతుందని తెలిపారు. అనంతరం మదీనగూడ, ఆల్విన్ క్రాస్‌రోడ్, మియాపూర్ క్రాస్‌రోడ్, జెపినగర్ మీదుగా సాగుతూ చివరకు విశ్వనాథ గార్డెన్ వద్ద ముగు స్తుందని తెలిపారు. రథయాత్ర దారి పొడవునా భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, పులిహోర ప్రసాదం అందజేయడం జరుగుతుందని అలాగే యాత్రలో వివిధ రకాల సంకీర్తణలతో, నృత్యాలతో ఆధ్యా త్మిక శోభ సంతరించుకునేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేరోజు సాయం త్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు విశ్వనాథగార్డెన్‌లో సమా వేశం ఉం టుందని, అందులో అధ్యాత్మిక కార్య క్రమాలు, ప్రభూజీల ప్రసం గాలు ఉంటా యన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్య లో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్



టెంపుల్ ప్రభూ జీలు ఆనంద్ గోపీనాథ్, మధుర్‌శ్యాం, ఇస్కాన్‌సభ్యులు గోప రాజు శ్రీనివాస్, దేవిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబంపై ప్రేమోన్మాది కత్తితో దాడి

### భార్యభర్తలు మృతి, కుమారుడి పరిస్థితి విషమం

**నర్సంపేట(చెన్నారావుపేట), జులై 11, ప్రభాతవార్త:** ఓ ప్రేమోన్మాది గిరిజన కుటుంబంపై జరిపిన రెప్పపాటు దాడిలో భార్యభర్తలు మృతిచెందగా కుమారుడు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న విషాదకర సంఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పదహారుచింతల్ తండాలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. తండాకు చెందిన బానోతు సుగుణ(36), శ్రీనివాస్(42) దంపతులకు కూతురు దీపిక, కుమారుడు మదన్ ఉన్నారు. కాగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగలోని అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ కిరాయి ఆటో నడుపుకునే మేకల నాగరాజు అలియాస్ బన్ని దీపికతో చనువుగా ఉండేవాడు. అయితే నిందితుడు నాగరాజు తల్లిదండ్రులకు తెలియకుండా 8 నెలల క్రితం దీపికను ప్రేమవివాహం చేసుకున్నాడు. యువతి తల్లిదండ్రులు ఈ పెళ్లిని ఒప్పుకోకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. కాగా పెద్దమనుషుల తీర్మానంతో దీపిక, నాగరాజు ఎవరిదారిన వారు వెళ్లిపోయారు. ప్రేమించి పెళ్లిచేసుకున్న యువతి తనకు దూరం చేశారంటూ కక్ష పెంచుకున్న నిందితుడు నాగరాజు బుధవారం అర్థ రాత్రి తండాకు చేరుకొని వేటకత్తితో దీపిక కుటుంబంపై విచక్షణరహితంగా దాడికి పాల్పడగా భార్యభర్తలు మృతి చెందగా కుమారుడు తీవ్రంగా గాయపడి హన్మకొండలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉండగా వేటకత్తిని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

# డేటా సైన్స్‌తో ప్రజారవాణా వ్యవస్థ పటిష్టం

### ప్రజల అభిరుచికి తగ్గట్లుగా రవాణా సేవలు

### డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ నిపుణుడు శరత్

### ఆ సాంకేతికత వినియోగంతో ప్రజలకు మరింత చేరువ: సజ్జనార్

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** డేటా సైన్స్‌ను ఉపయోగించుకుని ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా పటిష్టంగా చేయవచ్చని ప్రముఖ డేటా సైన్స్, మెషిన్ లర్నింగ్ నిపుణుడు శరత్ కాటిపల్లి అన్నారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలను అందించదంతో పాటు టీజీఎస్‌ఆర్టీసీ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు డేటా విశ్లేషణ దివ్య ఔషధం లాగా పనిచేస్తుందని పేర్కొన్నారు. గురువారం ఇక్కడి బస్‌భవన్‌లో లీడర్‌షిప్ టాక్స్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజా రవాణా వ్యవస్థలో డేటా సైన్స్ మెషిన్ లెర్నింగ్ వినియోగం అనే అంశంపై శరత్ ప్రసంగించారు. ప్రతి రోజు సగటున 55 లక్షల మందిని తమ బస్సుల్లో టీజీఎస్‌ఆర్టీసీ గమ్యస్థానాలకు చేర్చడం గొప్ప విషయమనీ, వారి ప్రయాణ డేటాకు అనుగుణంగా రియల్ టైంలో మెరుగైన రవాణా సేవలు అందించవచ్చని అభిప్రాయపడ్డారు.

మెసేజ్, మెసింజర్, మెకానిక్స్, మెషినరీ అనే 4ఎం కాన్సెప్ట్‌తో సంస్థను ఉన్నతస్థాయికి ఎలా తీసుకువెళ్లవచ్చో వివరించారు. సాంకేతితకతో వస్తున్న మార్పులను అందింపుచ్చుకుంటూ ప్రయాణికులకు సంతృప్తికర సేవలు అందించే తీరును తన అనుభవంతో వివరించారు. అనంతరం ఆర్టీసీ అదికారులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు.

టీజీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ మాట్లాడుతూ డేటా సైన్స్‌ను వినియోగించుకుని ప్రజలకు మరింత చేరువయ్యేందుకు సంస్థ కరసత్తు చేస్తోందన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలకు జీవనాడిలా డేటా సైన్స్ పనిచేస్తోందనీ, ఈ నేపథ్యంలోనే ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో వేగవంతమైన సేవలు అందించేందుకు డేటా విశ్లేషణను వినియోగించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డా.రవీందర్, జేడీ అపూర్వా రావు, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, ఫైనాన్స్ అడ్వయిజర్ విజయపుష్ప, సీపీఎం ఉషారాణి, సీఎంఈ వెంకన్న తదితర అధికారులు పాల్గొన్నారు.



చైర్మన్‌గా పదవీబాధ్యతలను స్వీకరిస్తున్న అయిత ప్రకాష్‌రెడ్డి. చిత్రంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ తదితరులు

# చీకటి జీఓలతో సర్కారు నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



### సమైక్య పాలనతో ఆరోపణలు ఎదుర్కొన్న కాంట్రాక్టర్లకే పెద్దపీట

### సిఎం సొంత జిల్లాలో మెగా కృష్ణారెడ్డికి రూ.1,100 కోట్ల కాంట్రాక్టు

### బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జిఓను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకుండా చీకటి ఒప్పందాలతో కాంట్రాక్టర్లకు దోచిపెడితుందని బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రహస్య జిఒలతో సొంత జిల్లాలో సిఎం రేవంత్‌రెడ్డి ఓ బడా కాంట్రాక్టర్లకు రూ. 1100 కోట్ల పనులు అప్పగించారని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకుని జిఓలు తెచ్చి బలవంతపు వసూలు చేస్తుందని అన్నారు. కేంద్ర నుంచి అమృత్ స్కీం రూ.3000కోట్ల కాంట్రాక్టులలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీన్ని మూడుగా డివైడ్ చేసి వెయ్యికోట్లకు ఒక్కొక్కరిగా కాంట్రాక్టు ఇచ్చారన్నారు. అందులో మెగా కృష్ణారెడ్డికి చెందిన సంస్థకు రూ.1100కోట్లు ఇచ్చారన్నారు. ఎక్సైజ్ కుంభకోణం సిఎం బందువుకు చెందిన శోధ కంపెనీకి రూ.400వందల కోట్లు ఇచ్చాం ్నారు.

రూ.600కోట్లతో అయ్యే ప్రాజెక్టుకు రూ.1000కోట్లకు ఇచ్చారన్నారు. 30 నుంచి 35శాతం శాతం తక్కువకు పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు సిద్దంగా ఉన్నారని, కాంట్రాక్టులు ఇష్టం వచ్చినట్లు పెంచి ఎక్కువకు ఇస్తున్నారన్నారు. ఏ ఒక్క జిఓను పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. కాళేశ్వరం విచారణ జరుగుతుందని, జ్యుడిషియరీ విచారణ జరుగుతుందని, అలాంటప్పుడు ఆ కాంట్రాక్టరును ఎందుకు బ్లాక్ లిస్టులో పెట్టలేదన్నారు. తెలంగాణ సొమ్మును కక్కిస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు సదరు కాంట్రాక్టు సంస్థకే టెండర్లు కట్టబెడెతున్నారన్నారు. కరీంనగర్‌లో సిఎంకు సంబంధించి బంధువుకు కాంట్రాక్టు ఇస్తున్నారన్నారు. నిధుల్లో జరిగిన అవకతవకలపై ఈడి, సిబిఐ విచారణ కోరతామని మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

## రాష్ట్ర వాణిజ్య ప్రోత్సహక కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రకాష్‌రెడ్డి

**హైదరాబాద్(సైఫాబాద్), జులై 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ భూపాల్ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర వాణిజ్య ప్రోత్సహక కార్పోరేషన్ చైర్మన్‌గా గురువారం బషీర్‌బాగ్‌లోని కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, పలువురు ఎమ్మెల్యే, ఛైర్మన్‌లు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రకాష్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ చైర్మన్ పదవి కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తదితరులకు ధన్యవాదాలు చెప్పారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని వారు అందించారని, ఈ పదవి ద్వారా ప్రజలకు అన్ని విధాల న్యాయం చేస్తానని, ప్రజల కోసం పాటుపడతానని చెప్పారు. 2002లో ఎంపిపిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని, జిల్లా అధ్యక్షుడిగా నియమించిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమించిందన్నారు.

# హైదరాబాద్ ఇమేజ్‌కి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేటు

### కేంద్రంపై ఒత్తిడితేని మాజీమంత్రి కెటిఆర్ ఓ అసమర్థుడు

### రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఇమేజ్‌ని డ్యామేజీ చేసేలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడు తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏం తెచార్చరని ప్రశ్నించారు. ఆయన మాటలను పూర్తిగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు. హైదరాబాద్‌నగరంను బిఆర్‌ఎస్, బిజెపి రెండు నిర్లక్ష్యం చేశాయని ఆయన ఆరోపించారు. తెలంగాణకు నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని గుర్తుచేశారు. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రి కాగనే హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రిగా కలిశానని గుర్తు చేసుకు న్నారు. హైదరాబాద్ నగరంకు కేంద్ర టూరిజం మంత్రిగా కేంద్ర హెరిటేజ్ టూరిజం ఆర్కియాలోజి డిపార్టుమెంట్ నంచి హైదరాబాద్‌కు ఒక్క రూపాయి తీసుకొచ్చావా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థలకు 73,74రాజ్యాంగ సవరణప్రకారం వచ్చిన15వ ఫైనాన్స్ నిధులు మినహాఅదనంగా ఏమైనా తెచ్చావా అనిఅడిగారు. జిహెచ్ఎంపి ఎన్నికలు వస్తున్నాయనిరాజకీయ ఆటకోసం హైదరాబాద్‌ను విమర్శించడమానుకోవాలని అన్నారు. హైదరాబాద్ హిస్టారికల్ సిటి ఇస్తాంబుల్ వంటిదని పొన్నంకొనియాడారు. హైదరాబాద్‌లో 151ప్రాంతాల్లో వర్షం పడితేనీటినిల్వలు పేరుకుపోతయాని గుర్తించింది వాటిని అండర్‌గ్రౌండ్‌లో రీచార్జీ చేయడానికి కార్యాచరణ పణాళికతయారు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో శానిటేషన్ లాంటి కార్యక్రమాలు పెరిగాయి. మాజీ మంత్రి కెటిఆర్ కేంద్రంపై ఒత్తిడి తేలేకపోయారని ఆయన పెద్ద అసమర్థుడని విమర్శలు చేశారు,హైదరాబాద్ అస్తవ్యస్తం కావడానికి కెటిఆర్ మాత్రమే కారణమని ధ్వజమెత్తారు. కెటిఆర్ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అవహేళన చేశారు. భూకబ్జాలకు అక్రమకట్టడాలకు, అనేక అవలక్షణపు డ్రగ్స్,పబ్ ఆలోచనలతో హైదరాబాద్ ఇలాకావడానికి మీరు కాదా కారణంఅని ఆయన ప్రశ్నించారు. జాబ్‌క్యాలెండర్ తప్పకుండా ఇస్తామని హామి ఇచ్చారు.ఉద్యోగ నియాకాలు జాప్యం అవుతన్నాయని మొన్నటివరకు ప్రశ్నించి, ఇప్పుడు పరీక్షలు వాయిదా వేయాలని అనడం భావ్యంకాదని హితవు చెప్పారు. రాజకీయ నాయకుల ఉచ్చులో విద్యార్థులు పడొద్దని సూచించారు. విద్యార్థుల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరిస్తామని మాటిచ్చారు. మాజీ సిఎం కెసిఆర్, మంత్రులు వినియోగించిన భాషను తాము వాడమని ఆయన అన్నారు. తాము వాడాలనుకుంటే నాటు భాష మాట్లాడగలమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజా ప్రతి నిధులు చదువుకున్న వాళ్ళు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు,డాక్టర్లు ఉన్నారని తాము విజ్ఞతతో ఉంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్‌తెలిపారు.బోనాలపండుగ తరువాత నేరుగా ప్రజల్లోకి వెళ్ళడానికి బస్తిల్లోకి వెళ్ళడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. నేరుగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని 150డివిజన్లలలో నేరుగా సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లతానని ఆయన తెలిపారు. బిఆర్‌ఎస్‌కు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇవ్వడం ఇష్టంలేదని ఆయన అన్నారు. 10ఏళ్ళలో డిఎస్సీ ఎందుకు వేయలేదని ఆయన ప్రశ్నించారు.

## రాష్ట్ర సహకార యూనియన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన మోహన్‌రెడ్డి

**హైదరాబాద్(సైఫాబాద్), జులై 11, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ చైర్‌పర్సన్‌గా యూనియన్ కార్యాలయంలో పదవీబాధ్యతలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌ఆలీ, మంత్రి పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ పార్లమెంట్ బాధ్యుడు జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎఐసిసి పరిశీలకులు రోహిత్ చౌదరి, పార్లమెంట్ మాజీ సభ్యుడు మధుయాష్కిగౌడ్, వివిధ సంస్థల ఛైర్మన్‌లు ఈకవత్రి అనిల్, సిరిసిల్ల రాజయ్య, తహీర్‌బిన్ హందాన్, కాసుల బాలరాజు, మర గంగారెడ్డి తదితరులు నూతన ఛైర్‌పర్సన్ మోహన్ రెడ్డిని అభినందించారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తనని ఛైర్ పర్సన్‌గా నియమించిన సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నేతలు సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్‌ఆలీ, జీవన్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

### బోనాల జాతర పాటను ఆవిష్కరించిన మంత్రులు పొన్నం, జూపల్లి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్ర సాంస్కృతిక, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సువధ క్రియేషన్స్ రూపొందించిన బోనాల జాతర పాటను రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు.

12-7pg10fB.qxd:12-7pg10fB.qxd 01/01/01 6:47 AM Page 1



# టీమిండియా @150

## టి 20ల్లో తొలి జట్టుగా భారత్ రికార్డ్

## 230 మ్యాచ్‌ల్లో 69 ఓటమి, 5 డ్రా, 6 పెండింగ్




**ఢిల్లీ:** అంతర్జాతీయ టీ 20 ఫార్మాట్‌లో టీమిండియా అరుదైన రికార్డు సాధించింది. ఈ టోర్నీల్లో 150 విజయాలు సాధించిన తొలి జట్టుగా భారత్ ఘనత సంపాదించింది. జింబాబ్వేతో ఈ నెల 10వ తేదీన జరిగిన మ్యాచ్‌లో 23 పరుగుల తేడాతో నెగ్గిన టీమిండియా తదుపరి ఈ మైలు రాయిని అందుకుంది. 2006 సంవత్సరంలో పొట్టి ఫార్మాట్ క్రికెట్‌ను ప్రారంభించిన టీమిండియా ఇప్పటి వరకూ మొత్తం 230 మ్యాచ్‌లు ఆడగా, వీటిలో 150 మ్యాచ్‌లో విజయం సాధించింది. మరో 69 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసింది. ఇక 5 మ్యాచ్‌లు డ్రాగా ముగియగా, ఇంకో 6 మ్యాచ్‌ల్లో ఫలితం తేలకుండా పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఇక టీ 20ల్లో అత్యధిక విజయాలు సాధించిన టాప్ 5 జట్లను చూస్తే టీమిండియా 150 మ్యాచ్‌ల్లో గెలుపొంది నెంబర్ వన్ స్థానంలో ఉండగా, పాకిస్థాన్ 142 మ్యాచ్‌లతో రెండోస్థానంలోను, న్యూజిలాండ్ 111 విజయాలతో మూడో స్థానంలోను, ఆస్ట్రేలియా 105 విజయాలతో నాల్గవ స్థానంలోను, దక్షిణాఫ్రికా 104 విజయాలతో టాప్ 5లో 5వ స్తానంలో ఉంది. కాగా భారత్ పాల్గొన్న 230 మ్యాచ్‌ల్లో అంతర్జాతీయ టీ 20 ఫార్మాట్‌లో తొలిసారిగా 2006 సంవత్సరంలో దక్షిణాఫ్రికాతో తలపడ్డ భారత్ ఫస్ట్ మ్యాచ్‌లోనే విజయం నమోదు చేసింది. ఆ తర్వాత ఏడాది జరిగిన టీ 20 వరల్డ్ కప్ కూడా టీమిండియా సొంతం చేసుకుంది. ఇక ఇంటర్నేషనల్ టీ 20 క్రికెట్ చరిత్రలో టీమిండియా మొత్తం 18 జట్లతో తలపడింది. అందులో అత్యధికంగా పటిష్ట ఆస్ట్రేలియాతో 32 సార్లు తలపడగా 20 మ్యాచ్‌ల్లో టీమిండియా గెలుపొందింది. టీ 20ల్లో భారత్ ఒకే ప్రత్యర్థిపై నమోదు చేసిన విజయాల్లో ఇదే అత్యధికం కావడం విశేషం. ఆ తర్వాత అత్యధికంగా వెస్టిండీస్‌లో 30 మ్యాచ్‌లు ఆడగా, ఇందులో 19 మ్యాచ్‌లు, శ్రీలంకతో 29 మ్యాచ్‌ల్లో 19 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. అలాగే బంగ్లాదేశ్‌తో 14 మ్యాచ్‌ల్లో 13 మ్యాచ్‌లు, ఆఫ్ఘనిస్థాన్‌తో 9 మ్యాచ్‌ల్లో 7, దక్షిణాఫ్రికాతో 27 మ్యాచ్‌ల్లో 15, ఇంగ్లండ్‌తో 24 మ్యాచ్‌లోన13, న్యూజిలాండ్‌తో 25 మ్యాచ్‌లో 12, పాకిస్థాన్‌తో 13 మ్యాచ్‌ల్లో 9, ఐర్లాండ్‌తో 8 మ్యాచ్‌ల్లో 8, జింబాబ్వేతో 11 మ్యాచ్‌ల్లో 8 మ్యాచ్‌లను టీమిండియా గెలిచింది. అలాగే హాంకాంగ్, నమీబియా, అమెరికా, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను ఒక్కొక్కో మ్యాచ్‌లో టీమిండియా పాల్గొనగా, వాటన్నింటిలోనూ గెలుపు సాధించింది. అయితే స్కాట్లాండ్‌తో 2 మ్యాచ్‌లు ఆడగా ఒకటి గెలవగా, మరొక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. కాగా అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చిన ఐసీసీఐ టీ 20 వరల్డ్ కప్-2024లో టీమిండియా 8 విజయాలు నమోదు చేసింది. ఈ టోర్నీలో ఓటమి లేకుండా టీమిండియా వరుస విజయాలతో దూసుకెళ్లి దాదాపు 17 సంవత్సరాల తర్వాత ట్రోఫీని ముద్దాడింది. ఈ క్రమంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నమెంట్‌లో ఒక్క ఓటమి లేకండుడా ట్రోఫీ నెగ్గిన జట్టుగా భారత్ రికార్డు సృష్టించింది.

## యూరో కప్ ఫైనల్స్‌కు ఇంగ్లండ్

### నేడు స్పెయిన్‌తో ఢీ



**ఢిల్లీ:** జర్మనీ వేదికగా దాదాపు నాలుగు వారాలుగా ఫుట్‌బాల్ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రతిష్టాత్మక యూరో కప్ టోర్నీ చివరి దశకు చేరుకుంది. తొలి సెమీస్‌లో ఫ్రాన్స్‌ను స్పెయిన్ మట్టి కరిపించగా, గురువారం ఉదయం జరిగిన రెండో సెమీస్‌లో ఇంగ్లండ్ 2-1తో నెదర్లాండ్స్‌ను ఓడించి ఫైనల్ పోరుకు అర్హత సాధించింది. నెదర్లాండ్స్ తరపున జేవీ సిమన్స్ 7వ నిముషం లోనే గోల్ చేసి డచ్ జట్టును ఆధిక్యంలోకి తెచ్చాడు. కానీ ఇంగ్లండ్ తర్వాగానే పుంజుకుంది. 18వ నిముషంలో వచ్చిన ఫెనాల్టీ అవకాశాన్ని హ్యారీ కేన్ సద్వినియోగం చేసుకుని ఆ జట్టుకు తొలి గోల్ అందించాడు. ఆ తర్వాత ఇరు జట్లూ గోల్ కోసం తీవ్రంగా శ్రమించినా ఒక్క గోల్ కూడా నమోదు చేయ లేదు. ఇక ఆట ముగుస్తుందనగా 90వ నిముషంలో ఓలీ వాట్కిన్స్ గోల్ చేసి ఇంగ్లండ్‌ను యూరో కప్ ఫైనల్ చేర్చాడు. ఇప్పటికే ఫైనల్ చేరిన స్పెయిన్, ఇంగ్లడ్‌తో శుక్రవారం టైటిల్ పోరులో తలపడనున్నాయి. 12 ఏళ్ల తర్వాత యూరో కప్ ఫైనల్ చేసిన స్పెయిన్ టైటిల్ కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉండగా, ఇంగ్లండ్ సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యూరో ఛాంపియన్‌గా నిలవాలని భావిస్తోంది.

## వింబుల్డన్ టోర్నీలో సెమీస్ బెర్తులు ఖాయం

**ఢిల్లీ:** వింబుల్డన్ టోర్నీలో సెమీస్ బెర్తులు ఖాయమయ్యాయి. కెరీర్‌లో 25వ టైటిల్ వేటలో ఉన్న సెర్బియా దిగ్గజం నోవాక్ జోకోవిచ్ ఈ టోర్నీ సెమీస్‌కు ప్రవేశించాడు. క్వార్టర్స్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు అలెక్స్ డీ మినార్‌తో తలపడాల్సి ఉనాన గాయం కారణంగా అతడు తప్పుకోవడంతో రెండో సీడ్ జోకో ఫైనల్-4కు అర్హత సాధించాడు. తొలి సెమీస్ స్పెయిన్‌కు చెందిన అల్కారజ్, డేనిల్ మెద్వెదెవ్ మధ్య జరగనుంది. ఇక మహిళల విభాగంలో కజికిస్థాన్‌కు చెందిన నాలుగో సీడ్ ఎలీనా రిబాకినా 6-3, 6-2తో ఉక్రెయిన్‌కు చెందిన ఎలీనా స్వితోలినాను ఓడించి సెమీస్‌కు చేరింది. మరో మ్యాచ్‌లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన టర్బొర క్రెజికోవా 6-4, 7-6, 7-4తో లాత్వియాకు చెందిన జలెన ఒట్సొపెంకోను చిత్తు చేసి తొలిసారి వింబుల్డన్ సెమీస్‌కు చేరింది. మొదటి సెమీస్‌లో క్రెజికోవా 2022లో టైటిల్ గెలిచిన రిబాకినాతో డీకొననుంది. రెండో సెమీస్ అన్‌సీడెడ్ క్రొయేషియాకు చెందిన డొనవెకిచ్, ఇటలీకి చెందిన జాస్మిన్ పలోని మధ్య జరగనుంది.




## వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో...

## వరుసగా ఇండియా మూడో ఓటమి

### 54 పరుగులతో దక్షిణాఫ్రికా విజయం

### అయినా పాయింట్ల ఆధారంగా సెమీస్‌లోకి భారత్

### నేడు ఆస్ట్రేలియాతో ఇండియన్ ఛాంపియన్స్ ఢీ



ఢిల్లీ: వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్-2024 టోర్నీలో ఇండియా ఛాంపియన్స్ వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. 54 పరుగుల తేడాతో ఇండియా ఛాంపియన్స్‌పై దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ విజయం సాధించింది. నార్తాంప్టన్ వేదికగా దక్షిఫ్రికా ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ మళ్లీ ఫెయిల్ కాగా, యూసఫ్, ఇర్ఫాన్‌లు మెరుపులు మెరిపించినా చివరకు ఇండియా ఛాంపియన్స్‌కు పరాజయం తప్ప లేదు. 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండయా నిర్ణీ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 156 పరుగులకే పరిమితమైంది. భారత్ బ్యాటర్లలో యూసఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్‌లు ఆఖరిలో ఒకింత రాణించినప్పటికీ జట్టును మాత్రం గెలిపించ లేకపోయారు. యూసఫ్ పఠాన్ 44 బంతుల్లో 54 పరుగులతో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో హాఫ్ సెంచరీ చేయగా, ఇర్ఫాన్ 21 బంతుల్లో 35 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో పోరాడినప్పటికీ అప్పటికే మ్యాచ్ భారత్ చేయిదాటిపోయింది. కెప్టెన్ యువరాజ్ సింగ్ 5 పరుగులు మాత్రమే చేసి మరోసారి ఫెయిల్ అయ్యాడు. మిగిన వారంతా పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఫిలిండర్ 2 వికెట్లు పడగొట్టగా, చార్ల్ లాంగెవెల్ట్, తహీర్, స్నైమెన్ తలా వికెట్ సాధించారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 210 పరుగుల బారీ స్కోర్ చేసింది. సఫారీ బ్యాటర్లలో స్నైమెన్ 73 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, లివీ 25 బంతుల్లో 60 పరుగులు, 5 ఫక్షర్లు, 5 సిక్స్‌లతో చెలరేగిపోయాడు. భారత్ బౌలర్లలో హర్భజన్ సింగ్ 4 వికెట్లు పడగొట్టగా, కులకర్ణి, వినయ్‌కుమార్, యూసఫ్ తలా వికెట్ సాధించారు. కాగా ఈ మ్యాచ్‌లో ఓటమి పాలైనప్పటికీ సెమీ ఫైనల్స్‌లో భారత్ అడుగు పెట్టింది. పాయింట్ల పట్టికలో 4వ స్థానంలో భారత్ నిలిచి సెమఈస్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈ టోర్నీలో చెరో రెండు విజయాలు సాధించిన భారత్, దక్షిణాఫ్రికా జట్లు పాయింట్ల పరంగా సమంగా నిలిచాయి. అయితే దక్షిణాఫ్రికా -1.340 రన్ రేట్ కంటే భారత్ -1.267 రన్ రేట్ మెరుగ్గా ఉండడంతో సెమీస్‌కు యువీ సేన అర్హత సాధించింది. ఈ నెల 12వ తేదీన నార్తంప్టన్ వేదికగా ఆస్ట్రేలియా ఛాంపియన్స్‌తో భారత్ ఛాంపియన్స్ తలపడనుంది.

## ఫ్లిప్‌కార్ట్ డిజిటల్ చెల్లింపుల్లో రాయితీ!

**ముంబై, జులై 11:** ఇ-కామర్స్ రంగ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు డిజిటల్ చెల్లింపుల విభాగంలో దూసు కెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. రీఛార్జ్, బిల్లు చెల్లింపు కేటగిరీలలోకి ప్రవేశించింది. ఫ్లిప్‌కార్ట్ కొత్త కేటగిరీలో ఫాస్టాగ్, డిటిహెచ్ రీఛార్జ్‌లు, ల్యాండ్ లైన్, బ్రాడ్‌బ్యాండ్, మొబైల్ పోస్ట్‌పెయిడ్ బిల్లు చెల్లింపులను విద్యుత్, మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జ్ వంటి ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) అభివృద్ధి చేసిన భారత్ బిల్ పేమెంట్స్ సిస్టమ్‌తో కొత్త సేవలను అనుసంధానించడానికి ఫ్లిప్‌కార్ట్ బిల్‌డెక్స్‌తో భాగస్వామ్యం కలిగిఉంది. ఇప్పుడు మీరు ఫ్లిప్‌కార్ట్ యుపిఐ నుంచి అందుకున్న సూపర్ కాయిన్‌ల ద్వారా 10శాతం వరకు తగ్గింపును పొంద వచ్చు. 2024 ఆర్థిక సంవత్సరంలో, బిబిపిఎస్ సుమారు 1.3 బిలియన్‌ల లావాదేవీలను ప్రాసెస్ చేసింది. 2026ఆర్థిక సంవత్సరం నాటికి ఈ సంఖ్య మూడు బిలియన్లకు మించి ఉంటుందని అంచనా. భారత్ బిల్ చెల్లింపుల వ్యవస్థలో 20కంటే ఎక్కువ రకాల బిల్లులు, 21వేల కంటే ఎక్కువ బిల్లర్లు న్నాయి. ఇప్పుడు 70శాతాని కిపైగా బిల్లులు చెల్లింపులు డిజిటల్ మార్గాల ద్వారానే జరుగుతున్నాయి.





చేర్చింది. ఇప్పుడు కస్టమర్‌లు ఫ్లిప్‌కార్ట్ యుపిఐని ఉపయోగించి సూపర్‌కయిన్స్‌ని సంపాదించడం ద్వారా 10శాతం వరకు ఆఫర్‌లను పొందవచ్చు. ఫ్లిప్‌కార్ట్ తన యాప్‌లో ఫాస్టాగ్, డిటిహెచ్ రీఛార్జ్, ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, మొబైల్ పోస్ట్‌పెయిడ్ బిల్లు చెల్లింపు లతో సహా ఐదు కొత్త రీఛార్జ్, బిల్లు చెల్లింపు వర్గాలను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రస్తు తం ఫ్లిప్‌కార్ట్‌లో కొత్తకేటగిరీలను ప్రారంభించడం ద్వారా ఈ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను ఆకర్షించడా నికి ఫ్లిప్‌కార్ట్ ప్రయత్నించింది. డిజిటల్ చెల్లింపుల రంగం విపరీతమైన ఊపందుకుంటోందని ఫ్లిప్‌కార్ట్ పేమెంట్స్ అండ్ సూపర్ కాయిన్స్ వైస్ ప్రెసిడెంట్ అన్నారు.

## ఫండ్స్‌లో పెరిగిన సిప్ పెట్టుబడి..

**ముంబై, జులై 11:** జూన్ 2024లో మొదటిసారిగా మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ పెట్టుబడి రూ.21వేల కోట్లు దాటి రూ.21,262 కోట్లకు చేరుకుంది. ఏప్రిల్, జూన్ మధ్య 2024-25 ఆర్థిక సంవ త్సరం మొదటి త్రైమాసికంలో, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.62,537 కోట్ల పెట్టు బడి వచ్చింది. భారత్‌లోని రిటైల్ ఇన్వెస్టర్లు నేరుగా స్టాక్ మార్కెట్లో పెట్టుబ డులు పెడుతున్నా లేదా మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ ద్వారా పరోక్షంగా పెట్టుబడులు పెట్టినా వెనకడుగు వేయడం లేదని ఈ గణాంకాలను బట్టి తెలుస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల ఈ ఉత్సాహం కారణంగా భారతీయ స్టాక్ మార్కెట్ ఆల్ టైమ్ హై దగ్గర ట్రేడవుతోంది. ఎఎంఎఫ్ఐ డేటా ప్రకారం ఏప్రిల్‌లో మ్యూచువల్ ఫండ్స్ సిప్ ద్వారా 20,371 కోట్ల రూపాయల పెట్టుబడి వచ్చింది. మే 2024లో ఇది రూ.20,904 కోట్లకు పెరిగింది. ఇప్పు డు జూన్‌లో రూ.21,262 కోట్లకు చేరింది. 2024 మొదటి ఆరు నెలల్లో సిప్ ద్వారా రూ.1,19,833 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రస్తుతం దేశంలో 9 కోట్ల కంటే తక్కువ సిప్ ఖాతా లున్నాయి. ప్రస్తుతం సిప్ ఖాతాల సంఖ్య 8,98,66,962 కోట్లు, రాను న్న రోజుల్లో ఇది భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. అంటే సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మరింత పెరిగే అవకాశంఉంది. 2016-17ఆర్థిక సంవత్సరంలో రూ.43,921కోట్లను సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టారు. 2020-21 ఆర్థిక సంవత్స రంలో ఇది రూ.96,080 కోట్లకు పెరిగింది.

## ఐఫోన్ యూజర్లకు ముప్పు: ఆపిల్ హెచ్చరిక!

**వాషింగ్టన్, జులై 11:** భారత్ లోని ఐఫోన్ వినియోగదారులకు ఆపిల్ అప్రమత్తం చేసింది. కొంతమంది వారి ఫోన్లు పెగాసస్ లాంటి కిరాయి స్పైవేర్ దాడికి గురి కావచ్చని హెచ్చరించింది. స్పైవేర్ ఫోన్లపై నియంత్రణను పొందవచ్చని భారత్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 98 ఇతర దేశాలలోని వినియోగదారులకు పంపిన రెండవ నోటిఫికేషన్‌లో కంపెనీ తెలిపింది. 2021 నుంచి ఆపిల్ ఈ నోటిఫికేషన్ లను 150 కంటే ఎక్కువ దేశాల్లోని యూజర్లకు పంపింది. ఎన్ఎస్ఒ గ్రూప్‌నకు చెందిన పెగాసస్ తరహా మెర్సెనరీ స్పైవేర్ దాడులు అనూహ్యంగా అరుదైనవని, సాధారణ సైబర్ క్రిమినల్ యాక్టివిటీ, కన్స్యూమర్ మాల్‌వేర్ కంటే చాలా అధునాతనమైన వని ఆపిల్ పేర్కొంది. ఈ యేడాది ఏప్రిల్‌లో ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెనీనస రెస్పాన్స్ టీమ్ కూడా ఐఫోన్, ఐపాడ్‌లకు సంబంధించిన ఆపిల్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో అనేక ముప్పులను గుర్తించింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14